APTEL/2008/24108

# ఈ వారం శ్రీవారం

అంతర్జాతీయ సామాజిక ఆధ్యాత్మిక, ఆయుర్వేద, ఆరోగ్య సపరివార మాసపత్రిక

సంపుటి : 19 సంచిక : 05 శ్రావణ మాసం-2026 ఆగష్టు - సెప్టెంబర్ ₹ : 50/-





శ్రీవారం మాస పత్రికకు
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా

- సంవత్సర చందా రూ. 500/-
- రెండు సంవత్సరాల చందా రూ. 1000/-
- మూడు సంవత్సరాల చందా రూ.1500/-
- నాలుగు సంవత్సరాల చందా రూ.1800/-

POST ద్వారా
మీ ఇంటి వద్దకే
పుస్తకాన్ని పొందండి

SCAN చేయండి

చేయండి

79893 65679

SRI AARADHYA PUBLICATIONS
362. Phase 3, Road No.80, Jubilee Hills Hyderabad.Telangana 500033
E-mail : srivaaram@gmail.com www.srivaaram.net

# Infinity Circles

AARADHYA
INFRA HOUSING PROJECTS




- High-Demand Crop with Great Profit Potential!
- Low Maintenance, High Yield, and Sustainable Farming!
- Prime Location with Easy Accessibility!
- Limited Slots – Book Your Site Visit Today!
- Grow Wealth, Grow Green – Invest Smart!

Limited Slots Available -

**Book Now!**

By
AARADHYA INFRA
AN ISO CERTIFIED COMPANY



Step into a world where Luxury finds its home amidst the beauty of nature. Infinity Circles invites you to escape the ordinary and embrace a world of elegance and adventure.

*Our eco - friendly haven is where*
Unforgettable memories are created against the backdrop of Bandalemoor's lush landscapes.

AARADHYA
INFRA HOUSING PROJECTS

## AARADHYA INFRA HOUSING PROJECTS

#362, Road No.80, Phase-3, Jubilee Hills
Hyderabad-33 www.aaradhya9999.com

**CONTACT : 8143186999, 8143281999**

## శ్రీకృష్ణుడిని ఆరాధించడానికి, మనశ్శాంతికి మరియు సకల శుభాల కోసం అత్యంత శక్తివంతమైన మరియు ప్రసిద్ధమైన కృష్ణ మంత్రాలు ఇక్కడ ఉన్నాయి :



1. హరే కృష్ణ మహా మంత్రంకలియుగంలో ముక్తిని ప్రసాదించే అత్యంత ప్రాచుర్యం పొందిన మంత్రం ఇది.

"హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే ।
హరే రామ హరే రామ రామ రామ హరే హరే ॥"

2. శ్రీకృష్ణ మూల మంత్రందైవిక అనుసంధానం కోసం మరియు కృష్ణుడి అనుగ్రహం పొందడానికి ఈ మూల మంత్రాన్ని జపించవచ్చు.

"ఓం కృష్ణాయ నమః"

3. సంతాన గోపాల మంత్రం సంతానం కోసం మరియు పిల్లల భద్రత, శ్రేయస్సు కోసం ఈ మంత్రాన్ని పఠిస్తారు.

"ఓం శ్రీం హ్రీం క్లీం గోపాలాయ గోపీజన వల్లభాయ స్వాహా"

4. కృష్ణ గాయత్రి మంత్రంజ్ఞానం, బుద్ధి మరియు సద్గతిని ప్రసాదించే మంత్రం.

"ఓం దేవకీనందనాయ విద్మహే వాసుదేవాయ ధీమహి ।
తన్నో కృష్ణః ప్రచోదయాత్ ॥"

## ఈ సంచికలో..



ప్రత్యేక రచనలు




పండగలు-పరమార్థాలు ... 14



కోరికలు తీర్చే శ్రీకృష్ణ మంత్రం .....27



కనక వర్షం కురవాలంటే ?
శ్రావణ శుక్రవారంనాడు
పఠించవలిసిన స్తోత్రమ్?...46




ప్రెగ్నెన్సీ గైడ్ ...48

పిల్లల ఆరోగ్యం ...50





## శీర్షికలు

శుభ ముహూర్తాలు - 06, పూజా పద్ధతులు - 08, శ్రీ గురు చరిత్ర - 29, నోములు - వ్రతాలు -30, ఆహా ఏమి రుచి-41, కలియుగం చివరిలో మనుషులు ఇలా ఉంటారు...- 43, శ్రావణ మాసంలో వాయినం ఎలా ఇవ్వాలి? -44, పురాణ పాత్రలు - 51, మన ఆచారాలు - 52, వాస్తు శాస్త్రం - 53, మాస ఫలాలు -54, యోగాభ్యాసం-58, సూక్ష్మంలో మోక్షం - 60, మధుర కీర్తనలు - 61, మీకు తెలుసా? సామెతలు, మంచిమాట - 62

**గమనిక:-**

శ్రావణ మాసం సందర్భంగా, ఆరోగ్యం, అందం-చందం, మన పుణ్యక్షేత్రాలు, మొదలగు శీర్షికలు స్థలాభావం వలన వచ్చే మాసం సంచికలో ప్రచురిస్తాము.

## గమనిక

ఈ పత్రికలోని శీర్షికలు, వ్యాసాలలో వెలువరించిన అభిప్రాయాలు ఆయారచయితలవి, ఇందుకు సంబంధించిన ఏ విధమైన వాద ప్రతి వాదాలకు, పత్రిక యాజమాన్యానికి, సంపాదక వర్గానికి ఎటువంటి బాధ్యతా లేదు. ఈ పత్రికలోని ఏదైనా భాగాన్ని కానీ, పాక్షికంగా కానీ, పున: ప్రచురణ అపరాధమైన నేరంగా పరిగణింపబడుతుంది.

© SRI AARADHYA PUBLICATIONS.

గమనిక : కాపీల కొరకై సంప్రదించండి.
ఫోన్ : 7989365679

పాఠకులు తమ అభిప్రాయాలను, సూచనలను పంపవలసిన చిరునామా
ఈవారం - శ్రీవారం



తన ప్రజల రక్షణ కోసం సక్రమంగా పాటు పడని రాజు, దొంగతో సమానం.

ఈ వారం శ్రీ వారం
అంతర్జాతీయ సామాజిక ఆధ్యాత్మిక, ఆయుర్వేద, ఆరోగ్య సపరివార మాసపత్రిక

సంపుటి : 19 సంచిక : 05 : 2026

ఆగష్టు 13 నుండి సెప్టెంబర్ 11 వరకు

*ప్రధాన సంపాదకులు :*

**మాచినేని శ్రీనివాసరావు**

**మాచినేని సింధూర**

*సబ్ ఎడిటర్ :*

**రమ్య శ్రీ .డి**

కవర్‌పేజీ డిజైన్ & లేఅవుట్ డిజైనింగ్

**శ్రీ ఆరాధ్య టీం**

**(7989365679)**

పేజీలు : 64, వెల :రూ.50/-లు

ముఖచిత్రం:

వరలక్ష్మి దేవి

పత్రికకు సంబంధించిన న్యాయపరమైన అంశాలన్నింటినీ హైదరాబాద్ పరిధిలోని కోర్టులలోనే పరిష్కరించుకోవాలి.

**చందా వివరాలు**

| | | |
|---|---|---|
| 1 సం॥ | రూ. | 500.00 |
| 2 సం॥ | రూ. | 1000.00 |
| 3 సం॥ | రూ. | 1500.00 |
| 4. సం॥ | రూ. | 1800.00 |
| జీవిత చందా | రూ. | 10,116.00 |
| పోషకులు | రూ. | 16,116.00 |
| రాజ పోషకులు | రూ. | 25,116.00 |

సుస్వాగతం...✍

పాఠకులకు, ప్రకటన కర్తలకు,

ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు,

రచయిత(త్రు)లకు,

సోదరుడికి రాఖీ కట్టేటప్పుడు, అతని ఆయురారోగ్యాలు మరియు విజయాలను కాంక్షిస్తూ ఈ క్రింది పురాతన శ్లోకాన్ని జపించడం సంప్రదాయం.

**మంత్రం:** యేన బద్ధో బలీ రాజా దానవేంద్రో మహాబలః ।
తేన త్వామపి బధ్నామి రక్షే మా చల మా చల ॥

**అర్థం:** మహాబలవంతుడైన దానవుల రాజు 'బలి చక్రవర్తి'ని ఏ రక్షా సూత్రంతో అయితే బంధించారో, అదే రక్షా సూత్రంతో నిన్ను బంధిస్తున్నాను. ఓ రక్షా! (నా సోదరుడిని కాపాడు) నీవు ఎప్పటికీ చెక్కు చెదరకుండా ఉండుము.





# రాఖీ పౌర్ణమి

# శుభాకాంక్షలు...

–శ్రీ మాచినేని

## వేమన శతకం

గంగ పారునెపుడు గదలని గతితోడ
మురికివాగు పారు మ్రోతతోడ
పెద్ద పిన్న తనము పేర్మియీలాగురా,
విశ్వదాభిరామ వినుర వేమా.

**తా:** అల్పులు దుష్టులు ఆవేశముతో, దుడుకు తనముతో, తొందరపాటుతో మెలుగుతారు. పెద్దవారు, మంచివారు, సజ్జనులు నిండుకుండ తొణకనట్లు నిండుగా, హుందాగా, వర్తిస్తారు, అది ఎట్లనగా గంగానది, గతి తప్పక హుందాగా ప్రవహిస్తే మురుగుకాలావ కలుషితమయిన నీటితో, దోమలు ఈగల మోతతో, రోగాలు వ్యాప్తిచెందించినట్లు.

**: పాఠకులకు మనవి :**

మీ చందా రుసుమును డి.డి./యం.ఒ. రూపంలో శ్రీ ఆరాధ్య పబ్లికేషన్స్(SRI AARADHYA PUBLICATIONS)
A.C No. 105221010000047, IFS CODE - UBIN 0910520, UNION Bank of India, Film Nagar Branch
పేరున క్రింది చిరునామాకు పంపగలరు.

శ్రీ ఆరాధ్య పబ్లికేషన్స్,

ప్లాట్ నం. 362, పి-3, రోడ్ నం.80, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033.

यूनियन बैंक Union Bank of India
SRI AARADHYA PUBLICATIONS
QR919866887788-0047@unionbankofindia
BHIM UPI



# శుభ ముహూర్తాలు శ్రావణ మాసం - 2026



**13-08-2026 గురువారం** తిథి - పాడ్యమి రా. 8.46, నక్షత్రం - ఆశ్లేష ఉ. 6.06, వర్జ్యం - సా. 05.23 - 06.53, దుర్ముహూర్తం - ఉ. 10.04 - 10.55 మ. 3.10 - 04.01, శభసమయం లేదు.

**14-08-2026 శుక్రవారం** తిథి - విదియ సా. 6.52, పూర్వ ఫల్గుణి రా.03-44, వర్జ్యం మ.12.38-1.29, మరల రా.10.36-12.12, దుర్ముహూర్తం - ఉ. 08.23 - 09.14, మ.12:39-01:31, శుభసమయం ఉ.6.00-7.00 వరకు.

**15-08-2026 శనివారం** తిథి - తదియ సా. 5.34, నక్షత్రం -ఉత్తర ఫల్గుణి రా. 03.27, వర్జ్యం - ఉ. 10.51 - 12.26, దుర్ముహూర్తం - తె. 5.51 - 7.30 శభసమయం ఉ.07.00-08.00 వరకు.

**16-08-2026 ఆదివారం** తిథి -చవితి సా. 4.58, నక్షత్రం - హస్త రా. 3.52, వర్జ్యం - మ. 12.00 - 1.37, దుర్ముహూర్తం - సా. 4.46 - 5.37, శుభసమయం లేదు.

**వివాహం, గృహ ప్రవేశం, శంకుస్థాపనకు అనుకూలమైన రోజు.**

**17-08-2026 సోమవారం** తిథి - పంచమి సా. 05.05, నక్షత్రం - చిత్తా తె. 4.59, వర్జ్యం - మ. 12.14 - 1.55, దుర్ముహూర్తం - మ. 12.36 - 1.27, మ. 03.08 - 3.59, శుభసమయం ఉ. 7.00 - 8.00 వరకు.

**18-08-2026 మంగళవారం** తిథి - షష్ఠి సా.5.55, నక్షత్రం - స్వాతి, వర్జ్యం ఉ. 11.00-12:43, దుర్ముహూర్తం - ఉ. 08.23 -9.14, రా. 11.34 -12.25 శుభసమయం లేదు.

**19-08-2026 బుధవారం** తిథి - సప్తమి రా.07.23, నక్షత్రం - స్వాతి ఉ. 06.47, వర్జ్యం - ఉ. 6.46, దుర్ముహూర్తం - ఉ. 11.45 -12.36, శుభసమయం ఉ.07.00-8.00.

**20-08-2026 గురువారం** తిథి -అష్టమి రా.09.20, నక్షత్రం - విశాఖ ఉ. 09.09, వర్జ్యం - మ.01.36-03.23, దుర్ముహూర్తం - ఉ. 10.04 - 10.54, మ. 3.07 - 3.57, శుభసమయం లేదు.

**21-08-2026 శుక్రవారం** తిథి - నవమి రా. 11.37, నక్షత్రం - అనురాధ ఉ.11.53, వర్జ్యం - సా.6.10-7.58, దుర్ముహూర్తం - ఉ. 8.23 -9.13, మ.12.35-01.25, శుభసమయం లేదు.

**22-08-2026 శనివారం** తిథి - దశమి రా. 02.00, నక్షత్రం - జ్యేష్ఠ మ.02.49, వర్జ్యం -లేదు, దుర్ముహూర్తం -తె. 5.52 - 7.30, శుభసమయం ఉ. 7.00-08.00.

**వివాహం, వ్యాపారం, గృహ ప్రవేశం, శంకుస్థాపనకు అనుకూలమైన రోజు.**

**23-08-2026 ఆదివారం** తిథి -ఏకాదశి తె. 04.18, నక్షత్రం - మూల సా. 5.43, వర్జ్యం - మ.03.55-05.43, దుర్ముహూర్తం - సా. 4.42 - 5.32, శుభ సమయం ఉ.08.00-09.00.

**24-08-2026 సోమవారం** తిథి - ద్వాదశి పూర్తి, నక్షత్రం - పూర్వాషాఢ రా. 08.26, వర్జ్యం -తె.05.14-06.59, దుర్ముహూర్తం - మ. 12.34 -01.24, మ.03.05-03.55, శభసమయం లేదు.

**25-08-2026 మంగళవారం** తిథి - ద్వాదశి ఉ.6.21, నక్షత్రం -ఉత్తరాషాఢ రా. 10.49, వర్జ్యం రా. 3.08-04.52, దుర్ముహూర్తం - ఉ. 8.24 - 9.14, రా. 11.27 - 12.17, శుభసమయం లేదు.

**26-08-2026 బుధవారం** తిథి - త్రయోదశి ఉ.7.58, నక్షత్రం - శ్రవణ రా. 12.46, వర్జ్యం - తె. 5.00 - 6.42, దుర్ముహూర్తం - ఉ. 11.44 - 12.34, శుభసమయం ఉ. 7.00 - 08.00 వరకు.

**27-08-2026 గురువారం** తిథి - చతుర్దశి, ఉ. 9.07, నక్షత్రం - ధనిష్ఠ, రా. 02.13, వర్జ్యం లేదు, దుర్ముహూర్తం - ఉ. 10.03 - 10.53, మరల మ. 03.04-03.54, శుభసమయం లేదు.

**28-08-2026 శుక్రవారం** తిథి - పౌర్ణమి ఉ. 09.46, నక్షత్రం -శతభిష రా. 03.12, వర్జ్యం - ఉ. 9.43 - 11.23, దుర్ముహూర్తం - ఉ. 08.23 - 09.13,

మరల మ. 12.33–01.23, శుభసమయం ఉ. 5.00 – 06.00 వరకు.

**29-08-2026 శనివారం** తిథి – పాడ్యమి ఉ. 09.55, నక్షత్రం – పూర్వాభాద్ర రా. 03.41, వర్జ్యం – ఉ. 09.43 –11.21, దుర్ముహూర్తం – తె. 5.53 – 7.31, శభసమయం లేదు.

**30-08-2026 ఆదివారం** తిథి – విదియ ఉ. 09.35, నక్షత్రం – ఉత్తరాభాద్ర రా.3-44, వర్జ్యం మ.01.18-02.54, దుర్ముహూర్తం – సా.4.38- 5.28, శభసమయం ఉ.08.00-09.00.

**31-08-2026 సోమవారం** తిథి – తదియ ఉ. 08.50, నక్షత్రం – రేవతి రా. 03.22, వర్జ్యం – మ. 3.33 – 5.06, దుర్ముహూర్తం – మ. 12.32 – 1.22, మ. 3.01 – 03.51, శుభసమయం ఉ.08.00–09.00.

**01-09-2026 మంగళవారం** తిథి – చవితి ఉ. 07.41, నక్షత్రం –అశ్విని రా. 2.41, వర్జ్యం – రా. 10.48 – 12.21, దుర్ముహూర్తం – ఉ. 8.22 – 9.12 రా. 11.19 – 12.09 శుభసమయం ఉ.09.30–10.00.

**02-09-2026 బుధవారం** తిథి – పంచమి ఉ. 06.12, షష్ఠి తె.04.25, నక్షత్రం – భరణి రా. 01.41 , వర్జ్యం – ఉ. 11.53 –1.25, దుర్ముహూర్తం – ఉ. 11.42 – 12.32, శుభసమయం ఉ.5.00–6.00 వరకు.

**03-09-2026 గురువారం** తిథి – సప్తమి రా. 02.24, నక్షత్రం –కృత్తిక రా.12.28, వర్జ్యం – మ.01.05 – 02.36, దుర్ముహూర్తం – ఉ. 10.02 – 10.52, మ. 2.54 – 3.43 శుభసమయం ఉ.08.00–09.00.

**04-09-2026 శుక్రవారం** తిథి – అష్టమి రా.12.13, నక్షత్రం – రోహిణి రా. 11.03, వర్జ్యం – మ. 03.31 – 5.00, దుర్ముహూర్తం – ఉ. 8.23 – 9.13, మ. 12.31–01.21, శుభసమయం లేదు.

**05-09-2026 శనివారం** తిథి –నవమి రా. 9.53, నక్షత్రం – మృగశిర రా. 09.30, వర్జ్యం – తె. 5.20 – 06.49, దుర్ముహూర్తం – తె. 5.54 – 7.32, శుభసమయం లేదు. **వివాహం, గృహ ప్రవేశం, శంకుస్థాపనకు అనుకూలమైన రోజు.**

**06-09-2026 ఆదివారం** తిథి – దశమి రా. 07.29, నక్షత్రం – ఆరుద్ర రా. 7.52, వర్జ్యం లేదు, దుర్ముహూర్తం – సా. 4.33 – 5.22, శుభసమయం ఉ.06.00–7.00 వరకు.

**07-09-2026 సోమవారం** తిథి – ఏకాదశి సా. 05.05, నక్షత్రం – పునర్వసు సా. 06.14, వర్జ్యం – ఉ. 07.03 – 08.33, మరల రా. 01.43, 03.13, దుర్ముహూర్తం – మ. 12.24 – 1.13, మరల మ. 02.58–03.47, శుభసమయం ఉ.05.00–06.00. **గృహ ప్రవేశం, శంకుస్థాపనకు అనుకూలమైన రోజు.**

**08-09-2026 మంగళవారం** తిథి – ద్వాదశి మ. 2.44, నక్షత్రం – పుష్యమి సా. 04.41, వర్జ్యం – తె. 4.44 – 6.14, దుర్ముహూర్తం – ఉ. 8.22 – 9.11, మరల రా. 11.11–12.00, శుభసమయం లేదు.

**09-09-2026 బుధవారం** తిథి – త్రయోదశి మ. 12.33, నక్షత్రం – ఆశ్లేష మ. 3.16, వర్జ్యం రా. 02.42– తె.04–13, దుర్ముహూర్తం – ఉ. 11.39 –12.28, శుభసమయం ఉ.05.00–6.00 వరకు. **వివాహం, వ్యాపారం, గృహ ప్రవేశం, శంకుస్థాపనకు అనుకూలమైన రోజు.**

**10-09-2026 గురువారం** తిథి – చతుర్దశి ఉ. 10.35, నక్షత్రం – మఖ మ. 02.07, వర్జ్యం – రా. 09.51 – 11.24, దుర్ముహూర్తం – ఉ. 10.01 – 10.50, మరల మ. 02.55–03.46, శుభసమయం లేదు.

**11-09-2026 శుక్రవారం** తిథి – **అమావాస్య** ఉ. 8.58, నక్షత్రం – పూర్వాఫల్గుణి మ. 01.19, వర్జ్యం – రా. 8.25 – 9.59, దుర్ముహూర్తం – ఉ. 8.23 – 9.12, మరల మ. 12.29–01.18, శుభసమయం లేదు.

| | ఆదివారము | సోమవారము | మంగళవారము | బుధవారము | గురువారము | శుక్రవారము | శనివారము |
|---|---|---|---|---|---|---|---|
| రాహుకాలము | సా॥ 4:30 ల 6:00 | ఉ॥ 7:30 ల 9:00 | మ॥ 3:00 ల 4:30 | మ॥ 12:00 ల 1:30 | మ॥ 1:30 ల 3:00 | ఉ॥ 10:30 ల 12:00 | ఉ॥ 9:00 ల 10:30 |
| గుళిక కాలము | మ॥ 3:00 ( 4:30 | మ॥ 1:30 ల 3:00 | మ॥ 12:00 ల 1:30 | ఉ॥ 10:30 ల 12:00 | ఉ॥ 9:00 ల10:30 | ఉ॥ 7:30 ల 9:00 | ఉ॥ 6:00 ల 7:30 |
| యమగండము | మ॥ 12:00 ( 1:30 | ఉ॥ 10:30 ల 12:00 | ఉ॥ 9:00 ల 10:30 | ఉ॥ 7:30 ల 9:00 | ఉ॥ 6:00 ల 7:30 | మ॥ 3:00 ల4:30 | మ॥ 1:30 ల 3:00 |

ఇందు శుభ కర్మలు చేయరాదు. ఇవి చెన్నై, హైదరాబాద్, తమిళ ప్రాంతములవారికి ఆచారము.

## పూజా పద్ధతులు




మహిళలకు అతి ముఖ్యమైన ప్రధానమైన వ్రతం శ్రీ వరలక్ష్మీ వ్రతం. శ్రావణ మాసమందు వచ్చే శుక్రవారములందు స్త్రీలు అత్యంత భక్తీ శ్రద్ధలతో ఈ వరలక్ష్మీవ్రతంని ఆచరించెదరు. దీనిని పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం ఆచరింపవలెను అని కల్పములో పేర్కొనబడినది. శ్రావణ మాసంలో వరలక్ష్మీ దేవత పూజ అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం మరియు శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం.

వరలక్ష్మీ వ్రతం ఆచరించే రోజు ఉదయాన్నే తల స్నానం చేసి ఇంటిని శుభ్రం చేసుకోవాలి. ఇంట్లోని పూజ గదిలో కానీ గదిలో ఒక మూలగానీ మండపం ఏర్పాటు చేసుకోవాలి. ఈమండపం పైన బియ్యపు పిండితో ముగ్గువేసి కలశం ఏర్పాటు చేసుకోవాలి. తోరాలు, అక్షతలు, పసుపు గణపతిని, పూజా సామాగ్రి సిద్ధం చేసుకుని అమ్మవారి ఫోటో మండపంలో ఉంచాలి.

శ్రావణ వరలక్ష్మీ వ్రతం / వరలక్ష్మీ పూజ విధానం లేదా శ్రావణ శుక్రవారం పూజ ఏవిధంగా జరుపుకోవాలో మంత్ర పూర్వకంగా, వివరణతో క్రింది విధంగా తెలుపబడినది. కావలసిన వస్తువులు పసుపు, కుంకుమ, ఎర్రటిజాకెట్టు బట్ట, గంధము, పూలు, పండ్లు, ఆకులు, వక్కలు, తోరానికి అవసరమైన దారము, టెంకాయలు, దీపపు కుందులు, ఐదు వత్తులతో హారతి ఇవ్వడానికి అవసరమైన పంచహారతి, దీపారాధనకు నెయ్యి, కర్పూరం, అగరవత్తులు, బియ్యము, శనగలు.

### తోరం ఇలా తయారు చేసుకోవాలి

తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకొని దానికి పసుపు రాసుకోవాలి. ఆ దారమునకు ఐదు లేక తొమ్మిది పువ్వులతో ఐదు లేక తొమ్మిది ముడులతో తోరాలను తయారు చేసుకొని పీఠం వద్ద ఉంచుకోవాలి. పసుపు, కుంకుమ, అక్షతలు వేసి తోరాలను పూజించాలి. ఈ విధంగా తోరాలను పూజించిన అనంతరమే పూజకు ఉపక్రమించాలి.

వ్రతం మొదలెత్తే ముందు మండపంలో వెనుకవైపుగా లక్ష్మీదేవి చిత్రపటాన్ని గానీ, విగ్రహాన్ని గానీ ప్రతిష్ఠించుకోవాలి. (బంగారు, వెండి, రాగి) చెంబును శుభ్రంగా తోమి, పసుపు కుంకుమ బొట్టు పెట్టుకోవాలి. దీనిపై కలశం ఏర్పరచుకొని, కొత్త జాకెట్టు గుడ్డను కలశంలో పరచుకుని, కొబ్బరికాయకు పసుపురాసి కుంకుమబొట్టు పెట్టి కలశంపై పెట్టుకోవాలి.

**ప్రతీ పూజలోనూ తప్పకుండా ముందుగా గణపతిని పూజించాలి.**

**గణపతి పూజ :** ఓం శ్రీగురుభ్యోన్నమః మహాగణాధిపతయే నమః, మహా సరస్వతాయే నమః, హరిహిఃఓమ్, దేవాంచ మజనయంత దే వాస్తాం విశ్వరూపా. పశవోవదంతి! సానోమంద్రేష మూర్ఖం దుహానా దేనుర్వాగస్మా నుపసుష్టుతైతు! అయం ముహూర్త సుముహూర్తోఅస్తూ!! యశ్శివో నామ రూపాభ్యాం యదేవి సర్వమంగళా ! తయెూసంస్మరణాత్పుమ్సాం సర్వతో జయమంగళం !!

**శుక్లాం భరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం!
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వవిఘ్నో పశాంతయే!!
తదేవలగ్నం సుదినంతదేవా తారాబలం చంద్రబాలన్తదేవ!**

విద్యాబలం దైవబలన్తదేవ లక్ష్మీపతే తంఘ్రియుగంస్మరామి!!
యత్రయోగీశావర కృష్ణో యత్రపార్థీ ధనుర్ధరః !
తత్ర శ్రీ విజయోర్భూతి ధ్రువానీతిర్మతిర్మమ !!
స్మృతే సకలకల్యాణి భాజనం యత్రజాయతే !
పురుషస్తమజంనిత్యం వాజామినరణం హరిం !!
సర్వదా సర్వ కార్యేషు నాస్తితెశామ మంగళం !
యేషాంప్రుదిస్తో భగవాన్ మంగళాయత్నం హరిం !
లాభాస్తేశాం జయస్తేషాం కుతత్తేషాం పరాభవః !!
యేశామింది వరష్యామో హృదయస్తో జనార్ధనః !
అపదామప హర్తారం దాతారం సర్వసంపదాం !!
లోకాభిరామం శ్రీరామం భూయోభూయోనమామ్యహం !!
సర్వమంగళ మాంగల్యే శివేసర్వార్ధసాదికి!
శరణ్యే త్రయంబకే దేవి నారాయణి నమోస్తుతే!!

## ఆచమనం

ఓం కేశవాయ స్వాహా, నారాయణాయ స్వాహా, మాధవాయ స్వాహా, గోగిందాయ నమః, విష్ణవే నమః, మధుసూదనాయ నమః, త్రివిక్రమాయ నమః, వామనాయ నమః, శ్రీధరాయ నమః, హృషీకేశాయ నమః, పద్మనాభాయ నమః దామోదరాయ నమః, సంకర్షణాయ నమః, వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః, అధోక్షజాయ నమః, నారసింహాయ నమః, అచ్యుతాయ నమః, ఉపేంద్రాయ నమః, హరయే నమః, శ్రీ కృష్ణాయ నమః, శ్రీ కృష్ణ పరబ్రాహ్మణే నమః

## ప్రాణాయామం

ఉత్తిష్టంతు భూతపిశాచాః ఏతే భూమిభారకాః ఏతేషాం అవిరోధేన బ్రహ్మకర్మ సమారభే, ఓం భూః ఓం భువః, ఓం సువః, ఓం మహః, ఓం తపః ఓం సత్యం ఓంతత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ఓం మాపోజ్యో తీరసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం, మమోపాత్త దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర వుద్దిస్య శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్ధే శ్వేత వరాహ కల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే బ్రహ్మ వర్షే భరతఖండే అస్మిన్ వర్తమాన వ్యవహారిక చాంద్రమానేన సంవత్సరే, ... ఆయనే, ... మాసే, ... పక్షే, ... తిథౌ, వాసరే శుభయోగే సంవత్సరము పేరు శుభకరణ ఏవంగుణ విశేషణ, విశిష్టాయాం, శుభతిథౌ శ్రీమాన్ ... గోత్రః ... నామధేయః (ధర్మపత్నీ సమేతః) మమ ధర్మార్థ కామోమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం సత్సనాన సౌభాగ్యఫలావాప్త్యర్థం శ్రీ వరలక్ష్మీ దేవతా ముద్దిశ్య శ్రీ వరలక్ష్మీ దేవా ప్రీత్యర్థం కల్పోక్త విధానేన యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే, తదంగత్వేన కలశపూజాం కరిష్యే. (అని సంకల్పము చేసుకొని పాత్రను గంధము అద్దికుంకుమ బొట్టుపెట్టి నీటిలో గంధము పుష్పము అక్షతలువేసి కుడిచేతితో కలశము పట్టుకొని)

## కలశారాధన

శ్లో॥ కలశస్య ముఖేవిష్ణు కంఠే రుద్రః సమాశ్రితాః
మూలే తత్రస్థితో బ్రహ్మమధ్యే మాతృగణాస్మృతః
కుక్షౌతు సాగరాః సర్వేసప్తద్వీపా వసుంధరాః
ఋగ్వేదోథ యజుర్వేదః సామవేదో హ్యదర్వణః
అంగైశ్చ సహితాః సర్వే కలశాంబు సమాశ్రితాః
అయాన్తు శ్రీవరలక్ష్మీ పూజార్థం దురితక్షయకారకాః
శ్లో॥ కల్యాణీ కమలానిలయే కామితార్థ ప్రదాయిని
యావత్వాం పూజయిష్యామి శుభదే ప్రదాయిని
గంగేచ యమునేచైవ గోదావరి, సరస్వతీ
నర్మదే సింధుకావేరి జలేస్మిన్ సన్నిధిం కురు.

## శ్రీ వరలక్ష్మీ పూజ ప్రారంభము



శ్లో॥ పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే
నారాయణప్రియే దేవి సుప్రీతా భవసర్వదా
క్షీరోదార్ణవసమ్భూతే కమలే కమలాలయే
సుస్థిరా భవ మే గేహే సురాసురనమస్కృతే.
శ్రీవరలక్ష్మీ దేవతాం ధ్యాయామి.
సర్వమంగళమాఙ్గల్యే విష్ణువక్షఃస్థలాలయే
ఆవాహయామి దేవి త్వాం సుప్రీతా భవసర్వదా.
శ్రీవరలక్ష్మీదేవతా మావాహయామి.
సూర్యాయుతనిభస్ఫూర్తే స్ఫురద్రత్న విభూషితం
సింహాసనమిధం దేవి స్త్రీయతాం సురపూజితే,
శ్రీవరలక్ష్మీదేవతాయై రత్నసింహాసనం సమర్పయామి.
శుద్ధోదకం ప్రాతస్థం గన్ధపుష్పాది మిశ్రితం
అర్ఘ్యం దాస్యామి తే దేవి గృహాణ సురపూజితే.
శ్రీవరలక్ష్మీ దేవతాయై అర్ఘ్యం సమర్పయామి.
సువాసితజలం రమ్యం సర్వతీర్థసముద్భవం
పాద్యం గృహాణ దేవి త్వం సర్వదేవనమస్కృతే.
శ్రీవరలక్ష్మీ దేవతాయై పాద్యం సమర్పయామి.
సువర్ణకలశానీతం చన్దనాగరుసంయుతం
గృహాణాచమనం దేవి మయా దత్తం శుభప్రదే.
శ్రీవరలక్ష్మీ దేవతాయై ఆచమనీయం సమర్పయామి.
పయోదధిమృతోపేతం శర్కరామధుసంయుతం
పఞ్చామృతస్నానమిదం గృహాణ కమలాలయే
వరలక్ష్మీ దేవతాయై పంచామృతస్నానం సమర్పయామి
గఙ్గజలం మయా ... నీతం మహాదేవశిరఃస్థితం
శుద్ధోదకస్నానమిదం గృహాణ విధుసోదరి.
శ్రీవరలక్ష్మీ దేవతాయై స్నానం సమర్పయామి.
స్నానానంతరం ఆచమనీయం సమర్పయామి.
సురార్చితాంఘ్రియుగళే దుకూలవసనప్రియే
వస్త్రయుగ్మం ప్రదాస్యామి గృహాణ హరివల్లభే
శ్రీవరలక్ష్మీదేవతాయై వస్త్రయుగ్మం సమర్పయామి.
కేయూరే కంకరాది దివ్యే హారనూపురమేఖలాః
విభూషణాన్యమూల్యాని గృహాణ ఋషిపూజితే
శ్రీవరలక్ష్మీదేవతాయై నానాఆభరణాని సమర్పయామి.
తప్తహేమకృతం దేవి గృహాణ త్వం శుభప్రదే
ఉపవీతమిదం దేవి గృహాణ త్వం శుభప్రదే.
శ్రీవరలక్ష్మీ దేవతాయై యజ్ఞోపవీతం సమర్పయామి.
కర్పూరాగరుకస్తూరీరోచనాదిభిరన్వితం గన్ధం దాస్యామ్యహం దేవి ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్.
శ్రీవరలక్ష్మీదేవతాయై గంధాన్ ధారయామి..
అక్షతాన్ ధవళాన్ దేవి శాలీయాంస్తండులాన్ శుభాన్ హరిద్రాకుంకుమోపేతాన్ గృహ్యతామబ్ధిపుత్రికే.
శ్రీవరలక్ష్మీదేవతాయై అక్షతాన్ సమర్పయామి.
మల్లికాజాతికుసుమైశ్చంపకైర్వకర శతపత్రైశ్చ కల్హారైః పూజయామి హరిప్రియే.
శ్రీవరలక్ష్మీ దేవతాయై పుష్పైః పూజయామి.

## అథాంగ పూజా

చంచలాయై నమః పాదౌ పూజయామి చపలాయై నమః జానునీ పూజయామి పీతామ్బరాయై నమః ఊరూ పూజయామి కమలవాసిన్యై నమః కటిం పూజయామి పద్మాలయాయై నమః నాభిం పూజయామి మదన మాత్రే నమః స్తనౌ పూజయామి లలితాయై నమః భుజద్వయం పూజయామి కమ్బుకంఠ్యై నమః కఠం పూజయామి సుముఖాయై నమః ముఖం పూజయామి శ్రియై నమః ఓష్ఠౌ పూజయామి సువాసికాయై నమః నాసికాం పూజయామి సునేత్ర్యై నమః నేత్రే పూజయామి రమాయై నమః కరౌ పూజయామి కమలాయై నమః శిరః పూజయామి వరలక్ష్మ్యై నమః సర్వాణ్యఙ్గాని పూజయామి.

## వరలక్ష్మీ అష్టోత్తర శతనామ పూజ

ఓం ప్రకృత్యై నమః
ఓం వికృతై నమః
ఓం విద్యాయై నమః,
ఓం సర్వభూత హితప్రదాయై నమః
ఓం శ్రద్ధాయై నమః
ఓం విభూత్యై నమః,
ఓం సురభ్యై నమః
ఓంపరమాత్మికాయై నమః
ఓం వాచ్యై నమః
ఓం పద్మాలయాయై నమః
ఓం శుచయే నమః
ఓంస్వాహాయై నమః
ఓం స్వధాయై నమః
ఓం సుధాయై నమః
ఓం ధన్యాయై నమః




హృదయ సౌందర్యంలేని శరీర సౌందర్యం వ్యర్థం.

ఓంహిరణ్మయై నమః
ఓం లక్ష్మ్యై నమః
ఓం నిత్యపుష్టాయై నమః
ఓం విభావర్యైనమః,
ఓం ఆదిత్యై నమః
ఓం దిత్యై నమః
ఓం దీప్తాయై నమః
ఓం రమాయై నమః
ఓం వసుధాయై నమః
ఓం వసుధారిణై నమః
ఓం కమలాయై నమః
ఓం కాంతాయై నమః
ఓంకామాక్ష్యై నమః
ఓం క్రోధ సంభవాయై నమః
ఓం అనుగ్రహ ప్రదాయై నమః
ఓంబుద్ధ్యై నమః
ఓం అనఘాయై నమః
ఓం హరివల్లభాయై నమః
ఓం అశోకాయై నమః
ఓంఅమృతాయై నమః
ఓం దీపాయై నమః
ఓం తుష్టయే నమః
ఓం విష్ణు పత్న్యై నమః
ఓం లోక శోక వినాశిన్యై నమః
ఓం ధర్మనిలయాయై నమః
ఓం కరుణాయై నమః
ఓం లోక మాత్రే నమః
ఓం పద్మప్రియాయై నమః
ఓం పద్మహస్తాయై నమః
ఓం పద్మాక్ష్యై నమః
ఓం పద్మసుందర్యై నమః

ఓం పద్మోద్భవాయై నమః
ఓం పద్మముఖియై నమః
ఓం పద్మనాభ ప్రియాయై నమః
ఓం రమాయై నమః
ఓం పద్మ మాలాధరాయై నమః
ఓం దేవ్యై నమః
ఓం పద్మిన్యై నమః
ఓం పద్మ గంధిన్యైనమః
ఓం పుణ్య గంధాయై నమః
ఓం సుప్రసన్నాయై నమః
ఓం ప్రసాదాభిముఖీయైనమః
ఓం ప్రభాయై నమః
ఓం చంద్ర వదనాయై నమః
ఓం చంద్రాయై నమః
ఓం చంద్ర సహోదర్యై నమః
ఓం చతుర్భుజాయై నమః
ఓం చంద్ర రూపాయై నమః
ఓం ఇందిరాయై నమః
ఓం ఇందుశీతలాయై నమః
ఓం ఆహ్లోదజనన్యై నమః
ఓం పుష్ట్యైనమః
ఓం శివాయై నమః
ఓం శివకర్యై నమః
ఓం సత్యై నమః
ఓం విమలాయై నమః
ఓం విశ్వజనన్యై నమః
ఓం దారిద్ర నాశిన్యై నమః
ఓం ప్రీతి పుష్కరిణ్యైనమః
ఓం శాంత్యై నమః
ఓం శుక్లమాలాంబరాయై నమః

ఓం శ్రీయై నమః
ఓంభాస్కర్యై నమః
ఓం బిల్వ నిలయాయై నమః,
ఓం వరారోహాయై నమః
ఓం యశస్విన్యైనమః
ఓం వసుంధరాయై నమః
ఓం ఉదారాంగాయై నమః
ఓం హరిణ్యై నమః
ఓంహేమమాలిన్యై నమః
ఓం ధనధాన్యకర్యై నమః
ఓం సిద్ధ్యై నమః
ఓం త్రైణసౌమ్యాయై నమః
ఓం శుభప్రదాయై నమః
ఓం నృపవేశగతానందాయై నమః
ఓం వరలక్షట?్మ నమః
ఓం వసుప్రదాయై నమః
ఓం శుభాయై నమః
ఓం హిరణ్యప్రాకారాయై నమః
ఓం సముద్రతనయాయై నమః
ఓం జయాయై నమః
ఓం మంగళాదేవ్యై నమః
ఓం విష్ణువక్షస్థల స్థితాయై నమః
ఓం ప్రసన్నాక్ష్యైనమః
ఓం నారాయణసీమాశ్రితాయై నమః
ఓం దారిద్ర ధ్వంసిన్యై నమః
ఓం సర్వోపద్రవ వారిణ్యై నమః
ఓం నవదుర్గాయై నమః
ఓం మహాకాళ్యై నమః
ఓం బ్రహ్మవిష్ణుశివాత్మికాయై నమః
ఓం త్రికాలజ్ఞానసంపన్నాయై నమః
ఓం భువనేశ్వర్యై నమః

దశాఙ్గం గుగ్గులూపేతం సుగన్ధం చ మనోహరం
ధూపం దాస్యామి దేవేశి వరలక్ష్మీ గృహాణతమ్.
శ్రీవరలక్ష్మీదేవతాయై ధూపమాఘ్రాపయామి.
ఘృతాక్తవర్తిసంయుక్తమన్ధ
దీపం దాస్యామి తే దేవి గృహాణ ముదితా భవ.
శ్రీవరలక్ష్మీ దేవతాయై దీపం సమర్పయామి.
నైవేద్యం షడ్రసోపేతం దధిమధ్వాజ్యసంయుతం
నానాభక్ష్యఫలోపేతం గృహాణ హరివల్లభే
శ్రీవరలక్ష్మీ దేవతాయై ధూపదీపానన్తరం ఆచమనీయం సమర్పయామి.
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నైవేద్యం సమర్పయామి.
ఘనసారసుగన్ధేన మిశ్రితం పుష్పసిం
పానీయం గృహ్యతాం దేవి శీతలం సుమనోహరమ్.
శ్రీ వరలక్ష్మీ దేవతాయై పానీయం సమర్పయామి.

పూగీఫలసమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం
కర్పూరచూర్ణసంయుక్తం తామ్బూలం ప్రతిగృహ్యతామ్.
శ్రీవరలక్ష్మీ దేవతాయై తామ్బూలం సమర్పయామి.
నీరాజనం సమానీతం కర్పూరేణ సమన్వితం
తుభ్యం దాస్యామ్యహం దేవి గృహ్యతాం విష్ణువల్లభే.
శ్రీవరలక్ష్మీ దేవతాయై నమః నీరాజనం సమర్పయామి
పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే
నారాయణప్రియే దేవి సుప్రీతా భవ సర్వదా.
శ్రీవరలక్ష్మీ దేవతాయై నమః మన్త్రపుష్పం సమర్పయామి.
యానికాని చ పాపాని జన్మాన్తరకృతాని చ
తానితాని ప్రణశ్యన్తి ప్రదక్షిణ పదేపదే.
శ్రీవరలక్ష్మీ దేవతాయై నమః ప్రదక్షిణం సమర్పయామి.
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవ త్రాహిమాంకృపయాదేవిశరణాగత వత్సలే అన్యథాశరణంనాస్తిత్వమేవ శరణం మమ తస్మాత్కారుణ్య భావేన రక్ష రక్ష జనార్ధని.



నమస్త్రైలోక్యజనని నమస్తే విష్ణువల్లభే
త్రాహి మాం భక్తవరదే వరలక్ష్మీ నమో నమః
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమస్కారాన్ సమర్పయామి.

## అథ (నవసూత్ర) తోరగ్రంథిపూజా:

(తోరపుముళ్లను పూజించుట, ఈ తోరమునకు తొమ్మిది ముడులుండవలెను. ఒక్కొక్క ముడియు తెలియునట్లు విడిగా నుంచి ఒక్కొక్క ముడిని పూజింపవలెను గాని కుప్పగా పెట్టగూడదు.) కమలాయైనమః ప్రథమగ్రన్థిం పూజయామి రమాయై నమః ద్వితీయ గ్రంపూజయామి లోకమాత్రే నమః తృతీయ గ్రం పూజయామి విశ్వజనన్యై నమః చతుర్థ గ్రం పూజయామి మహాలక్ష్మ్యై నమః పఞ్చమ గ్రన్థిం పూజయామి క్షీరాబ్ధి తనయాయై నమః షష్ఠ గ్రన్థిం పూజయామి విశ్వసాక్షిణ్యై నమః సప్తమ గ్రం పూజయామి చన్ద్రసోదర్యై నమః అష్టమ గ్రన్థిం పూజయామి హరివల్లభాయై నమః నవమ గ్రన్థిం పూజయామి.

## ఈ క్రింది శ్లోకము చదువుచూ తోరము కట్టుకొనవలెను.

బధ్నామి దక్షిణే హస్తే నవసూత్రం శుభప్రదం
పుత్రపౌత్రాభివృద్ధిం చ సౌభాగ్యం దేహి మే రమే.

## వాయనమిచ్చు దానము :

**ఏవం సంపూజ్య కల్యాణీం వరలక్ష్మీం స్వశక్తితః**
**దాతవ్యం ద్వాదశాపూపం వాయనం హి ద్విజాతయే**
**ఇందిరా ప్రతిగృహ్ణాతు ఇందిరా వై దదాతి చ**
**ఇందిరా తారకోభాభ్యాం ఇందిరాయై నమో నమః**

# శ్రీ వరలక్ష్మీ వ్రత కథ

సకల మునిగణంబులతోగూడి రమ్యమైయున్న కైలాస పర్వతశిఖరంబున నానావిధంబు లగు మణులు చెక్కినదియు, పాటలములు, అశోకములు, సురపొన్నలు, ఖర్జూరములు, పొగడలు, మొదలగు పెక్కు వృక్షములతో గూడినదియునై, కుబేరుడు, వరుణుడు, ఇంద్రుడు మొదలగు దిక్పాలురకును, నారదుడు, అగస్త్యుడు, వాల్మీకి,

పరాశరుడు మొదలగు ఋషులకు నాటపట్టయి యుండు కల్పవృక్షపుజేరువ, రత్నమయమైన సింహాసనమునందు నింపుగా గూర్చుండియున్నట్టి జనులకు సుఖముల గలిగించువాడయిన శంకరునిజూచి, పార్వతీదేవి కడుముదమంది "సకలలోకంబుల నేలుచు సకల భూతములందును దయగలిగియుందునట్టి యోనాథుడా రహస్యమయి పావనమయిన యొక శుభవ్రతంబును నాకు దెల్పుము"అని లోకముల మేలు కోరినదై యడిగెను. అంతట నీశ్వరుడు పార్వతికిట్లనియె ఓ పార్వతీ! వ్రతములలోనెల్ల నుత్తమ మయిన వ్రతమొక్కటి యున్నది. అది సకల సంపదలకు మూలమైనది. శీఘ్రముగానే పుత్రపౌత్రులను ఒసగునది. ఈ పావనవ్రతము వరలక్ష్మీ వ్రతమనబడును. ఈ వ్రతము శ్రావణ మాసంబు నందు పూర్ణిమకు ముందుగా వచ్చెడి శుక్రవారము నాడాచరింపవలెను. ఓపార్వతీ! ఆవ్రతము చేసిన స్త్రీకి గలుగు పుణ్య ఫలంబుజెప్పెద నాలకింపు"మని పార్వతికి పరమశివుడు చెప్పగా నా పార్వతీదేవియు వెండియు శంకరునిజూచి "నాథా! ఆవ్రతంబు నేవిధితో జేయవలెను? ఆ వ్రతంబు నందే దేవతను గొలువవలయును? ఆ వరలక్ష్మీదేవి నింతకు ముందెవరారాధించి యామెను సంతోషపెట్టిరి? అని యడుగగా నీశ్వరుడు పార్వతీదేవితో నిట్లనియె. ఈ కథను శౌనకాది మహామునులకు సూతపౌరాణికుడు చెప్పాడు. "స్త్రీలకు వరలక్ష్మీ వ్రతం సౌభాగ్యాన్ని కలుగ చేస్తుంది. ఈ శుభకరమైన పార్వతీ దేవికి పరమేశ్వరుడు చెప్పాడు.

వ్రతాన్ని శ్రావణ శుక్లపక్ష పూర్ణిమకు ముందువచ్చే శుక్రవారం రోజున చేయాలి" అని "ఓ పార్వతీ, వరలక్ష్మీ కథను చెబుతున్నాను. శ్రద్ధగా విను. మగధ దేశంలో కుండినంబ అనే పట్టణంలో చారుమతి అనే బ్రాహ్మణ స్త్రీ ఉండేది. ఆమె భర్తనే దైవంగా భావించుకునేది.

ప్రతీరోజు తెల్లవారు జామునే నిద్రలేచి స్నానాదులు పూర్తిచేసి భర్తను పూలతో పూజించేది. అనంతరం అత్తమామలను సేవిస్తూ, ఇరుగు పొరుగు వారితో స్నేహంగా ఉంటూ జీవనం సాగించేది. చారుమతికి ఒక రోజు కలలో వరలక్ష్మీదేవి కనిపించి "నేనమ్మా వరలక్ష్మీదేవిని. నీ భక్తికి ప్రసన్నురాలినై ప్రత్యక్షమయ్యాను. శ్రావణ శుక్ల పూర్ణిమకుముందుగా వచ్చే శుక్రవారం రోజున నన్ను భక్తితో సేవిస్తే నీ కోరికలు నెరవేరుస్తాను" అని చెప్పింది. చారుమతి ఆనందంగా భక్తిభావంతో వరలక్ష్మీదేవికి ప్రదక్షిణ నమస్కారాలు చేసి "నమస్తే సర్వలోకానం జనన్యై పుణ్యమూర్తయే శరణ్యే త్రిజగద్వంద్యే విష్ణువక్షస్థలాలయే ఓ జగన్మాతా! నీ దయవలన ప్రజలు ధనధాన్య సంపన్నులు అవుతున్నారు. విద్వాంసులై సకల శుభాలు అందుకుంటున్నారు. నేను గత జన్మలలో చేసిన పుణ్యఫలంగా నీ దర్శనభాగ్యం కలిగింది. ఇకనా జన్మధన్యమైంది" అంది కలలోనే.

చారుమతి భక్తికి వరలక్ష్మీదేవి మెచ్చి అనేక వరాలు అనుగ్రహించి అంతర్ధాన మైంది. చారుమతి నిద్రనుంచి లేవగానే తనకు వరలక్ష్మీదేవి ప్రత్యక్షమై వరాలు ఇచ్చిన విషయం గుర్తు వచ్చింది. కలలో తనకు వలక్ష్మీదేవి చెప్పిన విషయాలను అత్తమామల ఉ ను, ఇరుగుపొరుగు వారితోనూ చెప్పింది. శ్రావణమాసం రాగానే వరలక్ష్మీవ్రతం సంప్రదాయబద్ధంగా చేద్దామని చెప్పింది. చారుమతి చెప్పినప్పటి నుంచి స్త్రీలు శ్రావణ మాసం కోసం ఎదురు చూడడం ప్రారంభించారు.

కొంతకాలం తర్వాత వీరు ఎదురు చూస్తున్న శ్రావణమాసం వచ్చింది. ఆ నెలలో పూర్ణిమకు ముందువచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీదేవి చెప్పిన రోజుగా భావించారు. ఈ రోజు తెల్లవారు జామునే లేచి స్నానాదులు పూర్తిచేశారు. కొత్త దుస్తులు కట్టుకున్నారు. పూజగదిలో పీటవేసి దానిపైన బియ్యం పోశారు. అందులో కలశం ఏర్పాటుచేసి వరలక్ష్మీదేవిని ఆవాహన చేశారు.

ఆ రోజు సాయంత్రం చారుమతి తోటి స్త్రీలతో కలిసి "పద్మాసనే



పద్మకరే సర్వలోక పూజితే నారాయణప్రియే దేవి సుప్రీతా భవసర్వదా" అని ధ్యానించి వరలక్ష్మీదేవిని ఆవాహన చేసింది. షోడశోపచార పూజలు పూర్తిచేసి తొమ్మిది సూత్రాలున్న పసుపు దారాలను ధరించింది. పలురకాల భక్ష్యభోజ్యాలను వరలక్ష్మీదేవికి నివేదించి ప్రదక్షిణలు చేసింది.

ఇలా మొదటి ప్రదక్షిణ పూర్తికాగానే ఆ స్త్రీలందరి కాళ్లలో ఘల్లుఘల్లు మనే శబ్దం వినిపించింది. ఆ స్త్రీలందరూ ఆశ్చర్యంగా తమ కాళ్లవైపు చూసుకున్నారు. వారి కాళ్ళకు గజ్జెలున్నాయి. ఇది వరలక్ష్మీ దేవి కటాక్షమేనని చారుమతి, మిగిలిన స్త్రీలు చాలా సంతోషించారు. రెండవ ప్రదక్షిణ చేయగా వాళ్ల చేతులకు నవరత్నాలు పొదిగిన బంగారు ఆభరణాలు వచ్చాయి. మూడవ ప్రదక్షిణతో వారికి సర్వాలంకారాలు అమరాయి. చారుమతి ఇల్లు మొత్తం బంగారము, రథ, గజ, తుగర వాహనాలతో, సౌభాగ్యంతో నిండిపోయింది.

వ్రతంలో పాల్గొన స్త్రీలను తీసుకుపోవటానికి గుర్రాలు, ఏనుగులు రధాలు వచ్చి చారుమతి ఇంటివద్ద నిలిచాయి. తమచేత శాస్త్రప్రకారం వ్రతం చేయించిన బ్రాహ్మణోత్త ముని గంధం, పుష్పాలతో పూజించారు. దక్షిణ, తాంబూలము, పన్నెండు భక్ష్యములు వాయనం ఇచ్చి ఆశీర్వాం పొందారు. వరలక్ష్మీదేవికి నివేదన చేసిన భక్ష్యభోజ్యాలను బంధవులతో కలసి భుజించాక వాహనాలలో స్త్రీలు తమ తమ ఇళ్లకు వెళ్లిపోయారు.

ఆ రోజు నుంచి చారుమతితో పాటు పలువురు స్త్రీలు ప్రతి సంవత్సరం వరలక్ష్మీ దేవిని పూజిస్తూ, సకల సంపదలతో సుఖంగా ఉన్నారు. ఈ వ్రతం చేసిన వారికి సర్వ సంపదలు కలుగుతాయి. ఈ వ్రతాన్ని అన్ని కులాల వారూ చేయవచ్చు. ఈ కథను విన్నవారికీ, చదివిన వారికీ వరలక్ష్మీదేవి అనుగ్రహం లభించి సకల శుభాలు కలుగు తాయి. ఇది సౌభాగ్య దాయకం, సర్వరోగాలు, సకల రుణాలు హరించి సర్వత్రా రక్ష చేకూరుతుంది." అని పార్వతీదేవికి చెప్పాడు శివుడు. (ఈకథ అనంతరం అక్షతలు శిరస్సున ధరించి పసుపు కుంకుమలను గడప మధ్యలో పెట్టాలి.)

## పండగలు ~ పరమార్థాలు

( ఆగస్టు 13 నుండి శ్రావణ మాసం ప్రారంభము సందర్భంగా )

# శ్రావణ మాసం విశిష్టత




శ్రావణ మాసం ఆగస్టు 13, 2026 (గురువారం) నాడు ప్రారంభమై, సెప్టెంబర్ 11, 2026 (శుక్రవారం) నాడు ముగుస్తుంది.శ్రావణ మాసంలో తెలుగు రాష్ట్రాలలో (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) ఆచరించే ముఖ్యమైన వ్రతాలు **మరియు పండుగల తేదీల వివరాలు :**

**ప్రధాన పండుగలు వ్రతాలు :**

**మొదటి శ్రావణ శుక్రవారం :** ఆగస్టు 14, 2026

**మొదటి శ్రావణ మంగళవారం:** ఆగస్టు 18, 2026

**వరలక్ష్మి వ్రతం:** ఆగస్టు 21, 2026 (శుక్రవారం)

**శ్రావణ పౌర్ణమి / జంధ్యాల పౌర్ణమి / రాఖీ పౌర్ణమి :** ఆగస్టు 28, 2026 (శుక్రవారం)

**శ్రీకృష్ణ జన్మాష్టమి:** సెప్టెంబర్ 3, 2026 (గురువారం)

**శ్రావణ సోమవారాలు (శివ పూజకు అత్యంత పవిత్రమైన రోజులు)**

**మొదటి సోమవారం:** ఆగస్టు 17, 2026



ప్రశంస పన్నీరులాంటిది. దాన్ని వాసన చూసి వదిలేయాలే గాని, తాగుతూ కూర్చోకూడదు మనిషి.

**రెండవ సోమవారం:** ఆగస్టు 24, 2026
**మూడవ సోమవారం:** ఆగస్టు 31, 2026
**నాల్గవ సోమవారం:** సెప్టెంబర్ 7, 2026

## శ్రావణ మాసం విశిష్టత

శ్రావణ మాసం ఆరంభానికి సమయం ఆసన్నమైంది. ఆగస్టు 13వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. పండుగులకు, పూజలకు ఎంతో విశేషమైన శ్రావణమాసం 2026 విశిష్టత గురుంచి తెలుసుకుందాం.. హిందూ సంప్రదాయంలో శ్రావణ మాసం విశిష్టమైనదిగా భావిస్తారు. చాంద్రమానం ప్రకారం.. తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. పౌర్ణమి తిథి రోజు చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు కాబట్టి ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. అలాగే స్థితికారుడైన శ్రీ మహావిష్ణువు యొక్క జన్మ నక్షత్రం కూడా శ్రావణ నక్షత్రం కాబట్టి శ్రావణ మాసం అని కూడా వచ్చిందని చెబుతారు. ఈ మాసంలో చేసే పూజలు ఎంతో విశిష్టమైనవిగా హిందు ఆచారాన్ని పాటించే వారి నమ్మకం.

దేవతలకు అత్యంత ప్రీతి కరమైన మాసం శ్రావణ మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళీ ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దల ఉవాచ. తిథులతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణ మాసం మాత్రమే. అందుకే దీన్ని అత్యంత శుభ ప్రదమైన మాసంగా భావిస్తారు. ఈ శ్రావణ మాసంలో శివ కేశవులను నిష్టతో, అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. శ్రావణ సోమవారం, శ్రావణ మంగళ వారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శని వారం ఇలా ఈ మాసంలో ప్రతి రోజు విశిష్టతతో కూడుకున్నదే. ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని నమ్మకం.

స్థితికారుడైన శ్రీ మహా విష్ణువు, ఆయన దేవేరి శ్రీ మహా లక్ష్మికి అత్యంత ప్రీతి కరమైన మాసం ఈ శ్రావణ మాసం. ఈ శ్రావణ మాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు, పూజలు ఆచరిస్తారు. అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారు. అంతే కాకుండా శ్రావణ మాసం మహిళలకు ఎంతో ప్రీతి కరమైన, పవిత్రమైన మాసం. ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారు. అలాగే పెళ్లిళ్లు, శుభకార్యాలకు సైతం ఈ మాసం ఎంతో విశిష్టమైనది.

## శ్రావణమాసం 2026 విశిష్టతలు :

ఈ శ్రావణం శివుడు, శ్రీ మహావిష్ణువు ఇద్దరికీ ఎంతో ప్రీతికరమైనది. ఈ మాసంలో చేసే పూజలు, వ్రతాలు ఎంతో విశేషమైనవిగా భావిస్తారు.

**శివుడికి ఎంతో ప్రత్యేకం :** సముద్ర మథనం సమయంలో వెలువడ్డ హాలాహలాన్ని శివుడు లోక కళ్యాణం కోసం సేవించిన మాసం ఈ శ్రావణ మాసంగా చెబుతారు. అందుకే ఈ మాసంలో శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయడం శుభప్రదంగా భావిస్తారు. ముఖ్యంగా శ్రావణ సోమవారాలు శివుడి ఆరాధనకు ఎంతో విశిష్టమైనవి, శుభకరమైనవి. ఇక శ్రీ మహా విష్ణువు జన్మ నక్షత్రం శ్రవణం కావడంతో ఈ మాసం ఆయనకు కూడా ఎంతో ప్రీతికరమైనది. ఈనెలలో విష్ణు పూజలు, సత్య నారాయణ వ్రతాలు చేయడం వల్ల శుభ ఫలితాలు కలుగుతాయి. ఇక మహిళలు ఈ మాసం సౌభాగ్యం, కుటుంబ శ్రేయస్సు, సుఖ సంతోషాల కోసం వ్రతాలు, నోములు ఈ శ్రావణ మాసంలోనే ఆచరిస్తారు.

## ఈ మాసంలో వరలక్ష్మీ వ్రతం

శ్రావణ మాసంలో వచ్చే మరో ముఖ్యమైన పండుగ వరలక్ష్మీ వ్రతం. పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు అత్యంత వైభవంగా ఈ వ్రతాన్ని జరుపుకుంటారు. నిష్టతో, భక్తి శ్రద్ధలతో ఈ వ్రతాన్ని ఆచరిస్తే అష్ట ఐశ్వర్యాలు, సౌభాగ్యం కలుగుతుందని ప్రగాఢ విశ్వాసం. ఇక ఈ మాసంలో మంగళవారాల్లో వచ్చే మంగళ గౌరీ వ్రతం కూడా ఎంతో విశిష్టమైనది. కొత్తగా పెళ్లయిన వాళ్లు తమ ఐదోతనం కలకాలం నిలవాలని ఈ మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు.

ఈ శ్రావణ మాసం పండుగల మాసం కూడా. ఈ శ్రావణ మాసంలో నాగ పంచమి, శ్రీకృష్ణాష్టమి, రాఖీ పౌర్ణమి జరుపుకుంటారు. ఇవి కాకుండా పెళ్లిళ్లు, గృహ ప్రవేశాలు, వ్యాపార ప్రారంభాలు వంటి శుభ కార్యాలకు ఈ మాసం అనువైనదిగా భావిస్తారు. ఇక శ్రావణ మాసం వర్ష రుతువుతో ప్రారంభమవుతుంది. వర్షాలు బాగా కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని కూడా రైతులు వేడుకుంటారు.

ॐ



# నాగ పంచమి

( ఆగస్టు 17 నాగుల పంచమి సందర్భంగా )

**నా**గ పంచమి (నాగుల చవితి/నాగుల పంచమి) ఆగస్టు 17, సోమవారం నాడు వచ్చింది. హిందూ క్యాలెండర్ ప్రకారం, శ్రావణ మాసంలో శుక్ల పక్ష పంచమి నాడు ఈ పండుగను జరుపుకుంటారు.



## ముఖ్యమైన విశేషాలు:

**పండుగ తేదీ:** ఆగస్టు 17, 2026 (సోమవారం)

**తెలుగు పంచాంగం:** శ్రావణ శుద్ధ పంచమి

**పూజా విధానం మరియు ఆచారాలు:**

**పుట్ట పూజ:** ఈ రోజున భక్తులు సమీపంలో ఉన్న పుట్టల వద్దకు వెళ్లి నాగదేవతకు పూజలు చేస్తారు.

**నైవేద్యాలు :** పుట్టలో ఆవుపాలు, వడపప్పు, చలిమిడి మరియు అరటిపండ్లు నైవేద్యంగా సమర్పిస్తారు.

**దేవాలయ దర్శనం:** శ్రీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయాలు లేదా శివాలయాలను దర్శించుకుని, నాగ విగ్రహాలకు పాలతో అభిషేకం చేయడం వల్ల విశేష ఫలితాలు కలుగుతాయని నమ్ముతారు.

హిందూ సంప్రదాయంలో నాగుపాము ఒక భాగం. ఎందుకంటే హిందువులు పామును దేవతగా కొలుస్తారు. అంతేకాకుండా సర్పాలను ఆరాధిస్తూ నాగ పంచమి, నాగుల చవితి వంటి పండుగలను కూడా మన దేశంలో జరుపుకుంటారు. శివపురాణం ప్రకారం, నాగపంచమి నాడు సర్పాలను పూజించడం వల్ల విషపూరితమైన పాముల నుండి రక్షణ లభించడమే కాక.. మీ జీవితంలో శ్రేయస్సు, పురోగతి ఉంటుందని నమ్ముతారు. కాలసర్ప దోషం ఉన్నవారు ఈరోజు నాగేంద్రుడిని ఆరాధించడం వల్ల దోషం తొలగిపోతుంది.

### నాగ పంచమి ప్రాముఖ్యత :

హిందూ మతంలో నాగదేవతకు పవిత్ర స్థానం ఉంది. ఈ రోజున భక్తులు పన్నెండు ప్రధాన సర్పాలను దేవతలుగా భావించి పూజిస్తారు. వీరు మట్టితో పాము విగ్రహాలను తయారు చేసి..రంగులతో అలంకరిస్తారు. కొంత మంది పాము పుట్టల దగ్గర పూజలు చేస్తారు. ఈ సమయంలో భక్తులు పాలు మరియు ఇతర ఆహార పదార్థాలను నైవేద్యంగా సమర్పిస్తారు. ఈ పండుగ ప్రకృతి పట్ల నిబద్ధతను చాటుతుంది.

## నాగ పంచమి రోజున ఏం చేయాలి?

- ॐ నాగ పంచమి రోజునే తెల్లారే స్నానమాచరించి ఉపవాస దీక్ష తీసుకోవాలి.
- ॐ ఈరోజున దగ్గరలో ఉన్న శివాలయానికి వెళ్లి మహాదేవుడిని బిల్వపత్రాలు మరియు నీటితో అభిషేకించండి.
- ॐ అనంత, వాసుకి, పద్మ, మహాపద్మ, తక్షక, కులీర, కర్కట మరియు శంఖ అనే ఎనిమిది సర్ప రూపాలను పూజించండి.
- ॐ మీ ఇంటి ప్రవేశ ద్వారం రెండు వైపులా ఆవు పేడను ఉపయోగించి పాము బొమ్మలను తయారు చేయండి.
- ॐ నాగ దేవతకు పెరుగు, బియ్యం, పాలు, పువ్వులు మరియు స్వీట్లు సమర్పించండి.
- ॐ నాగ దేవతకు సంబంధించిన మంత్రాలను పఠించండి.
- ॐ మీ శక్తి కొలదీ అవసరమైనవారికి దానం చేయండి లేదా బ్రాహ్మణులకు దక్షిణ ఇవ్వండి.

## నాగ పంచమి పూజ మంత్రం



**ఓం భుజంగేశాయ విద్మహే, సర్పరాజాయ ధీమహి, తన్నో ముక్తి నాగః ప్రచోదయాత్.** లేదా

**సర్వే నాగాః ప్రియన్తాం మే యే కేచిత్ పృథ్వీతలే। విషాణి తస్య నశ్యంతి నటాం హింసంతి**

**పన్నగాః, న తేషా సర్పతో వీర భయం భవతి కుత్రచిత్।** అనే మంత్రాన్ని పఠించండి.

# పుత్రదా ఏకాదశి (పుత్ర ఏకాదశి)

( ఆగష్టు 23 న పుత్రదా ఏకాదశి సందర్భంగా )




శ్రావణ పుత్రదా ఏకాదశి (పుత్ర ఏకాదశి) ఆగస్టు 23, 2026 (ఆదివారం) న వచ్చింది. సంతానం లేని దంపతులు మగ సంతానం కలగాలని ఈ రోజున శ్రీ మహా విష్ణువును భక్తిశ్రద్ధలతో పూజించి ఉపవాసం ఉంటారు.

### ముఖ్యమైన వివరాలు :

**ఏకాదశి తిథి ప్రారంభం: ఆగస్టు 22, రాత్రి 10:30 గంటలకు**
**ఏకాదశి తిథి ముగింపు: ఆగస్టు 23, రాత్రి 12:48 గంటలకు**
**ఉపవాస తేదీ: ఉదయ తిథి ప్రకారం ఆగస్టు 23, 2026 నాడు వ్రతాన్ని ఆచరించాలి**
**ఏకాదశి పారణ సమయం (ఉపవాస విరమణ): ఆగస్టు 24, ఉదయం 06:30 గంటల తర్వాత (సూర్యోదయం తర్వాత)**
**ఆరాధనా దైవం: శ్రీమన్నారాయణుడు (విష్ణువు)**
**ఉపవాస దీక్ష :** ఈ రోజున ఉపవాసం ఉండి, విష్ణు సహస్రనామ పఠనం లేదా పూజలు చేయడం అత్యంత శ్రేష్ఠమని నమ్ముతారు.

భవిష్య పురాణంలో ఈ ఏకాదశికి ఉన్న విశిష్టత గురించిన ప్రస్తావన ఉంది. శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుద్ధ ఏకాదశికి పుత్రదా ఏకాదశి అని పేరు. సంతానం లేని దంపతులు, కొత్తగా వివాహమైన దంపతులు ఈ ఏకాదశిని భక్తి శ్రద్ధలతో ఆచరిస్తారు. ఈరోజున లక్ష్మీ సమేతుడైన శ్రీ మహా విష్ణువును పూజిస్తారు. ఈసారి ఆగస్టు 23వ తేదీన మధ్యాహ్నం 1.12 గంటల వరకు ఏకాదశి తిథి ఉంటుంది. అయితే ఉపవాసాన్ని ఆగస్టు 6వ తేదీన విరమించాల్సి ఉంటుంది.

కొత్తగా వివాహమైన దంపతులు ఈ పుత్ర ఏకాదశి వ్రతం ఆచరిస్తే శుభ ఫలితాలు ఉంటాయని పండితులు చెబుతున్నారు. ఈ పుత్రదా ఏకాదశి వ్రతం సంతానం కోసం చేసే ఒక పవిత్రమైన వ్రతం. సంతానం కోరే దంపతులు ఈ ఏకాదశి వ్రతాన్ని నియమనిష్టలతో ఆచరిస్తే శ్రీమహావిష్ణువు అనుగ్రహంతో యోగ్యమైన సంతానం కలుగుతుందని పండితులు చెబుతున్నారు. అయితే సంతానం లేని వారు, సంతానం కలగాలని కోరుకునే వారు మాత్రమే కాకుండా సంతానం ఉన్న వాళ్లు కూడా తమ బిడ్డలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, దీర్ఘాయుష్షుతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని కోరుకునే వారు కూడా ఈ పుత్రదా ఏకాదశి వ్రతాన్ని ఆచరిస్తే మంచి ఫలితాలు ఉంటాయి.

### పుత్రదా ఏకాదశి వ్రత కథ :

పూర్వం భద్రావతి అనే రాజ్యాన్ని సుకేతుమాన్ అనే రాజు పాలించేవాడు. ఈరాజు ధర్మవంతుడు. ప్రజలను సొంత బిడ్డల్లా చూసుకునేవాడు. రాజ్యమంతా సుఖసంతోషాలతో, సిరిసంపదలతో తులతూగుతుండేది. కానీ ఆ రాజు దంపతులకు సంతానం లేదనే బాధ ఉండేది. కాలం గడిచే కొద్దీ ఆందోళన పెరిగింది. సంతానం లేని వారికి ఈ లోకంలోనే కాదు పరలోకంలోనూ సుఖం ఉండదని భావించాడు. ఓ రోజు తన మంత్రులను, సలహాదారులను పిలిచి "నాకు తెలిసినంత వరకు నేను ఏ పాపము చేయలేదు. ప్రజలను ధర్మబద్ధంగానే పాలించాను. అయినా మాకు సంతానం కలగలేదు. దీని కారణం ఏంటి? పరిష్కారం ఏంటి?" అని అడిగాడు. మంత్రులు ఈ విషయం గురించి బాగా ఆలోచించి, రాజు సమస్యను పరిష్కరించగల మహర్షిని వెతకడానికి బయలుదేరారు. అలా ప్రయాణిస్తున్న క్రమంలో మార్గ మధ్యలో లోమశ మహర్షి ఆశ్రమానికి చేరుకున్నారు. ఆయన ఈ విషయాన్ని వివరించారు. అప్పుడు లోమశ మహర్షి తన దివ్య దృష్టితో రాజుకు సంబంధించిన పూర్వజన్మ గురించి తెలుసుకుని అసలు విషయాన్ని మంత్రులకు చెప్పాడు.

"మీ రాజు ఈ జన్మలో ధర్మబద్ధుడే అయినప్పటికీ, గత జన్మలో ఒక చిన్న పాపం చేశాడు. గత జన్మలో మీ రాజు ఒక వ్యాపారి. ఓసారి జ్యేష్ఠ మాసంలో శుద్ధ ఏకాదశి రోజున వేసవి తాపానికి దాహంగా ఉన్నప్పుడు ఒక చెరువు వద్దకు వెళ్లాడు. అదే సమయంలో ఆ చెరువు వద్దకు ఒక ఆవు, దూడ వచ్చింది. మీ రాజు వాటిని దూరంగా అదిలించేసి తను ఒక్కడే నీళ్లు తాగాడు. గోవులు నీళ్లు తాగకుండా అడ్డుకున్న పాపం వల్ల ఈ జన్మలో సంతానం కలగలేదు" అని చెప్పాడు. అప్పుడు ఆ మంత్రులు ఆ పాపం తొలగిపోయే మార్గం కూడా చెప్పమని మహర్షిని వేడుకున్నారు. అప్పుడు ఆ మహర్షి ఏం చెప్పాడంటే.. మీ రాజు శ్రావణ మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశి రోజున రాజ దంపతులు, ప్రజలు అందరూ ఉపవాసం ఉండి వ్రతం ఆచరించి, ఆ వ్రత ఫలాన్ని రాజుకు దానం చేస్తే రాజ దంపతులకు సంతానం కలుగుతుంది అని చెబుతాడు. అప్పుడు మహర్షి చెప్పిన విధంగా రాజ దంపతులు, ప్రజలు కలిసి సంతానం కోసం ఏకాదశి వ్రతాన్ని నియమనిష్టలతో, భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. ఆ వ్రత ప్రభావం వల్ల రాణి గర్భం దాల్చి, 9 నెలల తర్వాత కుమారుడి జన్మనిస్తుంది. అప్పటి నుంచి ఈ కథ విన్న వారికి వ్రతం ఆచరించిన వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని నమ్మకం. అందుకే ఈ ఏకాదశికి పుత్రతా ఏకాదశి అని పేరు కూడా వచ్చింది. ఈ వ్రతం ఆచరించడం వల్ల సంతాన భాగ్యంతో పాటు పాపాలు తొలగిపోతాయని, మోక్షం లభిస్తుందని చెబుతారు. అయితే.. ఈ అంశంపై పలు రకాల కథలు ఉన్నాయి. అందులో ఇదొక కథ మాత్రమే.

# దామోదర ద్వాదశి

( ఆగస్టు 24 న దామోదర ద్వాదశి సందర్భంగా )




**దా**మోదర ద్వాదశి ఆగస్టు 24, 2026 (సోమవారం) నాడు వస్తుంది. శ్రావణ శుక్ల ద్వాదశిని దామోదర ద్వాదశి అని పిలుస్తారు. విష్ణుమూర్తి (దామోదర రూపం)కి అంకితమైన ఈ పవిత్రమైన రోజున సాలగ్రామ పూజ చేయడం ఎంతో శ్రేష్ఠమని నమ్ముతారు. తెలుగు పంచాంగం ప్రకారం ఒక మాసంలో వచ్చే కొన్ని తిథులకు ప్రత్యేక విశిష్టత ఉంటుంది. అలాంటి వాటిల్లో ద్వాదశి తిథి ఒకటి. శ్రీ మహావిష్ణువుకు ప్రీతికరమైన తిథి ద్వాదశి. అందునా ద్వాదశి ముందు వచ్చే ఏకాదశి రోజు ఉపవాసం చేసిన వారు ద్వాదశి రోజు చేసే పారణకు, దానాలకు అత్యంత శుభ ఫలితాలు ఉంటాయని శాస్త్రం చెబుతోంది. ఈ సందర్భంగా శ్రావణ మాసంలో వచ్చే దామోదర ద్వాదశి గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

## దామోదర ద్వాదశి ఎప్పుడు?

శ్రావణ శుద్ధ ద్వాదశిని దామోదర ద్వాదశి అంటారు. ఈ ఏడాది ఆగస్టు 6 వ తేదీ బుధవారం శ్రావణ శుద్ధ ద్వాదశిని దామోదర ద్వాదశిగా జరుపుకోవాలని పంచాంగ కర్తలు సూచిస్తున్నారు. ఈ రోజు ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు పూజకు శుభ సమయం. దామోదర ద్వాదశి రోజు శాస్త్రోక్తంగా విష్ణు పూజ చేసినవారు మోక్షానికి అర్హులని హిందూ ధర్మశాస్త్రం చెబుతోంది. దామోదర ద్వాదశి విశిష్టత గురించి తెలుసుకుందాం.

## దామోదర ద్వాదశి విశిష్టత!

విష్ణుపురాణంలో దామోదర ద్వాదశి గురించిన ప్రస్తావన ఉంది. దామోదరుడు అంటే శ్రీ మహావిష్ణువు. 'దమ' అంటే తులసి, 'ఉదరం' అంటే కడుపు. అంటే ఎల్లపుడు తులసీమాలను ఉదరంపై ధరించే వాడు కాబట్టి నారాయణుని దామోదరుడని అంటారు. అంతే కాదు ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు చేసిన దామోదర లీల తరువాత కూడా విష్ణువుకు దామోదరుడని పేరు వచ్చింది. శ్రావణ మాసం శుక్ల పక్ష ఏకాదశి రోజు పూర్తిగా ఉపవాసం ఉండి మరుసటి రోజు అయిన దామోదర ద్వాదశి రోజు సాలగ్రామ రూపంలో శ్రీ మహావిష్ణువును పూజించినట్లయితే మోక్షం లభిస్తుందని శాస్త్రవచనం.

## సాలగ్రామ పూజ

సాలగ్రామాన్ని పూజించడం వలన సాక్షాత్తూ శ్రీమన్నారాయణుని ఆరాధించిన ఫలితం ఉంటుంది. సాలగ్రామాన్ని అభిషేకించడం

ఈ వారం శ్రీ వారం
నిజాన్ని మించిన హాస్యోక్తిలేనేలేదు. ప్రపంచంలో అది, అన్నిటినీ మించిన హాస్యోక్తిలా తయారవుతున్నది రోజు రోజుకీ.

వలన అనంతమైన పుణ్య ఫలాలు లభిస్తాయి. సాలగ్రామాన్ని అభిషేకించిన నీటిని తీర్థంగా స్వీకరించడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తొలగిపోతాయని విశ్వాసం. ఉత్తరభారతంలో గండకీ నదిలో సాలగ్రామాలు విరివిగా లభిస్తాయి.

## పుణ్యక్షేత్రాలలో సాలగ్రామాలు

సహజ సిద్ధంగా ఏర్పడిన సాలగ్రామాలు కొన్ని పుణ్య క్షేత్రాల్లో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటాయి. ఇంతటి విశిష్టమైన సాలగ్రామాన్ని దామోదర ద్వాదశి అయిన శ్రావణ శుద్ధ ద్వాదశి రోజున దానం చేయాలని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. పుత్రదా ఏకాదశి ఉపవాసం చేసిన వాళ్ళు దామోదర ద్వాదశి రోజున ఆ ఉపవాస దీక్షను విరమిస్తుంటారు. ఉపవాస విరమణ తర్వాత సాలగ్రామాన్ని దానం చేస్తే కైవల్యం లభిస్తుందని శాస్త్రవచనం.

## దామోదర ద్వాదశి పూజా విధానం

దామోదర ద్వాదశి రోజు సూర్యోదయానికి ముందే నిద్ర లేచి తలారా స్నానం చేసి పూజామందిరాన్ని శుభ్రం చేసుకొని శ్రీమహావిష్ణువును గంధం, కుంకుమలతో అలంకరించాలి. అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో విష్ణుమూర్తిని గంగాజలంతో అభిషేకించి, ఆవు నేతితో దీపారాధన చేయాలి. తులసి, గన్నేరు, పసుపు చేమంతులతో అష్టోత్తర శతనామాలు పఠిస్తూ విషుమూర్తిని అర్చించాలి. స్వామికి ఇష్టమైన చక్రపొంగలి, మరీచ ప్రసాదం వంటి నైవేద్యాలను సమర్పించాలి.

## సాలగ్రామ దానం

మహా విశిష్టమైన ఈ రోజున శ్రీమహావిష్ణువు స్వరూపంగా భావించే సాలాగ్రామాన్ని దానంగా ఇవ్వడం మంచిదని శాస్త్రం స్పష్టం చేస్తోంది. ఒకవేళ సాలగ్రామం లభించని పక్షంలో శ్రీమహావిష్ణువు వెండి ప్రతిమను దానం చేస్తే సాలగ్రామ దానం చేసిన ఫలితం లభిస్తుంది. ఈ విధంగా భక్తిశ్రద్ధలతో దామోదర ద్వాదశి రోజున విష్ణుమూర్తిని పూజించి, సాలగ్రామ దానం చేస్తే మోక్షాన్ని పొందవచ్చునని ధర్మశాస్త్రం చెబుతోంది. రానున్న దామోదర ద్వాదశి రోజు మనం కూడా శ్రీమన్నారాయణుని భక్తి శ్రద్ధలతో పూజిద్దాం. సకల శుభాలు పొందుదాం!

# రక్షా బంధన్ (రాఖీ పౌర్ణమి)

( ఆగస్టు 28 న రాఖీ పౌర్ణమి సందర్భంగా )




## రాఖీ పండుగకు సంబంధించిన ముఖ్యమైన వివరాలు:

**పూర్ణిమ తిథి ప్రారంభం : ఆగస్టు 27, 2026 ఉదయం 09:18**
**పూర్ణిమ తిథి ముగింపు : ఆగస్టు 28, 2026 ఉదయం 09:00**

ఈ పండుగ అన్నాచెల్లెళ్లు మరియు అక్కాతమ్ముళ్ల మధ్య అనురాగానికి ప్రతీకగా జరుపుకుంటారు. సోదరి తన సోదరుని చేతికి రాఖీ కట్టి, అతని శ్రేయస్సును కోరుకుంటుంది. దానికి బదులుగా, సోదరుడు జీవితాంతం తన సోదరిని రక్షిస్తానని ప్రమాణం చేస్తాడు. ఈ పండుగ రోజున బ్రాహ్మణులు యజ్ఞోపవీతం (జంధ్యం) మార్చుకుంటారు.

రాఖీ పండుగ ఆత్మీయుల మధ్య జరుపుకునే ఒక ఆత్మీయమైన పండుగ. సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, రక్షణ బంధాన్ని రాఖీ పండుగ గుర్తుచేస్తుంది. ఈ రక్షా బంధన్ సోదరి, సోదరుల మధ్య ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని గుర్తు చేస్తుంది. రాఖీ అంటే రక్షణ / రక్ష అని అర్థం. ఈ రాఖీ పండుగ రోజు సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి అతని శ్రేయస్సు కోరుకుంటుంది. సోదరుడి జీవితం సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆశిస్తుంది. దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకునే పండుగ అదే విధంగా సోదరుడు కూడా తన సోదరికి రక్షణగా ఉంటానని హామీ ఇవ్వడమే కాకుండా తన శక్తి మేర బహుమతులు ఇస్తాడు. సోదరికి జీవితాంతం తోడు నీడగా ఉంటానని హామీ ఇస్తాడు.

అలా ఈ రాఖీ పండుగ సోదరి, సోదరుడు ఇద్దరు ఆనందంగా ఉండటానికి, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి జరుపుకుంటారు. ఈ రక్షా బంధన్ పండుగను భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా ఘనంగా జరుపుకుంటారు. అయితే ఈ పండుగకు సంబంధించి పురాణాల్లో ఓ కథ ఉంది అదేంటో తెలుకుందాం..

## శ్రీకృష్ణుడు - ద్రౌపది కథ



పురాతన కాలం నుంచి ఈ రక్షాబంధన్ పండుగకు సంబంధించి రకరకాల పురాణ కథలు ఉన్నాయి. వాటిలో మహాభారత కాలం నాటి ఒక ముఖ్యమైన సంఘటన ఇప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. అదేమిటంటే.. శ్రీకృష్ణుడు సుదర్శన చక్రంతో శిశుపాలుడిని సంహరించిన తర్వాత సుదర్శన చక్రాన్ని తిరిగి తీసుకునే సమయంలో శ్రీకృష్ణుడి చేతి మణికట్టుకు దెబ్బ తగులుతుంది. ఆ దెబ్బ చూసిన ద్రౌపది.. వెంటనే ఆమె చీరకొంగును చింపి శ్రీ కృష్ణునికి చేతి మణికట్టుకు కట్టిందని మన పురాణాలు చెబుతాయి. ఈ రక్షా సూత్రం కారణంగానే శ్రీకృష్ణుడు ద్రౌపదిని రక్షిస్తానని వాగ్దానం చేశాడని కూడా చెబుతారు. అంతేకాకుండా అదే కృతజ్ఞతతో శ్రీకృష్ణుడు ద్రౌపదికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చాడని కూడా చెబుతారు. అందుకే కౌరవ సభలో ద్రౌపది వస్త్రాపహరణానికి.. దుశ్శాసనుడు ప్రయత్నిస్తే శ్రీకృష్ణుడు ఆమెకు అంతులేని చీరను ప్రసాదించి ఆదుకున్నాడని చెబుతుంటారు. అలా ఈ సంఘటన రక్షా బంధన్ పండుగకు మూలకారణమని కూడా చెబుతారు.

## ఇంద్రుడు - ఇంద్రాణి రాఖీ పండుగ కథ కూడా..

రాఖీ పండుగకు సంబంధించి ఇంద్రుడు – ఇంద్రాణి కథ కూడా బాగా ప్రాచుర్యంలో ఉంది. అదేమిటంటే.. దేవతలు, రాక్షసు మధ్య భయంకరమైన యుద్ధం జరిగినప్పుడు ఓ సమయంలో ఇంద్రుడు ఓటమి అంచున ఉంటాడు. అప్పుడు ఇంద్రాణి (శచీదేవి) శ్రీకృష్ణుడిని ఆశ్రయించి ఇంద్రుడిని రక్షించడానికి ఏదైనా ఉపాయం చెప్పమని కోరుతుంది. అప్పుడు శ్రీకృష్ణుడు శచీదేవికి ఒక పవిత్రమైన దారం (రాఖీ) ఇచ్చి దీన్ని ఇంద్రుడి చేతికి కడితే అతనకి రక్షణగా ఉంటుందని చెబుతాడు. అప్పుడు శచీదేవి ఆ దారాన్ని ఇంద్రుడికి కడుతుంది. ఆయుద్ధంలో ఇంద్రుడు విజయం సాధిస్తాడు. అప్పటి నుంచి రాఖీ పండుగను సోదర భావానికి ప్రతీకగా జరుపుకుంటారు.

## రాఖీ పౌర్ణమి రోజే చంద్రగ్రహణం

చంద్ర గ్రహణం అనేది సూర్యుడికి, చంద్రుడికి మధ్యలో భూమి ఒకే సరళ రేఖలో అడ్డు వచ్చినప్పుడు, భూమి నీడ చంద్రుడిపై పడుతుంది. ఈ సమయంలో చంద్రుడు మసకగా కనిపించడం, కనిపించకుండా పోవడం జరుగుతుంది. దీనిని చంద్ర గ్రహం అంటారు. అయితే ప్రతి సంవత్సరం ఈ గ్రహణాలు ఏర్పడతాయి. ఆధ్యాత్మికంగా వీటికి చాలా ప్రాధాన్యత ఉంటుంది.

ఇక ఈ 2026లో రెండో సూర్యగ్రహణం ఆగస్టు 28 పౌర్ణమి తిథి,రక్షాబంధన్ రోజే ఏర్పడనుంది. ఈరోజు సంపూర్ణ చంద్రగ్రహణం బ్లడ్ మూన్ ఆకాశంలో కనువిందు చేయనుంది. అలాగే హిందూ క్యాలెండర్ ప్రకారం ఈ సంవత్సరంలో ఇదే చివరి చంద్రగ్రహణం. అయితే చాలా మంది రాఖీ పౌర్ణమి రోజే చంద్ర గ్రహణం ఏర్పడటం వలన అసలు రాఖీ కట్టుకోవచ్చా? పండుగపై గ్రహణ ప్రభావం ఉంటుందా? అనే చర్చ కొనసాగుతుంటుంది. అయితే ఈ చంద్ర గ్రహణం భారత్‌లో కనిపించదదంట.

ఈ సంవత్సరం ఏర్పడే చివరి సంపూర్ణ చంద్రగ్రహణం భారత్‌లో కనిపించదు అని ఖగోళ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అందువలన మన దేవానికి సూతక కాలం వర్తించదు. ఇది ముఖ్యంగా యూరప్, ఆఫ్రికా, అమెరికాలోని కొన్ని ప్రాంతాలలో, పసిఫిక్ మహాసముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం వంటి ప్రాంతాలలో కనిపిస్తుందదంట. భారత దేశంలో చంద్రగ్రహణం కనిపించనందున, రాఖీ పౌర్ణమి పండుగ జరుపుకోవడం విషయంలో కూడా ఎలాంటి నియమ నిబంధనలు ఉండవు, ఆధ్యాత్మికంగా ఎలాంటి నియమాలు పాటించాల్సిన అవసరం లేదని చెబుతున్నారు పండితులు. హిందూ సంప్రదాయాల ప్రకారం, మన దేశంలో గ్రహణం కనిపించదు కాట్టి,గ్రహణ సూతక నియమాలు కానీ, పూజా నిరోధాలు కానీ మనకు వర్తించవు కాబట్టి, ఆనందంగా ఎలాంటి టెన్షన్ లేకుండా రాఖీ పౌర్ణమిని జరుపుకోవచ్చు.




**రాఖీ పండుగ రోజు సోదరి కట్టిన రాఖీని ఎన్ని రోజులకు తీయాలి, తీశాక ఏం చేయాలి ?**

ఈ రక్షా బంధన్ అంటేనే అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ల మధ్య ప్రేమకు చిహ్నం. ఈరోజున అక్క చెల్లెళ్లు ప్రేమ, ఆప్యాయతతో తమ సోదరులకు రాఖీ కట్టే పండుగ. అయితే ఈ రాఖీ పండుగ రోజు అక్క చెల్లెళ్లు తమ సోదరులకి ఎంతో ఖరీదు చేసే రాఖీలను కట్టి వారి ప్రేమను, అనురాగాన్ని తెలియజేస్తారు. రాఖీ పండుగ రోజు అక్క చెల్లెళ్లు తమ సోదరుల దగ్గరకు వెళ్లి రాఖీ కట్టి వెళ్తారు. అయితే సోదరులు సైతం తమ సోదరీమణుల పట్ల ఉన్న ప్రేమానురాగాలను చాటుతారు. అయితే.. తమ సోదరి కట్టిన ఈ రాఖీని ఎన్ని రోజుల వరకు ఉంచుకోవాలి అనే సందేహం చాలా మందికి ఉండొచ్చు. అలాగే తమ సోదకి కట్టిన ఈ రాఖీని తీశాక ఏం చేయాలనే ఆలోచన కూడా వచ్చి ఉండొచ్చు. అయితే ఇప్పుడు సోదరి కట్టిన రాఖీని ఎన్ని రోజులకు తీయాలి, తీశాక ఏం చేయాలనే విషయాన్ని తెలుసుకుందాం..

రాఖీ పండుగ రోజున రాఖీ కట్టించుకున్న సోదరులు సాధారణంగా మరుసటి రోజు చేతి నుంచి రాఖీ తీసేస్తారు. అయితే కొంత మంది రోజుల తరబడి రాఖీని చేతి మనికట్టుకి ఉంచుకుంటారు. అలాగే మరికొంత మంది రాఖీ కట్టిన రోజే సాయంత్రం లోపు రాఖీని తీసేస్తుంటారు. కానీ రాఖీ కట్టిన రోజు ఆ రాఖీని తీసివేయడాన్ని శుభప్రదంగా పరిగణించ బడుతుందని చెబుతున్నారు.

అలాగే రక్షాబంధన్ రోజున సోదరి కట్టిన రాఖీని శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున కూడా తీయొచ్చు. రాఖీ పండుగ అనంతరం వారం రోజుల తర్వాత శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ వస్తుంది. ఆ రోజు రాఖీని తీయొచ్చు. అయితే చేతి నుంచి తీసిన రాఖీని వెంటనే ఒక మొక్కకు కట్టడం మంచిదని చెబుతారు. అయితే ఖచ్చితంగా రాఖీని ఎప్పుడు తీయాలనే విషయం మాత్రం శాస్త్రంలో ప్రస్తావించబడలేదు. అయితే రాఖీని చాలా రోజులు చేతికి కట్టుకునే ఉండడం అశుభం అని అంటుంటారు.

ఎందుకంటే కొన్ని రోజుల తర్వాత రాఖీ చేతి నుంచి ఎక్కడంటే అక్కడ పడిపోవడం, దాన్ని ఇతరులు తొక్కడం అశుభంగా భావిస్తారు. కాబట్టి రాఖీని అదే రోజున లేదా శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజున చేతి నుంచి తీసి మొక్కకు కట్టడం శుభ ప్రదమని చెబుతారు. ఇక ఈ రాఖీ పండుగను హిందువులతో పాటు సిక్కు, జైన మతానికి చెందిన వాళ్లు కూడా

ఇష్టంగా జరుపుకుంటారు. అంతే కాకుండా క్రైస్తవ మతాలకు చెందిన వారు కూడా ఈ రాఖీ పండుగను ఆనందంగా జరుపుకుంటారు. ఈ రక్షా బంధన్ పండుగ మత పరమైన సరిహద్దులను దాటి ప్రేమ, రక్షణ కోరుకుంటూ తోబుట్టువుల మధ్య బంధానికి, ఆత్మీయతకు చిహ్నంగా మారింది.

# హయగ్రీవ జయంతి

( ఆగష్టు 28 న హయగ్రీవ జయంతి సందర్భంగా )



ధర్మసంస్థాపన కోసం శ్రీ మహావిష్ణువు దశావతారాలను ధరించిన సంగతి తెలిసిందే! తన భక్తుల కోసం విష్ణువు దాల్చిన అవతారాల్లో హయగ్రీవావతారం ఒకటి. ఆగస్టు 28వ తేదీ హయగ్రీవ జయంతి సందర్భంగా హయగ్రీవ

అవతార విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

## విద్యాధిపతి – జ్ఞానప్రదాత

విద్యలకు అధిపతిగా, జ్ఞాన ప్రదాతగా పూజలందుకునే హయగ్రీవ స్వామిని ఆరాధిస్తే జ్ఞానానికి లోటుండదని శాస్త్ర వచనం. దేవీ పురాణం, స్కాంద పురాణం, శ్రీమద్భాగవతంతో పాటు ఆగమ శాస్త్రాల్లో కూడా హయగ్రీవుని ప్రస్తావన ఉంది. హయగ్రీవ జయంతి రోజున హయగ్రీవ స్వామిని ఆరాధిస్తే తరగని జ్ఞాన సంపద లభిస్తుందని గురువులు పెద్దలు చెబుతారు. హయగ్రీవ జయంతి వెనుక ఉన్న పురాణ గాథ గురించి తెలుసుకుందాం.

## హయగ్రీవుని ఘోర తపస్సు

పూర్వం హయగ్రీవుడు అనే రాక్షసుడు ఉండేవాడు. గుర్రం తలను కలిగిన హయగ్రీవుడు బ్రహ్మ దేవుడి గురించి కఠోర తపస్సు చేసి, తనలాంటి ఆకారంతో ఉన్న వారి చేతిలో మాత్రమే తనకి మరణం సంభవించేలా వరాన్ని పొందాడు.

## వరగర్వంతో సత్పురుషుల హింస

బ్రహ్మ నుంచి పొందిన వరగర్వంతో హయగ్రీవుడు సాధు సత్పురుషులను హింసించసాగాడు. హయగ్రీవుని ఆగడాలను భరించలేక దేవతలంతా ఆది దంపతులైన శివపార్వతులను శరణు వేడారు. అప్పుడు పార్వతీదేవి దక్షిణాయన పుణ్యకాలం సందర్భంగా యోగ నిద్రలో ఉన్న విష్ణువును మేల్కొలిపితే ఆయనే హయగ్రీవుడిని సంహరిస్తాడని దేవతలకు ఉపాయం
చెప్పింది.

## విష్ణువును మేల్కొల్పిన పరమశివుడు

దేవతలంతా శ్రీమహావిష్ణువు దగ్గరకు వచ్చేసరికి విష్ణుమూర్తి తన విల్లు చివరి భాగాన్ని గడ్డం కింద పెట్టుకుని నిద్రిస్తున్నాడు. ఆయనను మేల్కొల్పడం కోసం శివుడు చెద పురుగుగా మారి వింటి తాడును తెంపాడు. దానితో వింటి తాడు తెగి, విల్లు పైకి ఎగదన్నడంతో శ్రీ మహావిష్ణువు తల ఆయన శరీరం నుంచి వేరై పోయింది. నారాయణుని ఉద్దేశాన్ని అర్థం చేసుకున్న ఆది దంపతులు గుర్రం తలను తెప్పించి శ్రీ మహావిష్ణువు దేహానికి అమర్చారు. అమ్మవారితో సహా దేవాది దేవతలు తమ జ్ఞానాన్ని, శక్తి సామర్థ్యాలను గుర్రం తల గల శ్రీ మహావిష్ణువుకి ధారపోశారు. అంతట శ్రీ మహావిష్ణువు హయగ్రీవుని సంహరించి తన అవతార కార్యాన్ని నెరవేర్చి లక్ష్మీ సమేతుడై దేవతలకు దర్శనమిచ్చాడు.

## అందుకే హయగ్రీవుడు జ్ఞానప్రదాత

దేవాది దేవతలు తమ జ్ఞానాన్ని, శక్తి సామర్థ్యాలను గుర్రం తల గల శ్రీ మహావిష్ణువుకి ధారపోసిన కారణంగానే హయగ్రీవ స్వామి విద్యలకు అధిపతిగా, జ్ఞాన ప్రదాతగా పూజలు అందుకుంటున్నాడు.

## హయగ్రీవ జయంతి ఎప్పుడు

శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజునే హయగ్రీవ జయంతి జరుపుకుంటాం. ఈ ఏడాది ఆగస్టు 28, శ్రావణ పౌర్ణమి రోజు హయగ్రీవ జయంతి జరుపుకోవాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు.



## హయగ్రీవుని పూజ ఎలా చేయాలి?

హయగ్రీవ జయంతి రోజు లక్ష్మీ సమేతుడైన హయగ్రీవ స్వామిని షోడశోపచారాలతో, అష్టోత్తరాలతో పూజించాలి. హయగ్రీవునికి యాలకులు ప్రీతికరమైనవి. అందుకే స్వామికి యాలకుల మాలను సమర్పించి, శనగలతో చేసిన గుగ్గిళ్ళు, లడ్డూలు తయారు చేసి నివేదించాలి. తెల్లని పూలతో పూజించాలి. శ్రావణ పౌర్ణమి నాడు హయగ్రీవ పూజ చేయడం సర్వ శ్రేష్ఠం. పూజ చేసేవారు ఈ రోజు ఉప్పులేని ఆహారాన్ని మాత్రమే స్వీకరించాలి.

## విద్యార్థులకు జ్ఞానప్రదాత

హయగ్రీవ జయంతి రోజు విద్యార్థులు "జ్ఞానానంద మయం దేవం, నిర్మలస్ఫటికాకృతమ్ ఆధారం సర్వ విద్యానాం, హయగ్రీవ ముపాస్మహే" అనే శ్లోకాన్ని 11 సార్లు పారాయణ చేసి లక్ష్మీ సమేతుడైన హయగ్రీవుడిని ఆరాధిస్తే వారు జ్ఞానసిద్ధి కలిగి విద్యయందు రాణిస్తారనీ, విజయంతో పాటుగా సంపదలను పొందుతారని సాక్షాత్తు జగజ్జనని అయిన పార్వతి దేవి వరం ఇచ్చింది.

## శత్రువినాశనం

హయగ్రీవ జయంతి అయిన శ్రావణ పౌర్ణమి రోజు లక్ష్మీ సమేతుడైన హయగ్రీవ స్వామిని పూజిస్తే కేవలం విద్య మాత్రమే కాదు, అన్యాయం జరిగిన వారికి న్యాయం జరుగుతుందని, భూవివాదాలు ఉంటే త్వరలో పరిష్కారం అవుతాయని, శత్రు వినాశనం కూడా జరుగుతుందని విశ్వాసం. రానున్న హయగ్రీవ జయంతి రోజు మనం కూడా హయగ్రీవుని పూజిద్దాం. జ్ఞానమనే ఐశ్వర్యంతో పాటు సుఖశాంతులను పొందుదాం. **ఓం శ్రీ హయగ్రీవ స్వామినే నమః**

## శ్రీ హయగ్రీవ స్తోత్రం




**జ్ఞానానందమయం దేవం నిర్మలస్ఫటికాకృతిం**
**ఆధారం సర్వవిద్యానాం హయగ్రీవముపాస్మహే ॥1॥**

**స్వతస్సిద్ధం శుద్ధస్ఫటికమణిభూ భృత్ప్రతిభటం**
**సుధాసధ్రీచీభిర్ద్యుతిభిరవదాతత్రిభువనం**
**అనంతైస్త్రయ్యంతైరనువిహిత హేషాహలహలం**
**హతాశేషావద్యం హయవదనమీడేమహిమహః ॥2॥**

**సమాహారస్సామ్నాం ప్రతిపదమృచాం ధామ యజుషాం**
**లయః ప్రత్యూహానాం లహరివితతిర్బోధజలధేః**
**కథాదర్పక్షుభ్యత్కథకకులకోలాహలభవం**
**హరత్వంతర్ధ్వాంతం హయవదనహేషాహలహలః ॥3॥**

**ప్రాచీ సంధ్యా కాచిదంతర్నిశాయాః**
**ప్రజ్ఞాదృష్టే రంజనశ్రీరపూర్వా**
**వక్త్రీ వేదాన్ భాతు మే వాజివక్త్రా**
**వాగీశాఖ్యా వాసుదేవస్య మూర్తిః ॥4॥**

**విశుద్ధవిజ్ఞానఘనస్వరూపం**
**విజ్ఞానవిశ్రాణనబద్ధదీక్షం**
**దయానిధిం దేహభృతాం శరణ్యం**
**దేవం హయగ్రీవమహం ప్రపద్యే ॥5॥**

**అపౌరుషేయైరపి వాక్ప్రపంచైః**
**అద్యాపి తే భూతిమదృష్టపారాం**
**స్తువన్నహం ముగ్ధ ఇతి త్వయైవ**
**కారుణ్యతో నాథ కటాక్షణీయః ॥6॥**

దాక్షిణ్యరమ్యా గిరిశస్య మూర్తిః-
దేవీ సరోజాసనధర్మపత్నీ
వ్యాసాదయో?పి వ్యపదేశ్యవాచః
స్ఫురంతి సర్వే తవ శక్తిలేశైః ॥7॥

మందో?భవిష్యన్నియతం విరించః
వాచాం నిధేర్వాంఛితభాగధేయః
దైత్యాపనీతాన్ దయయైన భూయో?పి
అధ్యాపయిష్యో నిగమాన్నచేత్త్వమ్ ॥8॥

వితర్కడోలాం వ్యవధూయ సత్త్వే
బృహస్పతిం వర్తయసే యతస్త్వం
తేనైవ దేవ త్రిదేశేశ్వరాణా
అస్పృష్టడోలాయితమాధిరాజ్యమ్ ॥9॥

అగ్నౌ సమిద్ధార్చిషి సప్తతంతోః
ఆతస్థివాన్మంత్రమయం శరీరం
అఖండసారైర్హవిషాం ప్రదానైః
ఆప్యాయనం వ్యోమసదాం విధత్సే ॥10॥

యన్మూల మీదృక్ప్రతిభాతత్త్వం
యా మూలమామ్నాయమహాద్రుమాణాం
తత్త్వేన జానంతి విశుద్ధసత్త్వాః
త్వామక్షరామక్షరమాతృకాం త్వామ్ ॥11॥

అవ్యాకృతాద్వ్యాకృతవానసి త్వం
నామాని రూపాణి చ యాని పూర్వం
శంసంతి తేషాం చరమాం ప్రతిష్ఠాం
వాగీశ్వర త్వాం త్వదుపజ్ఞవాచః ॥12॥

ముగ్ధేందునిష్యందవిలోభనీయాం
మూర్తిం తవానందసుధాప్రసూతిం
విపశ్చితశ్చేతసి భావయంతే
వేలాముదారామివ దుగ్ధ సింధోః ॥13॥

మనోగతం పశ్యతి యస్సదా త్వాం
మనీషిణాం మానసరాజహంసం
స్వయంపురోభావవివాదభాజః
కింకుర్వతే తస్య గిరో యథార్హమ్ ॥14॥

అపి క్షణార్ధం కలయంతి యే త్వాం
ఆప్లావయంతం విశదైర్మయూఖైః
వాచాం ప్రవాహైరనివారితైస్తే
మందాకినీం మందయితుం క్షమంతే ॥15॥

స్వామిన్భవద్ధ్యానసుధాభిషేకాత్
వహంతి ధన్యాః పులకానుబంధం
అలక్షితే క్వాపి నిరూఢ మూలం
అంగ్వేష్వి వానందథుమంకురంతమ్ ॥16॥

స్వామిన్ప్రతీచా హృదయేన ధన్యాః
త్వద్ధ్యానచంద్రోదయవర్ధమానం
అమాంతమానందపయోధిమంతః
పయోభి రక్షాం పరివాహయంతి ॥17॥

స్వైరానుభావాస్ త్వదధీనభావాః
సమృద్ధవీర్యాస్త్వదనుగ్రహేణ
విపశ్చితోనాథ తరంతి మాయాం
వైహారికీం మోహనపింఛికాం తే ॥18॥

ప్రాఙ్నిర్మితానాం తపసాం విపాకాః
ప్రత్యగ్రనిశ్శ్రేయససంపదో మే
సమేధిషీరం స్తవ పాదపద్మే
సంకల్పచింతామణయః ప్రణామాః ॥19॥

విలుప్తమూర్ధన్యలిపిక్రమాణా
సురేంద్రచూడాపదలాలితానాం
త్వదంఘ్రి రాజీవరజఃకణానాం
భూయాన్ప్రసాదో మయి నాథ భూయాత్ ॥20॥

పరిస్ఫురన్నూపురచిత్రభాను --
ప్రకాశనిర్ధూతతమోనుషంగా
పదద్వయీం తే పరిచిన్మహే?తః
ప్రబోధరాజీవవిభాతసంధ్యామ్ ॥21॥

త్వత్కింకరాలంకరణోచితానాం
త్వయైవ కల్పాంతరపాలితానాం
మంజుప్రణాదం మణినూపురం తే
మంజూషికాం వేదగిరాం ప్రతీమః ॥22॥

సంచింతయామి ప్రతిభాదశాస్థాన్
సంధుక్షయంతం సమయప్రదీపాన్
విజ్ఞానకల్పద్రుమపల్లవాభం
వ్యాఖ్యానముద్రామధురం కరం తే ॥23॥

చిత్తే కరోమి స్ఫురితాక్షమాలం
సవ్యేతరం నాథ కరం త్వదీయం
జ్ఞానామృతోదంచనలంపటానాం
లీలాఘటీయంత్రమివా??శ్రితానామ్ ॥24॥

ప్రబోధసింధోరరుణైః ప్రకాశైః
ప్రవాళసంఘాతమివోద్వహంతం
విభావయే దేవ స పుస్తకం తే
వామం కరం దక్షిణమాశ్రితానామ్ ॥25॥

తమాం సిభిత్త్వావిశదైర్మయూఖైః
సంప్రీణయంతం విదుషశ్చకోరాన్
నిశామయే త్వాం నవపుండరీకే
శరద్ఘనేచంద్రమివ స్ఫురంతమ్ ॥26॥

దిశంతు మే దేవ సదా త్వదీయాః
దయాతరంగానుచరాః కటాక్షాః
శ్రోత్రేషు పుంసామమృతంక్షరంతీం
సరస్వతీం సంశ్రితకామధేనుమ్ ॥27॥

విశేషవిత్పారిషదేషు నాథ
విదగ్ధగోష్ఠీ సమరాంగణేషు
జిగీషతో మే కవితార్కికేంద్రాన్
జిహ్వాగ్రసింహాసనమభ్యుపేయాః ॥28॥

త్వాం చింతయన్ త్వన్మయతాం ప్రపన్నః
త్వాముద్గృణన్ శబ్దమయేన ధామ్నా
స్వామిన్సమాజేషు సమేధిషీయ
స్వచ్ఛందవాదాహవబద్ధశూరః ॥29॥

నానావిధానామగతిః కలానాం

ఈ వారం శ్రీ వారం
మనం ఏకాంతాన్ని ఇష్టపడలేకపోతే, ఏకాంతాన్ని ఇష్టపడే ఎంతో మంది ఏకాంతాన్ని బలవంతాన భంగం చేసినవాళ్ళమవుతాం.

న చాపి తీర్థేషు కృతావతారః
ధ్రువం తవా?నాథ పరిగ్రహాయాః
నవ నవం పాత్రమహం దయాయాః ॥30॥

అకంపనీయాన్యపనీతిభేదైః
అలంకృషీరన్ హృదయం మదీయం
శంకా కళంకా పగమోజ్జ్వలాని
తత్త్వాని సమ్యంచి తవ ప్రసాదాత్ ॥31॥

వ్యాఖ్యాముద్రాం కరసరసిజైః పుస్తకం శంఖచక్రే
బిభ్రద్భిన్న స్ఫటికరుచిరే పుండరీకే నిషణ్ణః।
అమ్లానశ్రీరమృతవిశదైరంశుభిః ప్లావయన్మాం
ఆవిర్భూయాదనఘమహిమామానసే వాగధీశః ॥32॥

వాగర్థసిద్ధిహేతోఃపఠత హయగ్రీవసంస్తుతిం భక్త్యా
కవితార్కికకేసరిణా వేంకటనాథేన విరచితామేతామ్ ॥33॥

# శ్రీకృష్ణ జన్మాష్టమి

(సెప్టెంబర్ 04 న శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా)

**శ్రీ**కృష్ణ జన్మాష్టమి (గోకులాష్టమి) పండుగను సెప్టెంబర్ 3 మరియు సెప్టెంబర్ 4 తేదీలలో జరుపుకుంటారు. హిందూ క్యాలెండర్ ప్రకారం శ్రీకృష్ణుని జన్మదినాన్ని ప్రతి సంవత్సరం శ్రావణ కృష్ణ పక్ష అష్టమి నాడు అత్యంత వైభవంగా జరుపుకుంటారు.

## 2026 జన్మాష్టమి వివరాలు :

**సెప్టెంబర్ 3 (గురువారం):** సాధారణంగా స్మార్త సంప్రదాయం (గృహస్థులు) పాటించే జన్మాష్టమి.

**నిషిత పూజ సమయం (అర్ధరాత్రి పూజ):** రాత్రి 11:39 నుండి అర్ధరాత్రి 12:25 వరకు.

**నక్షత్రం:** రోహిణి నక్షత్రం మరియు అష్టమి తిథి కలయికతో అర్ధరాత్రి పూజ అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు.

**దహీ హండీ (ఉట్టి):** మరుసటి రోజైన సెప్టెంబర్ 5, శనివారం నిర్వహిస్తారు.



**సెప్టెంబర్ 4 (శుక్రవారం):** వైష్ణవ సంప్రదాయం మరియు ఇస్కాన్ ఆలయాలలో జరిగే ప్రధాన వేడుకలు, అలాగే రోహిణి నక్షత్ర పూజకు ఈ తేదీని పరిగణిస్తారు. కృష్ణాష్టమి లేదా జన్మాష్టమి లేదా గోకులాష్టమి ఇలా పేరు ఏదైనా జగన్నాటక సూత్రధారి అయిన శ్రీకృష్ణ భగవానుడు అవతరించిన రోజు అంటే ఓ సంబరం. ఎక్కడ చూసినా కీర్తనలు, కోలాటాలు, ఉట్టి కొట్టడాలు, అలంకరణలు, ప్రసాదాలు ఇలా చెప్పుకుంటూ పోతే శ్రీకృష్ణాష్టమి వేడుక గురించి మాటలు చాలవు. హిందూ సంప్రదాయంలో ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి లేదా కృష్ణాష్టమి పండుగను వేడుకగా జరుపుకుంటారు. సాధారణంగా ఈ పండుగను శ్రావణ మాసం అష్టమి తిథి రోజున జరుపుకుంటారు. అయితే ఈ ఏడాది జన్మాష్టమి ఎప్పుడు వచ్చింది, విశిష్టత ఏంటో తెలుసుకుందాం..

ప్రతియేటా శ్రీకృష్ణుడి పుట్టినరోజు సందర్భంగా జన్మాష్టమి పండుగను జరుపుకుంటాం. సృష్టి స్థితి కారుడైన శ్రీకృష్ణుడి జన్మదినాన్ని కృష్ణాష్టమి లేదా శ్రీకృష్ణ జన్మాష్టమి లేదా గోకులషాష్టమి అని కూడా అంటారు. శ్రీకృష్ణుడు శ్రావణ బహుళ అష్టమి రోజున రోహిణి నక్షత్రంలో జన్మించాడు. విష్ణుమూర్తి 10 అవతారాల్లో 8వ అవతారంగా, ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడిగా జన్మించాడని పురాణోక్తి. ప్రతి సంవత్సంం శ్రావణమాసం కృష్ణపక్షంలోని అష్టమి తిథి, రోహిణి నక్షత్రంలో ఈ జన్మాష్టమి వేడుకలు నిర్వహిస్తారు. అయితే.. కొన్నిసార్లు అష్టమి తిథి మరియు రోహిణి నక్షత్రాల కలయిక ఒకేరోజు ఉండకపోవచ్చు. అలాంటి సందర్భాల్లో ఉదయం తిథిని ప్రామాణికంగా తీసుకుని శ్రీకష్ణ జన్మాష్టమి పండుగను జరుపుకోవచ్చని పండితులు చెబుతారు.

## ఉపవాస దీక్షలు

శ్రీకృష్ణాష్టమి రోజు భక్తులు ఇళ్లను అందంగా అలంకరిస్తారు. పగలంతా ఉపవాసం ఉండి ఆలయాలకు వెళతారు. ఇక సాయంకాలం శ్రీకృష్ణుని పూజ చేస్తారు. శ్రావణమాసంలో లభించే పండ్లు, శొంఠి, బెల్లం కలిపిన వెన్న, మీగడ, మీగడ వంటి రుచికరమైన పదార్థాలు, వంటకాలు స్వామివారికి నైవేద్యంగా పెడతారు. శ్రీకృష్ణుడి విగ్రహాన్ని అందంగా అలంకరించి, ఊయలలో పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, శ్రావ్యమైన కీర్తనలు పాడతారు. పురవీధుల్లో ఉట్లు కట్టి పోటీపడి కొడతారు. అందుకే ఈ కృష్ణాష్టమి పండుగని ఉట్ల పండుగ అని కూడా పిలుస్తారు. అయితే.. ఈ శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధుర- బృందావనంలో ఘనంగా జరుగుతాయి. ఇక్కడ కృష్ణుడు జన్మించాడని, బాల్యాన్ని ఎక్కువగా ఇక్కడే గడిపాడని ప్రశస్తి.

## బాల గోపాలుడి పూజ చేస్తే..

ఈ కృష్ణాష్టమి రోజు శ్రీకృష్ణుడి బాల రూపాన్ని పూజించడం ద్వారా కష్టనష్టాలు, దుఃఖం, దోషం, దారిద్ర్యం తొలగిపోతాయని ప్రగాఢమైన విశ్వాసం భక్తుల్లో ఉంది. అలాగే.. సంతానం లేని దంపతులకు శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ చాలా విశేషమైనది. సంతానం లేనివారు ఈ జన్మాష్టమి రోజు ఉపవాసం ఉండి బాల గోపాలుడిని పూజించాలని చెబుతుంటారు. అలా చేయడం వల్ల కృష్ణుడి దయతో సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. ఈరోజున భక్తజనం భజనలు, కీర్తనలు చేస్తూ శ్రీకృష్ణుడిని పూజిస్తారు, ఆరాధిస్తారు.

## శ్రీకృష్ణ పూజా మంత్రాలు

శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున శ్రీకృష్ణుడిని పూజించడానికి ఓం నమో భగవతే వాసుదేవాయ నమః లేదా ఓం కృష్ణాయ వాసుదేవాయ గోవిందాయ నమో నమః మంత్రాలను ఉపయోగించొచ్చు.




# అజ ఏకాదశి

( సెప్టెంబర్ 07 న అజ ఏకాదశి సందర్భంగా )

ఏకాదశి అనేది హిందూ సంప్రదాయంలో చాలా ముఖ్యమైన పండుగ, దీనిని ప్రతి నెల కృష్ణ పక్ష దశమి తిథి మరియు శుక్ల పక్షం మరుసటి రోజు జరుపుకుంటారు. భాద్రపద మాసం కృష్ణ పక్ష ఏకాదశి రోజున వచ్చే ఏకాదశిని అజ ఏకాదశి అని పిలుస్తారు. ఈ రోజున, ప్రపంచ రక్షకుడైన విష్ణువును పూజించే నమ్మకం ఉంది.

**ఏకాదశి తిథి ప్రారంభం: సెప్టెంబర్ 06 సాయంత్రం 07:29**
**ఏకాదశి తిథి ముగింపు: సెప్టెంబర్ 07 సాయంత్రం 05:04**
**ఉపవాస దీక్ష విరమణ (పారణ) సమయం: సెప్టెంబర్ 08, ఉదయం 06:00 నుండి 08:30.**

అజ ఏకాదశి నాడు విష్ణువును పూజించడం ద్వారా మరియు పేద మరియు దుఃఖంలో ఉన్న ప్రజలకు దానం చేయడం ద్వారా, జీవితంలో ఆనందం, శ్రేయస్సు మరియు సంపద యొక్క ఆశీర్వాదాలు లభిస్తాయని చెబుతారు. ఏకాదశి నాడు ఉపవాసం ఉండటం ద్వారా, ఒక వ్యక్తి అన్ని పాపాల నుండి విముక్తి పొందుతాడని కూడా నమ్మకాలు ఉన్నాయి.

## అజ ఏకాదశి యొక్క ప్రాముఖ్యత

సనాతన సంప్రదాయంలో అజ ఏకాదశి ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఈ ఏకాదశి నాడు ఉపవాసం ఉండి దానం చేసే వ్యక్తి అన్ని ప్రాపంచిక సుఖాలను అనుభవించిన తర్వాత విష్ణులోకానికి వెళ్తాడని ఒక మత విశ్వాసం ఉంది. భాద్రపద కృష్ణ పక్షంలో వచ్చే ఈ ఏకాదశి అన్ని పాపాలను నాశనం చేస్తుందని మరియు అశ్వమేధ యాగంతో సమానమైన ఫలితాలను ఇస్తుందని భావిస్తారు. ఈ రోజున విష్ణువును సరైన ఆచారాలతో పూజించాలి. ఈ ఏకాదశి గురించి చెబుతూ, శ్రీకృష్ణుడు యుధిష్ఠిరుడికి ఇలా చెప్పాడు, "అజ ఏకాదశి నాడు ఉపవాసం ఉండి, సరైన ఆచారాలతో పూజించడం ద్వారా, ఒక వ్యక్తి తన పాపాలన్నింటినీ వదిలించుకుని మోక్షాన్ని పొందవచ్చు." కాబట్టి, ఈ రోజు ఉపవాసం ఉండి, నారాయణుడిని పూర్తి హృదయంతో పూజించడం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది.

## దానం యొక్క ప్రాముఖ్యత

హిందూ గ్రంథాలలో దానం చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. సనాతన సంస్కృతిని నమ్మే ప్రజలు శతాబ్దాలుగా దానం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటున్నారు. ప్రజలు మనశ్శాంతి, కోరికలు నెరవేరడం, పుణ్యం పొందడం, గ్రహ దోషాల ప్రభావాల నుండి విముక్తి మరియు దేవుని ఆశీర్వాదం పొందడానికి దానం చేస్తారు. హిందూ మతంలో దానం యొక్క ప్రాముఖ్యత కూడా ఎక్కువ ఎందుకంటే దానం యొక్క ప్రయోజనాలు జీవించి ఉన్నప్పుడు మాత్రమే కాకుండా మరణం తర్వాత కూడా లభిస్తాయని చెప్పబడింది. కానీ దానం సరైన సమయంలో, సరైన మార్గంలో మరియు నిజమైన హృదయంతో అర్హత కలిగిన వ్యక్తికి ఇచ్చినప్పుడే మీరు దానం యొక్క పుణ్య ఫలాన్ని పొందుతారు.

**దానం యొక్క ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, శ్రీమద్ భగవద్గీతలో చెప్పబడింది**

**దాతవ్యమితి యద్దానం దీయతే'అనుపాకారిణే.**
**దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్వికం స్మృతం.**

ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా, సరైన సమయంలో మరియు ప్రదేశంలో మరియు ఆధ్యాత్మిక పనిలో నిమగ్నమైన అర్హత కలిగిన వ్యక్తికి విధిగా ఇచ్చే దానం సాత్వికంగా పరిగణించబడుతుంది.

## అజ ఏకాదశి నాడు ఈ వస్తువులను దానం చేయండి

ఇతర పండుగల మాదిరిగానే, అజ ఏకాదశి నాడు దానం కూడా చాలా ముఖ్యమైనదని భావిస్తారు. ఈ పవిత్రమైన రోజున ధాన్యాలు మరియు ఆహారాన్ని దానం చేయడం ఉత్తమమని చెబుతారు. కాబట్టి, ఏకాదశి శుభ సందర్భంగా, నారాయణ సేవా సంస్థాన్ యొక్క పేద, అణగారిన మరియు వికలాంగులైన పిల్లలకు ఆహారాన్ని దానం చేసే ప్రాజెక్టుకు మద్దతు ఇవ్వడం ద్వారా పుణ్యంలో భాగం అవ్వండి.

## కోరికలు తీర్చే శ్రీ కృష్ణ మంత్రం

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణునికి సంబంధించిన వివిధ మంత్రాలు మీకోసం ఇక్కడ ఇస్తున్నాం. ఈ మంత్రాలను జపిస్తే సుఖ-శాంతులతోపాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పురాణాలలో చెప్పబడి ఉంది.

### శ్రీకృష్ణ భగవానుని మూల మంత్రం :

**" కృం కృష్ణాయ నమః "**

ఇది శ్రీకృష్ణుని మూల మంత్రం. ఎవరైతే తమ జీవితాన్ని సుఖ-శాంతులతో గడపాలనుకుంటున్నారో అలాంటివారు ప్రాతఃకాలాన్నే నిద్రలేచి స్నానపానాదులు కావించి ఈ మంత్రాన్ని 108 సార్లు జపించాలి. ఇలా ప్రతి రోజూ చేస్తుంటే మనిషి అన్ని రకాల బాధలు, కష్టాలనుంచి విముక్తుడౌతాడని పురాణాలు చెపుతున్నాయి.

**" శ్రీం నమః శ్రీ కృష్ణాయ పరిపూర్ణతమాయ స్వాహా "**

ఈ మంత్రాన్ని సప్తదశాక్షర మహామంత్రం అని అంటారు. ఈ మంత్రాన్ని ఐదు లక్షల సార్లు జపిస్తే ఈ మంత్రం సిద్ధిస్తుంది. జపం చేస్తూ హోమం నిర్వహించాలి. ఇలాంటి సమయంలో దశాంశ అభిషేకం, తర్పణం చేయాలని పురాణాలు సూచిస్తున్నాయి. ఎవరికైతే ఈ మంత్రం సిద్ధిస్తుందో వారికి సర్వం లభిస్తుందంటున్నాయి పురాణాలు.

**" గోవల్లభాయ స్వాహా "**

ఈ మంత్రాన్ని సప్తాక్షరాల మంత్రం అని అంటారు. ఈ మంత్రాన్ని జపించే సాధకులకు అన్నిరకాల సిద్ధులు ప్రాప్తిస్తాయి.

**" గోకులనాథాయ నమః "**

అష్టాక్షర శ్రీ కృష్ణ మంత్రాన్ని ఎవరైతే జపిస్తారో అతని కోరికలన్నీ ఫలిస్తాయి.

**" క్లీం గ్లౌం క్లీం శ్యామలాంగాయ నమః "**

ఈ దశాక్షర శ్రీ కృష్ణ మంత్రాన్ని జపిస్తే అన్ని కోరికలు నెరవేరి అన్నిరకాల సిద్ధులు సిద్ధిస్తాయి.

**" నమో భగవతే శ్రీ గోవిందాయ "**

దీనిని ద్వాదశాక్షర శ్రీ కృష్ణ మంత్రం అని అంటారు. ఈ మంత్రాన్ని ఎవరైతే జపిస్తారో వారికి ఇష్టకామ్యార్థి సిద్ధిస్తుంది.

**" ఐం క్లీం కృష్ణాయ హ్రీం గోవిందాయ శ్రీం గోపీజనవల్లభాయ స్వాహా "**

ఈ మంత్రాన్ని ఎవరైతే జపిస్తారో వారికి వాగీశత్వం ప్రాప్తిస్తుంది.

**"శ్రీం హ్రీం క్లీం శ్రీ కృష్ణాయ గోవిందాయ గోపీజన వల్లభాయ శ్రీం శ్రీం శ్రీ "**

ఈ మంత్రాన్ని ఎవరైతే జపిస్తారో వారి బాధలు తొలగి శుఖ సంతోషాలతో జీవితాన్ని

గడుపుతారు.

**"నమో భగవతే నందపుత్రాయ ఆనందవపుషే గోపీజనవల్లభాయ స్వాహా "**

ఈ మంత్రాన్ని ఎవరైతే జపిస్తారో వారికి, వారు కోరుకున్న వస్తువులు లభిస్తాయి.

**" లీలాదండ గోపీజనసంసక్తదోర్దండ బాలరూప మేఘశ్యామ భగవన్ విష్ణో స్వాహా "**

ఈ మంత్రాన్ని ఎవరైతే ఒక లక్షసార్లు జపిస్తూ నెయ్యి, చక్కెర మరియు తేనెలో నువ్వులు అక్షతలు కలిపి హోమం చేస్తుంటారో వారికి స్థిరమైన లక్ష్మి సిద్ధిస్తుంది.

**" నందపుత్రాయ శ్యామలాంగాయ బాలవపుషే కృష్ణాయ గోవిందాయ గోపీజనవల్లభాయ స్వాహా "**

ఎవరైతే ఈ మంత్రాన్ని జపిస్తూ పాలు, చక్కెరతో చేసిన పాయసం ద్వారా హోమం చేస్తారో వారి మనోభీష్టాలు నెరవేరుతాయి.

**" కృష్ణ కృష్ణ మహాకృష్ణ సర్వజ్ఞ త్వం ప్రసీద మే. రమారమణ విద్యేశ విద్యామాశు ప్రయచ్ఛ మే "**

ఈ మంత్రాన్ని జపిస్తే అన్ని రకాల విద్యలు నిస్సందేహంగా ప్రాప్తిస్తాయంటున్నారు పండితులు.

## శ్రావణమాసంలోని శుక్లపక్షంలో గల పదిహేను రోజులు ఎంతో విశేషమైన పుణ్యప్రదమైనవి.



శ్రావణ మాసంలోని మూడు వారాలు అత్యంత పుణ్య ప్రదమైనవి. మంగళ, శుక్ర, శనివారాలు ఈ మాసంలో అత్యంత ప్రధానమైనవి, మహత్తును కలిగినవి. శ్రావణ మసంలోని మంగళవారాలు శ్రీగౌరీ పూజకు, శుక్ర వారాలు శ్రీలక్ష్మీ పూజకు, శని వారాలు శ్రీమహా విష్ణువు పూజకు ముఖ్యమైన దినాలు. వీటికి తోడు శ్రావణ మాసంలోని శుక్ల పక్షంలోగల పదిహేను రోజులు ఎంతో విశేషమైన రోజులనీ, ఒక్కోరోజు ఒక్కో దేవుని పూజ చేయాలని శాస్త్ర వచనం.

**పాడ్యమి - బ్రహ్మదేవుడు**
**విదియ - శ్రీయఃపతి**
**తదియ - పార్వతీదేవి**
**చవితి - వినాయకుడు**
**పంచమి - శశి**
**షష్టి - నాగదేవతలు**
**సప్తమి - సూర్యుడు**
**అష్టమి - దుర్గాదేవి**
**నవమి - మాతృదేవతలు**
**దశమి - ధర్మరాజు**
**ఏకాదశి - మహర్షులు**
**ద్వాదశి - శ్రీమహావిష్ణువు**
**త్రయోదశి - అనంగుడు**
**చతుర్దశి - పరమశివుడు**
**పూర్ణిమ - పితృదేవతలు**



( గత మాసం తరువాయి )

## అధ్యాయం-2

# శ్రీ గురు చరిత్ర

కలి పురుషుడు చెప్పిన మాటలు విన్న బ్రహ్మదేవుడు అతనికి ఈవిధంగా ఉపదేశం చేశారు, “కలియుగంలో నరులకి ఆయుష్షు తక్కువ. పూర్వయుగాలలో మనుష్యులకు ఆయుర్దాయం ఎక్కువ. అందువల్ల వారు ఏళ్ళతరబడి కూర్చుని తపస్సు, పూజలు, పునస్కారాలు చేయడానికి తగినంత అవకాశం ఉండేది. వారు ఎంతోకాలంపాటు భూమిపై కష్టాలనుభవించవలసి వచ్చేది. ఆ తరువాత మాత్రమే వారికి మోక్షం లభించేది. కానీ ఇప్పుడు కలియుగం రాబోతోంది. అందరూ అల్పాయుష్కులే కావడం వలన శీఘ్రమే ఫలితాన్నిచ్చే పూజలనూ జపతపాలనూ కోరుకుంటారు. అడ్డదారుల్లో అయినాసరే వీలైనంత త్వరలో పరమపదాన్ని చేరాలని ఆత్రపడుతూంటారు. బ్రహ్మజ్ఞానులైనవారు మాత్రం పుణ్యకార్యాలను ఆచరిస్తారు. అటువంటివారికి నీవు సహకరించవలసి వస్తుంది” బ్రహ్మదేవుని మాటలు వినగానే కలిపురుషుడు అసహనంతో ఇలా అన్నాడు. “మీరు చెప్పిన ప్రజలు నాకు శత్రువులు, అలాంటి వైరుల మధ్య నేను ఎలా సంచరించి నా రాజ్యాన్ని ఎలా పాలించగలను? పుణ్యాత్ములనే మాట చెవిన పడితే చాలు నా శరీరం కంపిస్తుంది. సమస్త భూమండలంలోనూ భరత ఖండంలో ప్రజలు ఎక్కువ పుణ్యాత్ములు నేను అక్కడికి వెళ్ళగానే వారు నన్ను తరిమివేస్తారు. ముందే నాకు సజ్జనులంటే ఒకపక్క మంట మరొకపక్క భయం అటువంటివారి మధ్య నా పాలన ఎలా సాధ్యపడుతుంది?” కలిమాటలు వినగానే బ్రహ్మదేవుని ముఖంలో చిరునవ్వు చేరింది. అయినా నవ్వుని అదుపుచేసుకుంటూ, “కాలాత్ముడిని కూడా నీతో తీసుకువెళ్ళు. ఈ కాలత్ముడు ధర్మబుద్ధిగలవారిలో ప్రవేశించి అధర్మాన్ని ప్రేరేపిస్తాడు. పుణ్యాత్ములలో చేరి వారితో పాపపు పనులు చేయిస్తాడు. ఇతడిని మించిన కార్య సాధకుడు లేడు” అని చెప్పాడు. అప్పుడు కలిపురుషుడు, “ఎవరెవరు నాకు శత్రువులో చెబుతాను వినండి. హరి, హర, బ్రహ్మలను ధ్యానం చేసేవారు, ధర్మపరాయణులు, గంగాతీరంలో నివసించేవారు, వారణాసిలో ఉండేవారు, తీర్థయాత్రలు చేసేవారు, పురాణ పఠనం శ్రవణం చేసేవారు. దాన ధర్మాలు చేసేవారు. శాంత చిత్తులు నాకు ఎంతమాత్రమూ నచ్చరు. శ్రద్ధాభక్తులతో పుణ్యకార్యాలను ఆచరించేవారిని చూస్తే కంపరం ముక్కుసూటిగా జీవించేవారంటే నాకు చాలా కోపం. భార్యాభర్తల్ని మాత్రమే ప్రేమించేవారు నాకు అత్యంత ప్రీతిపాత్రులు వేదాలనూ శాస్త్రాలనూ దూషించేవారు, హరి-హరుల్ని వేరువేరుగా చూసి పరస్పరం దుమ్మెత్తి పోసుకునేవాళ్ళు, శివ-విష్ణుదూషకులు, నాకు బాగా నచ్చుతారు. కానీ జితేంద్రియులై సదా హరిహరుల్ని భజించేవారు, రాగ- ద్వేషాలను జయించినవారు నాకు ఎంతమాత్రం నచ్చరు. వారిని చూస్తే నాకెందుకో ఒళ్ళు మండుతూ ఉంటుంది” అన్నాడు.

ఆ మాటలు వినగానే బ్రహ్మదేవుడు, “ఓరీ కలీ, నీ కాలంలో అందరూ నీకు నచ్చినట్లే ప్రవర్తిస్తారు. వారిమీద నీ ప్రతాపం చూపించి వారిని మరింతగా భ్రష్టుపట్టించవచ్చు. కానీ ఎప్పుడైనా ఎక్కడైనా ఒకరిద్దరు పుణ్యపురుషులు కనిపిస్తే వారిని మాత్రం హింసించకుండా సహకరించు” అని తెలియజేశాడు. అప్పుడు కలిపురుషుడు, “ఓ బ్రహ్మదేవా, నా స్వభావమే దుష్టమైనది. కనుక దుర్మార్గులనేగానీ సన్మార్గులని ఏం చేయగలను?” అని అడిగాడు. బ్రహ్మదేవుడు, ‘‘మంచితనం కలిగియుండి మంచిగా ప్రవర్తించేవారందరూ నీకు శత్రువులు, పాపిష్టులందరూ నీకు మిత్రులు, అందువలన పాప- పుణ్యాల విరోధం తప్పదు. అతి పుణ్యవంతులు నిన్ను గెలుస్తారన్నది నిజమే. కానీ ప్రజల్లో అతి పుణ్యవంతులు చాలా అరుదు. ఎక్కడైనా ఒకరో ఇద్దరో నీ విజృంభణని సవాలు చెయ్యగలిగిన వివేకవంతులుండవచ్చు. వారు నీ పరీక్షలన్నింటినీ తట్టుకుని నిలబడవచ్చు. వారు తప్ప మిగిలినవారందరూ ఏదో ఒక సమయంలో నీకు వశం కాక తప్పదు. ఎవరైతే నీ వల్ల ఎదురయ్యే కష్టనష్టాలు భరించలేక బాధలు పడతారో వారంతా నీకు లొంగిపోతారు.

కనుక నీ కలియుగంలో నీ మాట విని, నువ్వు, చెప్పినట్లు చేసేవారెవ్వరికీ మోక్షం సిద్ధించే అవకాశం ఉండదు” అని చెప్పగానే కలికి కొంచెం ధైర్యం వచ్చింది. ఆ ధైర్యానికి తోడుగా మరొక అనుమానం కూడా వచ్చింది. దాన్ని నివృత్తి చేసుకోవడానికై అడిగాడు, “ప్రభూ, సాధుజనుల అంతరంగం ఎలా ఉంటుందో కాస్త వివరిస్తారా?”

( సశేషం )

# నోములు వ్రతాలు

## శ్రావణ మాసంలో మంగళ గౌరీ పూజ చేస్తున్నారా? మరి వ్రత కథ గురించి తెలుసా?




### పునః సంకల్పం

పూర్వోక్త ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ మమ యావజ్జీవ సౌమాంగళ్య సిద్ధ్యర్థం పుత్రపౌత్రసంపత్సౌభాగ్య సిద్ధ్యర్థం మమ వివాహ ప్రథమ వర్షాది పంచమవర్ష
పర్యంతం శ్రీ మంగళగౌరీ దేవతాముద్దిశ్య శ్రీ మంగళగౌరీ దేవతా ప్రీత్యర్థం సంభవద్భిః ద్రవ్యైః సంభవతా నియమేన ధ్యానావాహనాది షోడశోపచార పూజనేన శ్రీ మంగళగౌరీ వ్రతం కరిష్యే।

### ప్రాణప్రతిష్ఠ

ఓం అసునీతే పునరస్మాసు చక్షుః
పునః ప్రాణమిహ నో ధేహి భోగమ్ ।
జ్యోక్పశ్యేమ సూర్యముచ్చరన్త
మనుమతే మృడయా నః స్వస్తి ॥
అమృతం వై ప్రాణా అమృతమాపః
ప్రాణానేవ యథాస్థానముపహ్వయతే ॥
అస్మిన్ బింబే శ్రీమంగళగౌరీ దేవతాం
ఆవాహయామిస్థాపయామిపూజయామి ।
స్థిరో భవ వరదో భవ సుప్రసన్నో భవ ।
శ్రీమంగళగౌరీదేవతా ప్రాణప్రతిష్ఠాపన ముహూర్తః
సుముహూర్తోఽస్తు ।

### ధ్యానం

సకుంకుమ విలేపనామళికచుంబికస్తూరికాం
సమందహసితేక్షణాం సశరచాపపాశాంకుశామ్ ।
అశేషజనమోహినీమరుణమాల్య భూషాంబరాం
జపాకుసుమభాసురాం జపవిధౌ స్మరేదంబికామ్ ॥

దేవీం షోడశవర్షీయాం శశ్వత్సుస్థిరయౌవనాం
బింబోష్ఠీం సుదతీం శుద్ధాం శరత్పద్మనిభాననామ్ ।
శ్వేతచంపకవర్ణాభాం సునీలోత్పలలోచనాం
జగద్ధాత్రీం చ దాత్రీం చ సర్వేభ్యః సర్వసంపదాం
సంసారసాగరే ఘోరే జ్యోతిరూపాం సదా భజే ॥
ఓంహ్రీంశ్రీంమంగళగౌరీదేవతాయైనమః ధ్యాయామి ।

### ఆసనం

కల్లోలోల్లసితామృతాబ్ధిలహరీమధ్యే విరాజన్మణి-
-ద్వీపే కల్పకవాటికాపరివృతే కాదంబవాట్యుజ్జ్వలే ।
రత్నస్తంభసహస్రనిర్మితసభామధ్యే విమానోత్తమే
చింతారత్నవినిర్మితం జనని తే సింహాసనం భావయే ॥
ఓంహ్రీంశ్రీంమంగళగౌరీదేవతాయైనమః నవరత్నఖచిత సింహాసనం సమర్పయామి ।

### ఆవాహనం

ఏణాంకానలభానుమండలలసచ్ఛ్రీచక్రమధ్యేస్థితాం
బాలార్కద్యుతిభాసురాం కరతలైః పాశాంకుశౌ బిభ్రతీమ్ ।
చాపం బాణమపి ప్రసన్నవదనాం కౌసుంభవస్త్రాన్వితాం
తాం త్వాం చంద్రకళావతంసమకుటాం చారుస్మితాం భావయే ॥
ఆగచ్ఛ సర్వదేవేశీ సర్వకార్యార్థసిద్ధయే ।
సర్వసిద్ధిప్రదే దేవీ సర్వపాపప్రణాశినీ ॥
ఓంహ్రీంశ్రీంమంగళగౌరీదేవతాయైనమః ఆవాహనం సమర్పయామి ।
ఈశానాదిపదం శివైకఫలదం రత్నాసనం తే శుభం
పాద్యం కుంకుమచందనాదిభరితైరర్ఘ్యం సరత్నాక్షతైః ।
శుద్ధైరాచమనీయకం తవ జలైర్భక్త్యా మయా కల్పితం



కారుణ్యామృతవారిధే తదఖిలం సంతుష్టయే కల్పతామ్ ॥

## పాద్యం

గంగాది సలిలైర్యుక్తం సుగంధేన సువాసితం ।
పాద్యం గృహాణ సుశ్రోణి రుద్రపత్ని నమో?స్తు తే ॥
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీదేవతాయైనమః పాదయోః పాద్యం సమర్పయామి ॥

## అర్ఘ్యం

భాగీరథ్యాది సలిలం నానాతీర్థసమన్వితం ।
కర్పూరగంధసంయుక్తం అర్ఘ్యం తుభ్యం దదామ్యహమ్ ॥
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీదేవతాయైనమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి ॥

## ఆచమనీయం

రత్నపాత్రే స్థితం తోయం సర్వతీర్థసమన్వితం ।
ఆచమ్య తాం మహాదేవి రుద్రకాంతే నమో?స్తు తే ॥
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీదేవతాయైనమఃముఖే ఆచమనీయం సమర్పయామి ॥

## మధుపర్కం

స్వర్ణపాత్రే సమానీతం దధిఖండ మధుప్లుతం ।
మధుపర్కం గృహాణేదం మయా దత్తం సురేశ్వరీ ॥
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీదేవతాయైనమః మధుపర్కం సమర్పయామి ॥

## పంచామృత స్నానం

క్షీరం దధ్యాజ్య మధురా శర్కరా ఫలసంయుతం ।
స్నానం స్వీకురు దేవేశి సర్గస్థిత్యంతరూపిణీ ।
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీదేవతాయైనమః పంచామృతస్నానం సమర్పయామి ॥

## శుద్ధోదక స్నానం

లక్ష్మ్యై యోగిజనస్య రక్షితజగజ్జాలే విశాలేక్షణే
ప్రాలేయాంబుపటీరకుంకుమలసత్కర్పూరమిశ్రోదకైః ।
గోక్షీరైరపి నారికేలసలిలైః శుద్ధోదకైర్మంత్రితైః
స్నానం దేవి ధియా మయైతదఖిలం సంతుష్టయే కల్పతామ్ ॥
గంగాదిసలిలైః పుణ్యైః ఆనీతైః స్వర్ణపాత్రకైః ।
స్నానార్థం తే మయా దత్తం సర్వాభరణభూషితే ॥
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీదేవతాయైనమః శుద్ధోదకేన స్నపయామి ॥

## వస్త్రం

హ్రీంకారాంకితమంత్రలక్షితతనో హేమాచలాత్సంచితైః
రత్నైరుజ్జ్వలముత్తరీయసహితం కౌసుంభవర్ణాంశుకమ్ ।
ముక్తాసంతతియజ్ఞసూత్రమమలం సౌవర్ణతంతూద్భవం
దత్తం దేవి ధియా మయైతదఖిలం సంతుష్టయే కల్పతామ్ ॥
సర్వదే సర్వదా గౌరి సర్వాభరణభూషితే
పీతాంబరద్వయమిదం గృహాణ పరమేశ్వరీ ।
గ్రైవేయహారకేయూర కటకాద్యైః విభూషితం
ధార్యం స్వర్ణమయం శుభ్రం ఉత్తరీయం చ పార్వతీ ॥
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీదేవతాయైనమఃకంచుక సహిత కౌసుంభ వస్త్రయుగ్మం సమర్పయామి ॥

## యజ్ఞోపవీతం

ఓం|హ్రీం|శ్రీంమంగళగౌరీదేవతాయైనమః స్వర్ణ యజ్ఞోపవీతం సమర్పయామి ।

## ఆభరణం

హంసైరప్యతిలోభనీయగమనే హారావలీముజ్జ్వలాం
హిందోలద్యుతిహీరపూరితతరే హేమాంగదే కంకణే ।
మంజీరౌ మణికుండలే మకుటమప్యర్ధేందుచూడామణిం
నాసామౌక్తికమంగులీయకటకౌ కాంచీమపి స్వీకురు ॥
ఓం|హ్రీం|శ్రీంమంగళగౌరీదేవతాయైనమఃనవరత్నమయ ఆభరణాని సమర్పయామి ॥

## గంధం

సర్వాంగే ఘనసారకుంకుమఘనశ్రీగంధపంకాంకితం
కస్తూరీతిలకం చ ఫాలఫలకే గోరోచనాపత్రకమ్ ।
గండాదర్శనమండలే నయనయోర్దివ్యాంజనం తే?శ్రితం
కంఠాబ్జే మృగనాభిపంకమమలం త్వత్ప్రీతయే కల్పతామ్ ॥
గంధం మనోహరం దివ్యం ఘనసారసమన్వితం ।
తుభ్యం భవాని దాస్యామి చోత్తమం చానులేపనం ॥
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీ దేవతాయై నమః దివ్య శ్రీ చందనం సమర్పయామి ॥

## అక్షతాన్

అక్షతాన్ శుభవర్ణాభాన్ హరిద్రాద్యైస్సుసంయుతాన్ ।
కాత్యాయని గృహాణ త్వం సర్వదేవనమస్కృతే ॥
ఓం|హ్రీం|శ్రీంమంగళగౌరీదేవతాయైనమః అక్షతాన్ సమర్పయామి ।

## పుష్పమాలికా

కల్హారోత్పలమల్లికామరువకైః సౌవర్ణపంకేరుహైః
జాతీచంపకమాలతీవకులకైః మందారకుందాదిభిః ।
కేతక్యా కరవీరకైర్బహువిధైః క్లుప్తాః స్రజో మాలికాః
సంకల్పేన సమర్పయామి వరదే సంతుష్టయే గృహ్యతామ్ ॥
ఓం|హ్రీం|శ్రీంమంగళగౌరీదేవతాయైనమః పుష్పమాలికా సమర్పయామి ।

చంపకాశోక కల్హార కుముదోత్పల జాతిభిః ।
కరవీరాది కుసుమైః పూజయామి సురేశ్వరీ ॥
ఓం|హ్రీం|శ్రీంమంగళగౌరీదేవతాయైనమః నానావిధ పరిమళ పత్రైః పుష్పైశ్చ పూజయామి ॥

## అథ అంగపూజా

ఉమాయై నమః  పాదౌ పూజయామి ।
గౌర్యై నమః  జంఘే పూజయామి ।
పార్వత్యై నమః -- జానునీ పూజయామి ।
జగన్మాత్రే నమః -- ఊరూ పూజయామి ।
జగత్ప్రతిష్ఠాయై నమః -- కటిం పూజయామి ।
మూలప్రకృత్యై నమః -- నాభిం పూజయామి ।
అంబికాయై నమః -- ఉదరం పూజయామి ।
అన్నపూర్ణాయై నమః -- స్తనౌ పూజయామి ।



మహాబలాయై నమః -- బాహూన్ పూజయామి ।
వరప్రదాయై నమః -- హస్తాన్ పూజయామి ।
కంబుకంఠ్యై నమః -- కంఠం పూజయామి ।
బ్రహ్మవిద్యాయై నమః -- జిహ్వాం పూజయామి ।
శాంకర్యై నమః -- ముఖం పూజయామి ।
శివాయై నమః -- నేత్రే పూజయామి ।
రుద్రాణ్యై నమః -- కర్ణౌ పూజయామి ।
సర్వమంగళాయై నమః -- లలాటం పూజయామి ।
సర్వేశ్వర్యై నమః -- శిరః పూజయామి ।
మంగళగౌర్యై నమః -- సర్వాణ్యంగాని పూజయామి ।
అష్టోత్తరశతనామావళీ
మంగళగౌరీ దేవతాయైనమః అష్టోత్తరశతనామ పూజాం సమర్పయామి

## ధూపం

హంతారం మదనస్య నందయసి యైరంగైరనంగోజ్జ్వలై-
-ర్యైర్భృంగావలినీలకుంతలభరైర్బధ్నాసి తస్యాశయమ్ ।
తానీమాని తవాంబ కోమలతరాణ్యామోదలీలాగృహా-
-ణ్యామోదాయ దశాంగగుగ్గులుఘృతైర్ధూపైరహం ధూపయే ॥
ఓంహ్రీంశ్రీంమంగళగౌరీదేవతాయైనమః ధూపమాఘ్రాపయామి ।

## దీపం

లక్ష్మీముజ్జ్వలయామి రత్ననివహోద్భాస్వత్తరే మందిరే
మాలారూపవిలంబితైర్మణిమయస్తంభేషు సంభావితైః । శిరత్నరి
చిత్రైర్హాటకపుత్రికాకరధృతైర్గవ్యైర్ఘృతైర్వర్ధితై-
-ర్దివ్యైర్దీపగణైర్ధియా గిరిసుతే సంతుష్టయే కల్పతామ్ ॥
ఓంహ్రీంశ్రీంమంగళగౌరీదేవతాయైనమః దీపం దర్శయామి ॥
ధూపదీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి ।

## నైవేద్యం

హ్రీంకారేశ్వరి తప్తహాటకకృతైః స్థాలీసహస్రైర్భృతం
దివ్యాన్నం ఘృతసూపశాకభరితం చిత్రాన్నభేదం తథా ।
దుగ్ధాన్నం మధుశర్కరాదధియుతం మాణిక్యపాత్రే స్థితం
మాషాపూపసహస్రమంబ సఫలం నైవేద్యమావేదయే ॥
ఓంభూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యమ్ భర్గోదేవస్యధీమహి
ధియోయోనః ప్రచోదయాత్ ॥ సత్యంత్వాఋతేన పరిషించామి
అమృతమస్తు అమృతోపస్తరణమసి ఓంప్రాణాయ స్వాహా
ఓంఅపానాయ స్వాహా ఓంవ్యానాయ స్వాహా ఓంఉదానాయ
స్వాహా ఓంసమానాయ స్వాహా మధ్యేమధ్యే పానీయం
సమర్పయామి అమృతాపిధానమసి ఉత్తరాపోశనం
సమర్పయామి హస్తౌప్రక్షాళయామి పాదౌప్రక్షాళయామి శు
ద్ధాచమనీయం సమర్పయామి ....
ఓంహ్రీంశ్రీంమంగళగౌరీదేవతాయైనమః మహానైవేద్యం సమర్పయామి

## తాంబూలం

సచ్ఛాయైర్వరకేతకీదలరుచా తాంబూలవల్లీదలైః
పూగైర్భూరిగుణైః సుగంధిమధురైః కర్పూరఖండోజ్జ్వలైః ।
ముక్తాచూర్ణవిరాజితైర్బహువిధైర్వక్త్రాంబుజామోదనైః
పూర్ణా రత్నకలాచికా తవ ముదే న్యస్తా పురస్తాదుమే ॥
పూగీఫలైస్స కర్పూరైః నాగవల్లీదళైర్యుతమ్ ।
ముక్తాచూర్ణసమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥
ఓంహ్రీంశ్రీంమంగళగౌరీదేవతాయైనమః తాంబూలం సమర్పయామి ॥

## నీరాజనం

కన్యాభిః కమనీయకాంతిభిరలంకారామలారార్తికా
పాత్రే మౌక్తికచిత్రపంక్తివిలసత్కర్పూరదీపాలిభిః ।
తత్తత్తాలమృదంగగీతసహితం నృత్యత్పదాంభోరుహం
మంత్రారాధనపూర్వకం సువిహితం నీరాజనం గృహ్యతామ్ ॥
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీ దేవతాయై నమః ఆనంద కర్పూర నీరాజనం సమర్పయామి ।
నీరజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి ।

## మంత్రపుష్పం

వరాంకుశౌ పాశమభీతిముద్రాం
కరైర్వహంతీం కమలాసనస్థామ్ ।
బాలార్కకోటి ప్రతిభాం త్రినేత్రాం
భజే?హమంబాం జగదీశ్వరీం తామ్ ॥

సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే ।
శరణ్యే త్ర్యంబకే గౌరీ నారాయణీ నమో?స్తు తే ॥
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీదేవతాయైనమః సువర్ణ దివ్య మంత్రపుష్పం సమర్పయామి ।

## సర్వోపచారాః

లక్ష్మీర్మౌక్తికలక్షకల్పితసితచ్ఛత్రం తు ధత్తే రసా-
-దింద్రాణీ చ రతిశ్చ చామరవరే ధత్తే స్వయం భారతీ ।
వీణామేణవిలోచనాః సుమనసాం నృత్యంతి తద్రాగవ-
-ద్భావైరాంగికసాత్త్వికైః స్ఫుటరసం మాతస్తదాకర్ణ్యతామ్ ॥

ఓం హ్రీం శ్రీం మంగళగౌరీదేవతాయైనమః ఛత్రం ఆచ్ఛాదయామి ।
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీదేవతాయైనమః చామరైర్వీజయామి ।
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీదేవతాయైనమః నృత్యం దర్శయామి ।
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీదేవతాయైనమః గీతం శ్రావయామి ।
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీదేవతాయైనమః ఆందోళికాన్నారోహయామి ।
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీదేవతాయైనమః అశ్వానారోహయామి ।
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీదేవతాయైనమః గజానారోహయామి ।
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీ దేవతాయైనమః నానావిధ రాజోపచార భక్త్యోపచారాన్ శక్త్యోపచారాన్ సమర్పయామి

## నమస్కారాన్

హ్రీంకారత్రయసంపుటేన మనునోపాస్యే త్రయీమౌలిభి-
-ర్వాక్యైర్లక్ష్యతనో తవ స్తుతివిధౌ కో వా క్షమేతాంబికే ।
సల్లాపాః స్తుతయః ప్రదక్షిణశతం సంచార ఏవాస్తు తే
సంవేశో నమసః సహస్రమఖిలం త్వత్ప్రీతయే కల్పతామ్ ॥
ఓం హ్రీం శ్రీం మంగళగౌరీ దేవతాయైనమః నమస్కారాన్ సమర్పయామి ॥

## తోరబంధన మంత్రం

బధ్నామిదక్షిణేహస్తే పంచసూత్రంశుభప్రదం ।
పుత్రపౌత్రాభివృద్ధిం చ సౌభాగ్యం దేహిమేరమే ॥

శ్రావణమాసంలో వచ్చే నాలుగు మంగళవారాలు కొత్తగా పెళ్లైన అమ్మాయిలు మంగళ గౌరీ నోము నోచుకుంటారు. ఏ వ్రతమైనా, నోములైనా ఆయా కథలు విని అక్షింతలు వేసుకుంటేనే వ్రతం సంపూర్ణం అవుతుంది. వ్రత ఫలం కూడా పూర్తిగా దక్కుతుంది. సకల సౌభాగ్యాలను ప్రసాదించే శ్రావణ మంగళ గౌరీ వ్రత కథను ఈ కథనంలో తెలుసుకుందాం.

శ్రావణ మాసంలో నూతన వధువులు విధిగా ఆచరించ వలసిన వ్రతములలో మొదటిది ఈ మంగళగౌరీ వ్రతం. ఈ నెలలో వచ్చే నాలుగు మంగళవారాలు మంగళ గౌరీని పూజించాలి. పార్వతీదేవికి మరొక పేరు మంగళ గౌరీ. సాధారణంగా కొత్తగా పెళ్లైయిన ముత్తైదువలు ఈ వ్రతాన్ని చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలకు సౌభాగ్యకరమైన ఐదవతనం కలకాలం నిలుస్తుందని ప్రతీతి. ఈ వ్రతాన్ని గురించి స్వయంగా శ్రీ కృష్ణుడు ద్రౌపదికి వివరించినట్లు నారద పురాణం, బ్రహ్మాండ పురాణాల ద్వారా తెలుస్తోంది.




## వ్రత కథ

### సంతానం కోసం రాజదంపతులు పూజలు

పూర్వం మహిష్మతీ నగరాన్ని పాలించే జయపాలుడనే రాజుకు భోగభాగ్యాలు, అష్టైశ్వర్యాలు ఎన్ని ఉన్నా సంతానం లేదనే విచారం వేదిస్తుండేది. ఎన్ని నోములు నోచినా, ఎన్ని దానాలు చేసినా వారికి సంతానం కలుగలేదు. కొంతకాలానికి వారి పూజలకు మెచ్చిన పరమేశ్వరునికి ఆ మహారాజు దంపతులపై కరుణ కలిగింది.

### సన్యాసి రూపంలో పరమశివుడు

పరమేశ్వరుడు ఓ సన్యాసి రూపంలో జయపాలుని నగరానికి


శరీరం ఆత్మ నివసించే స్థానం కనుక, అది ఓ పవిత్రమైన పుణ్యక్షేత్రంలా పవిత్రమైనదే.

వచ్చి అంత:పురము బయట ద్వారము వద్ద నిలబడి 'భవతీ భిక్షాందేహి' అనేసి అక్కడ నుంచి వెళ్ళిపోయాడు. జయపాలుని భార్య పళ్లెంలో సంబరాలు సమకూర్చుకుని భిక్ష వేసేందుకు వచ్చేలోపలే ఆ సన్యాసి వెళ్లిపోయాడు. ఇలా మూడు రోజులు జరిగింది. మహారాణి జరిగినదంతా భర్తకు వివరించింది. రేపు ఆ సన్యాసి వచ్చేముందే నీవు సిద్ధంగా ఉండమని భార్యతో చెప్పాడు రాజు.

## భిక్ష నిరాకరించిన శివుడు

మరుసటి రోజు సన్యాసి రూపంలోని శివుడు రాగానే మహారాణి బంగారు పళ్ళెంతో సహా భిక్ష ఇవ్వబోగా ఆ సన్యాసి ఆ భిక్షను స్వీకరించక, 'సంతానం లేని నీ చేతిభిక్ష నేను స్వీకరించనని' అంటాడు. అప్పుడు మహారాణి 'ఓ మహాత్మా! సంతానం కలిగే మార్గాన్ని ఉపదేశించండి అని వేడుకుంటుంది.

## సంతానం కలిగే ఉపాయాన్ని వివరించిన శివుడు

మహారాణి ప్రార్థనలకు కరుణించిన సన్యాసి రూపంలో ఉన్న ఈశ్వరుడు 'అమ్మా నేను చెప్పబోయేది నీ భర్తకు చెప్పు. అతనిని నీలం రంగు వస్త్రాలను ధరించి, నీలం రంగు అశ్వాన్ని అధిరోహించి, ఒంటరిగా నగరానికి తూర్పు దిక్కుకు వెళ్ళమను. అక్కడ అరణ్యంలో అతని నీలాశ్వం ఎక్కడ అలసటతో క్రిందపడుతుందో అక్కడ తవ్వితే ఒక స్వర్ణ దేవాలయం బయట పడుతుంది. ఆ స్వర్ణ దేవాలయంలోని అమ్మవారిని నీ భర్త భక్తి, శ్రద్ధలతో పూజిస్తే ఆమె మీకు సంతానాన్ని ఇస్తుంది. అని చెప్పి వెళ్ళిపోయాడు సన్యాసి రూపియైన శివుడు.

## స్వర్ణ దేవాలయంలో జయపాలుని పూజలు

మహారాణి సన్యాసి చెప్పిన విషయంతా భర్తకు చెప్పగా మహారాజు అలాగే చేసి స్వర్ణ దేవాలయంలో ఉన్న అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించాడు.

## అమ్మవారి అనుగ్రహం

జయపాలుని భక్తికి మెచ్చి అమ్మవారు కోరినంత ధనాన్నిస్తాను అనగా మహారాజు 'నాకు ధనము వద్దు సంతానము కావాలని' అన్నాడు జయపాలుడు. అప్పుడు అమ్మవారు దీర్ఘాయువు, వైధవ్యము గల కన్య కావలెనా? అల్పాయుష్కుడు, సజ్జనుడు అయిన కుమారుడు కావాలా? కోరుకోమని అడిగింది అమ్మవారు. అప్పుడు రాజు పితృదేవతలను ఉద్ధరించేందుకు కుమారుడే కావాలని కోరుకున్నాడు. అప్పుడు ఆ దేవి 'ఆ రాజుని తన పార్శ్వమున ఉన్న గణపతి నాభి యందడుగు వేసి, ఆ పక్కనే ఉన్న చూత వృక్ష ఫలాన్ని నీ భార్యకు ఇవ్వు' అని అంతర్ధానమయ్యెను.

## గణపతి ఆగ్రహం

అమ్మవారు చెప్పినట్లుగా ఒక పండు కాకుండా జయపాలుడు ఆ వృక్షానికున్న పండ్లన్నీ కోసేసరికి గణపతికి కోపం వచ్చింది. ఇందుకు ఫలితంగా నీకు జన్మించే కుమారుడు పదహారవ ఏట సర్పం బారినపడి మరణిస్తాడని గణపతి శపిస్తాడు.

## అల్పాయుష్కుడైన పుత్రుడు జననం

కొంతకాలానికి జయపాలుని భార్య ఒక కుమారుని కన్నది. ఆ కుర్రవాడికి శివుడిని పేరు పెట్టుకొని అల్లారుముద్దుగా పెంచసాగారు. శివునికి యుక్తవయసు వచ్చింది. కుమారునికి వివాహము చేస్తే ఆయుష్షు పెరుగుతుందేమోనని భావించి శివునికి వివాహం చేద్దాం అని రాణి భర్తతో అన్నది. మహారాజు తన కుమారుడు కాశీ విశ్వేశ్వరున్ని దర్శించి వచ్చాక వివాహం చేద్దాం అని చెప్పి ఆ బాలుని తన మేనమామతో కాశీకి పంపించారు.

## శివుడుకు సుశీలతో వివాహం



శివుడు అతని మేనమామ కాశీకి వెళ్లే మార్గమధ్యంలో ప్రతిష్టానపురం చేరారు. అక్కడ వారిద్దరూ ఓ సత్రంలోకి ప్రవేశించారు. అక్కడ కొందరు కన్యలు ఆడుకుంటున్నారు. వారిలో సుశీల అనే కన్య మరొక కన్యతో గొడవపడగా ఆ కన్య సుశీలను 'ముండ', 'రండ' అంటూ కోపంతో దుర్భాషలాడిన. అప్పుడు సుశీల మా అమ్మగారు మంగళగౌరీ వ్రతం చేస్తుంది కాబట్టి మా కుటుంబములో ఎవరూ ముండలు, రండలు ఉండరు అని తిరుగు సమాధానం ఇస్తుంది. జయపాలుని కుమారుడు శివుడు, అతని మేనమామ ఇదంతా జరిగినప్పుడు అక్కడే ఉన్నారు. తన మేనల్లుడు అల్పాయుష్కుడు అన్న సంగతి అతనికి తెలుసు. మా ఇంట్లో ముండలు, రండలు ఎవరు ఉండరు. మా అమ్మ శ్రావణ మంగళ గౌరీ వ్రతం చేస్తుంటుంది. అన్న సుశీల మాట వినేసరికి శివుని మేనమామకు ఓ ఉపాయము తోస్తుంది. సుశీలను శివునికిచ్చి వివాహము జరిపిస్తే అతనికి తప్పకుండా మంగళ గౌరీ దేవి అనుగ్రహం లభించి పరిపూర్ణ ఆయుష్కుడు అవుతాడని భావిస్తాడు. మేనల్లుడు శివునితో సహా శివుని మేనమామ, ధ్యానములో ఉన్న సుశీల తల్లిదండ్రుల వద్దకు చేరి శివుడనే బాలుడు నీ కూతురికి తగిన భర్త అని దేవుని వాక్యముగా వారిని నమ్మిస్తాడు. దాంతో సుశీల, శివుడు వివాహము జరిగిపోతుంది.

## సుశీలకు మంగళగౌరీదేవి స్వప్న సాక్షాత్కారం

పెళ్ళయిన ఆ కొత్త దంపతులు ఆ రాత్రి బ్రహ్మచర్య వ్రతాన్ని పాటిస్తారు. మంగళగౌరీదేవి ముత్తైదువు రూపములో సుశీలకు కలలో కనబడి నీ భర్త అల్పాయుష్కుడు ఈ రాత్రితో అతని ఆయువు చెల్లింది. ఈ దోషమునకు పరిహార మార్గం చెపుతాను విను అని ఈ విధంగా చెప్పింది. కొద్ది సేపట్లో ఒక కృష్ణ సర్పము నీ భర్తను కరవడానికి వస్తుంది. వెంటనే నీవు నిండా పాలు ఉన్న ఓ కుండను దాని ముందు ఉంచు. అప్పుడు పాము ఆ ఘటం లోకి ప్రవేశించాక వస్త్రము తో ఆ కుండ మూతిని గట్టిగా కట్టి ఉదయాన్నే దాన్ని నీ తల్లికి వాయనమివ్వు. దాంతో నీ భర్తకు గండం తప్పిపోతుంది అని అంతర్ధానమవుతుంది.

## శివునికి తొలగిన గండం

మంగళ గౌరీ దేవి చెప్పినట్లుగా సుశీల చేస్తుంది. అంతటితో శివునికి గండం తొలగిపోయి పూర్ణాయుష్మ పొందుతాడు. ఇవేమి తెలియని శివుడు తన మేన మామతో కాశీ యాత్ర పూర్తి చేసుకొని తిరుగు ప్రయాణంలో భార్య సుశీలను తన ఇంటికి తీసుకొని వెళ్తాడు. విషయము తెలుసుకొందామని శివుడు సుశీలను తన ఆయువు ఎలా పెరిగినదని అడుగగా అంతా శ్రావణ మంగళ గౌరీ వ్రతం ప్రభావమని చెప్పినది.

ఈ కథను శ్రీకృష్ణుడు ద్రౌపదికి చెప్పినట్లుగా తెలుస్తోంది. శ్రావణ మంగళ గౌరి నోము నోచుకున్న ముత్తైదువులు తప్పకుండా ఈ కథను చదువుకుని, అక్షింతలు శిరస్సున వేసుకుంటేనే వ్రతం సమాప్తం అయినట్లుగా భావించాలి. అప్పుడే వ్రత ఫలం కూడా దక్కుతుంది. అనంతరం శ్రావణ మంగళగౌరి వ్రతకథ చదువుకోవాలి.




శాంతి మనిషిజీవితంలోని సుఖకరమైన సహజస్థితి. కానీ యుద్ధం అతని జీవితానికి పతనమూ, కళంకమూనూ.

# శ్రావణ మాసం స్పెషల్

# అమ్మవారికి ఈ నైవేద్యాలు సమర్పించండి!

ఈ నెల మొత్తం అమ్మవారి దేవాలయాలు, శివుడు, శ్రీ హరి ఆలయాలన్నీ భక్తులతో కళకళలాడుతుంటాయి. శివ భక్తులు శివ మాల ధరించి, శివ భజన, ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తారు. అంతేకాదు.. వివాహిత మహిళలు వరలక్ష్మీ వ్రతం, మంగళగౌరీ వ్రతాలు చేస్తారు. ముఖ్యంగా ప్రతి శుక్రవారం లక్ష్మీదేవిని పూజిస్తారు. ఆ రోజున నైవేద్యాలు సమర్పిస్తారు. ఉపవాసం ఉంటారు. అయితే.. ఈ సారి అమ్మవారికి వీటిని నైవేద్యంగా సమర్పించండి. ప్రసాదాలు అవే అయినా.. చేసే పద్ధతి మాత్రం చాలా ఈజీగా ఉంటుంది.




## కావాల్సినవి :

సన్న సగ్గుబియ్యం – 1 కప్పు
క్యారెట్ తురుము – 1 కప్పు
నీళ్లు – నాలుగు కప్పులు
బెల్లం – ఒకటిన్నర కప్పు
నెయ్యి – తగినంత
యాలకుల పొడి – 1 స్పూన్
చిటికెడు – ఉప్పు
కాచి చల్లార్చిన పాలు – అర లీటర్
జీడిపప్పు – 10



బాదం పలుకులు – కొద్దిగా
కిస్‌మిస్ – 10

## తయారీ :

ముందుగా ఓ గిన్నె తీసుకుని అందులో సన్న సగ్గుబియ్యం వేసి నీళ్లు పోసి శుభ్రంగా కడిగి నాలుగు కప్పులు నీళ్లు పోసి పక్కకు పెట్టుకోవాలి. ఆ తర్వాత స్టవ్ ఆన్ చేసి పాన్ పెట్టి రెండు టేబుల్ స్పూన్ల నెయ్యి వేసి క్యారెట్ తురుము వేసి మెత్తగా అయ్యేవరకు మగ్గించుకుని ఓ ప్లేట్ లోకి తీసుకుని పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు అదే పాన్‌లో సగ్గుబియ్యాన్ని నీళ్లతో సహా పోసి మూత పెట్టి మెత్తగా అయ్యే వరకు ఉడికించుకోవాలి.

సగ్గుబియ్యం ఉడికిన తర్వాత అందులోకి ముందుగా ఫ్రై చేసి పెట్టుకున్న క్యారెట్ తురుము వేసి బాగా కలుపుకోవాలి. మూత పెట్టి స్టవ్‌ని మీడియం ఫ్లేమ్ లో పెట్టి రెండు నిమిషాలు ఉడికించుకోవాలి. ఆ తర్వాత అందులోకి బెల్లం వేసుకుని బెల్లం కరిగేంతవరకు కలిపి ఆ తర్వాత మూత పెట్టి మరో రెండు నిమిషాలు ఉడికించుకోవాలి. ఆ తర్వాత అందులోకి యాలకుల పొడి, ఉప్పు వేసి మరోసారి బాగా కలుపుకుని ఆ తర్వాత ఓ నిమిషం పాటు ఉంచి స్టవ్ ఆఫ్ చేసి పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు మిశ్రమం చల్లారిన తర్వాత కాచి చల్లార్చిన పాలు పోసుకుని కలిపి పక్కకు పెట్టుకోవాలి. ఆ తర్వాత స్టవ్ ఆన్ చేసి వేరే పాన్ పెట్టి అందులో నాలుగు స్పూన్ల నెయ్యి వేసి జీడిపప్పు, బాదం పలుకులు, కిస్ మిస్ వేసుకుని ఫ్రై అయిన తర్వాత వాటిని సగ్గుబియ్యం మిశ్రమంలో నెయ్యితో సహా కలుపుకుంటే సరి.. టేస్టీ సగ్గుబియ్యం క్యారెట్ పాయసం రెడీ.




## కావాల్సినవి :

పచ్చి శనగపప్పు – కప్పు
బెల్లం – 1 కప్పు
పసుపు – పావు టీ స్పూన్
ఉప్పు – చిటికెడు
నీళ్లు – తగినన్ని
యాలకుల పొడి – అర టీ స్పూన్
నెయ్యి – తగినంత
దోశ పిండి – తగినంత

## తయారీ :

ముందురోజు రాత్రే దోశపిండిని సిద్ధం చేసుకోవాలి. పచ్చి శనగపప్పును శుభ్రంగా కడిగి ఓ నాలుగు గంటల పాటు నాన బెట్టుకోవాలి. ఆ తర్వాత కుక్కర్ తీసుకుని అందులో పప్పు వేసుకుని.. అది మునిగే వరకు నీళ్లు పోసుకుని, అందులోకి పసుపు, ఉప్పు వేసి కుక్కర్ మూత పెట్టి 4 విజిల్స్ వచ్చే వరకు ఉడికించుకోవాలి. పప్పు ఉడికిన తర్వాత అందులోని నీరు పోయేందుకు పప్పును జల్లెడలో వేసుకుని పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసి పాన్ పెట్టి బెల్లం వేసుకోవాలి. ఆ తర్వాత అందులోకి ఉడికించుకున్న పప్పు వేసి కలుపుకోవాలి.

బెల్లం కరిగి పప్పు చుట్టూ పట్టిన తర్వాత యాలకుల పొడివేసి దగ్గరగా అయ్యేంతవరకు ఉడికించుకోవాలి. ఆ తర్వాత స్టవ్ ఆఫ్ చేసి చల్లార్చుకోవాలి. మిశ్రమం చల్లారిన తర్వాత చిన్న చిన్న ఉండలుగా చేసుకుని పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసి గుంత పొంగనాల పాన్ పెట్టి అందులో నెయ్యి వేసుకోవాలి. నెయ్యి వేడెక్కిన తర్వాత అందులోకి కొద్దిగా దోశ పిండి వేసుకుని.. పిండి మధ్యలోకి ముందే రెడీ చేసుకున్న శనగపప్పు ఉండలను పెట్టి ఆపైన మరోసారి దోశపిండి వేసుకుని మూత పెట్టి ఓ రెండు నిమిషాలు ఉడికించుకోవాలి.

ఆ తర్వాత మూత తీసి రెండో వైపు తిప్పుకుని ఆవైపు కూడా ఎర్రగా కాల్చుకోవాలి. అలా మిగిలిన ఉండలను కూడా అలానే చేసుకుని పక్కకు పెట్టుకోవాలి.




## కావాల్సినవి :

ఉడికించిన అన్నం – 2 కప్పు
పెరుగు – ఒకటిన్నర కప్పు పెరుగు
ఉప్పు – ఒక స్పూన్?
మిరియాల పొడి – అర స్పూన్
నూనె – తగినంత
ఎండుమిర్చి – 3
పచ్చి శనగపప్పు – 1 టీ స్పూన్
ఆవాలు – 1 టీ స్పూన్
జీలకర్ర – 1 టీ స్పూన్
అల్లం తరుగు – 1 టీ స్పూన్
పచ్చిమిర్చి తరుగు – 1 టీ స్పూన్
ఇంగువ – చిటికెడు
కరివేపాకు – 2 రెమ్మలు
నెయ్యిలో వేయించిన జీడిపప్పు – 10

## తయారీ :

ముందుగా ఉడికించిన అన్నంలో పెరుగు వేసి బాగా కలుపుకోవాలి. అవసరమనుకుంటే కొద్దిగా నీళ్లు పోసుకోవచ్చు. ఆ తర్వాత అందులోకి ఉప్పు, మిరియాల పొడి వేసి కలిపి పక్కకు పెట్టుకోవాలి. ఆ తర్వాత స్టవ్ ఆన్ చేసి పాన్ పెట్టి నాలుగు టేబుల్ స్పూన్ల నూనె వేసి వేడి చేసుకోవాలి. నూనె వేడెక్కిన తర్వాత ఎండు మిర్చి, పచ్చిశనగపప్పు, ఆవాలు, జీలకర్ర వేసి వేయించుకోవాలి. ఆ తర్వాత అందులోకి అల్లం ముక్కలు, సన్నగా

కట్ చేసుకున్న పచ్చిమిర్చి వేసి వేయించుకోవాలి. తర్వాత ఇంగువ, కరివేపాకు వేసుకుని చిటపటలాడేంతవరకు వేయించుకుని స్టవ్ ఆఫ్ చేసి ముందుగా కలిపి పెట్టుకున్న పెరుగన్నంలో వేసి కలుపుకోవాలి. చివరగా నెయ్యిలో వేయించిన జీడిపప్పు వేసుకుంటే సరి..

# కలియుగం చివరిలో మనుషులు ఇలా ఉంటారు



కురుక్షేత్ర యుద్ధం ముగిసింది. పాండవులు తిరిగి హస్తినాపురాన్ని హస్తగతం చేసుకున్నారు. మహారాజుగా ధర్మరాజు పట్టాభిషిక్తుడయ్యాడు. అయితే, ధర్మరాజు లేని సమయంలో మిగిలిన నలుగురు పాండవులు శ్రీకృష్ణుడిని ఓ ప్రశ్న అడిగారు. ఆ ప్రశ్న ఏంటంటే.. కలియుగం ఎలా ఉంటుందన్నది.

ఈ ప్రశ్నకు శ్రీకృష్ణ భగవానుడు నవ్వి... చూడండి.. మీకు చూపిస్తాను అని చెప్పి.. నాలుగు దిక్కులకు నాలుగు బాణాలు సంధించాడు. ఆ బాణాలను నలుగురు నలు దిక్కులకు వెళ్లి తెమ్మన్నాడు. మాధవుడి ఆదేశానుసారం నలుగురు పాండవులు ఆ బాణాలను వెతుక్కుంటూ తలో దిక్కుకు వెళ్ళారు.

ఇందులో తొలుత అర్జునుడికి ఒక బాణం దొరికింది. ఇంతలోనే ఒక మధురగానం వినిపించి అటు తిరిగాడు. ఒక కోయిల మధురంగా పాడుతూ జీవించివున్న కుందేలును పొడుచుకుతింటూ కనిపించింది. దీన్ని చూసిన అర్జునుడు నివ్వెర పోయాడు. వెంటనే శ్రీకృష్ణుడి వద్దకు వచ్చాడు.

అలాగే, భీముడు కూడా ఒక బాణాన్ని గుర్తించాడు. ఆ బాణం దొరికిన చోటు... నలుదిక్కులా నీళ్ల నిండుగా ఉన్న నాలుగు బావుల మధ్య ఒక ఎండిపోయిన బావి కనిపించింది. దీన్ని చూసిన భీముడు ఆశ్చర్యపోయాడు. వెంటనే శ్రీకృష్ణుడి వద్దకు పరుగెత్తుకొచ్చాడు. అదేవిధంగా నకులుడికి బాణం దొరికిన చోట ఒక ఆవు అపుడే పుట్టిన దూడను గాయాలయ్యేంత వరకూ నాకుతుంది. చుట్టూ ఉన్న జనం అతి కష్టంమీద ఆ రెండింటినీ విడతీస్తారు.

ఇక సహదేవుడికి బాణం దొరికినచోట ఒక పర్వతంపై నుండి పెద్ద బండరాయి దొర్లుతూ దారిలో ఉన్న చెట్లను కూల్చేస్తూ వచ్చి ఒక చిన్న మొక్క వద్ద ఆగిపోతుంది. ఈ దృశ్యాలను చూసిన నలుగురు పాండవులు.. ఇదేంటి పార్థా అని అడిగారు. వారికి శ్రీకృష్ణుడు ఏమని సమాధానం చెప్పాడంటే..

కలిగియుగంలో గొప్ప జ్ఞానులైన వారు కూడా కుందేలును కోయిల పొడుచుకుతిన్నరీతిగా భక్తులను దోచుకుంటారు. కలియుగంలో అత్యంత ధనికులు పేదలకూ పైసా కూడా సహాయం చేయరు. ఆవు తన దూడను గాయాలయ్యేంతగా ఎలా నాకిందే కలియుగంలో

తల్లిదండ్రులు తమ పిల్లలను గారాం చేసి వాళ్ల జీవితాన్ని నాశనం చేస్తారు. కలియుగంలో జనులు మంచి నడవడిక కోల్పోయి కొండ మీద నుండి బండరాయి దొర్లినట్టుగా పతనం అవుతారు. వారిని భగవన్నామమనే చిన్న మొక్క తప్పా ఎవ్వరూ కాపాడలేరు అంటూ నవ్వుతూ సమాధానమిచ్చారు.



## గీతకు 18 పేర్లు ఉన్నాయి.

**గీతకు 18 పేర్లు ఉన్నాయి. అవి:**

1. గీతా గంగేచ గాయత్రీ సీతా సత్యా సరస్వతీ।
బ్రహ్మవిద్యా బ్రహ్మవల్లీ త్రిసంధ్యా ముక్తిగేహినీ॥
2. అర్ధమాత్రా చిదానందా భవఘ్నీ భ్రాంతినాశనీ।
వేదత్రయీ పర అనన్తా తత్వార్థ జ్ఞానమంజరీ॥
3. ఇత్యేతాని జపేన్నిత్యమ్ నరో నిశ్చలమానసః।
జ్ఞానసిద్ధిం లభేచ్ఛీఘ్రం తథాన్తే పరమం పదమ్॥

## గీతకు ఈ క్రింది పేర్లు కలవు:

1. గీత 2. గంగ 3. గాయత్రి 4. సీత
5. సత్య 6. సరస్వతి 7. బ్రహ్మవిద్య 8. బ్రహ్మవల్లి
9. త్రిసంధ్య 10. ముక్తిగేహిని 11. అర్ధమాత్ర 12. చిదానంద
13. భవఘ్ని 14. భ్రాంతినాశిని 15. వేదత్రయి
16. పర 17. అనంత 18. తత్వార్థజ్ఞానమంజరి

ఈ పదునెనిమిది గీతానామములను ఎవరు నిశ్చలచిత్తుడై సదా జపించుచుండునో అతనికి శీఘ్రముగా జ్ఞానసిద్ధియు, తుదకు పరమాత్మ పదప్రాప్తియు లభించును.




శ్రావణమాసంలో నోచుకునే నోముల్లో ముత్తైదువులకు వాయనం ఇవ్వడం ఆనవాయితీ! అయితే వాయనం ఎలా ఇవ్వాలి?

ఈ వాయనం ఇచ్చేటప్పుడు ఎలాంటి నియమాలు పాటించాలి? అనే ఆసక్తికర విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

## శుభ శ్రావణంలో నెలంతా విశేషమే!

శ్రావణ మాసంలో వచ్చే నాలుగు మంగళవారాలు, వరలక్ష్మి వ్రతం రోజు వాయినాలు ఇవ్వడం తప్పనిసరి. ఈ వరలక్ష్మి వ్రతాన్ని సాధారణంగా శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు జరుపుకుంటారు. కానీ శ్రావణ మాసంలో వచ్చే నాలుగు శుక్రవారాల్లో ఏ రోజైన జరుపుకునే వెసులుబాటు మహిళలకు శాస్త్రం కల్పించింది. మరి నోము సందర్భంగా వాయనం ఇచ్చేటప్పుడు పాటించాల్సిన పద్ధతులు గురించి తెలుసుకుందామా!

## వాయనం ఎందుకివ్వాలి?

మన సంప్రదాయం వ్రతం పేరుతో మంచి నడవడికను నేర్పిస్తుంది. సాటి మహిళను వరలక్ష్మీగా భావించి పూజించడం, ఆమెలో వరలక్ష్మిని చూడడం ఎంత గొప్ప సంప్రదాయమో కదా! అమ్మవారు తాను వేరొకరి రూపంలో అనుగ్రహిస్తుందని తెలుపుతూ సాటి మనుషులలో దైవత్వాన్ని చూడగలిగేలా చేయడమే వ్రతాలకున్న పరమార్థం. వాయనం ఇవ్వడంలోని అంతరార్థం.

## వాయనం ఎలా ఇవ్వాలి?

నోములు, వ్రతాలూ చేసుకునేటప్పుడు ఇచ్చే వాయనం చాలా పవిత్రమైనది, ఎంతో విశిష్టమైనది. వాయనంలో ప్రధానంగా నూతన వస్త్రం (చీర కానీ జాకెట్టు ముక్క కానీ), పసుపు, కుంకుమ, గాజులు, 5 తమలపాకులు, రెండు వక్కలు, పువ్వు, రెండు పళ్లు, ఒక పిడికెడు నానబెట్టిన శనగలు, చలిమిడి వీటితో పాటు శక్తికొద్దీ దక్షిణ ఇవన్నీ తప్పనిసరిగా ఉండాలి.

## ఇస్తినమ్మ వాయనం!

వ్రతాలూ నోముల్లో వాయనం ఇచ్చేటప్పుడు వాయనం ఇస్తున్న వారు 'ఇస్తినమ్మ వాయనం' అంటే, వాయనం పుచ్చుకున్నవారు 'పుచ్చుకుంటినమ్మ వాయనం' అంటారు. నా వాయనం స్వీకరించేది ఎవరు అని ఇచ్చేవారు ప్రశ్నిస్తే? 'నేనే మంగళ గౌరీ పార్వతి దేవి' అని వాయనం పుచ్చుకున్నవారు అంటారు. ఇందులోని అంతరార్థం ఏమిటంటే మన ఇంటికి తాంబూలం తీసుకోడానికి వచ్చింది సాక్షాత్తూ అమ్మవారి స్వరూపమైన పార్వతిగానో, వరలక్ష్మీదేవిగానో భావించాలని సూచించడం. ఇదే మన సంప్రదాయంలో గొప్పతనం. అందుకే వాయనంలో ఇచ్చే పదార్థాలన్నీ శ్రేష్ఠమైనవిగా ఉండాలని అంటారు.

## వాయనంలో ఈ పొరపాట్లు చేయవద్దు!

వాయనంలో ఇచ్చే పండ్లు కుళ్లిపోయినవి, పాడైపోయినవి పెట్టకూడదు. అలాగే పాడైపోయిన వక్కలు, వాడిపోయిన తమలపాకులు, పూలు ఉంచకూడదు. మేలైన రకం శెనగలు మాత్రమే వాడాలి. ఇలా వాయనంలో ఇచ్చే ప్రతి వస్తువు మంచిగా ఉంటేనే వ్రతఫలం దక్కుతుంది. పొరపాటున వాయనంలో నాసిరకం వస్తువులు ఇస్తే ప్రతికూల ఫలితాలు ఉంటాయని శాస్త్రం చెబుతోంది. వాయనం తీసుకునే ముత్తైదువులను గౌరవంగా చూసుకోవాలి. వాయనం ఇచ్చేటప్పుడు వారి పట్ల అగౌరవం చూపడం లేదా అనాదరణ చేయడం చేయకూడదు.

## వ్రతాలూ నోములలో సామాజిక కోణం

నేటి ఆధునిక సమాజంలో ఒకరితో ఒకరు ముఖాముఖీ మాట్లాడుకోవడం కూడా తగ్గిపోయింది. పూజలు, వ్రతాలూ పేరుతో తాంబూలం అందుకోవడం కోసం ఒకరింటికి ఒకరు వెళ్లడం వలన ఇరుగు పొరుగు వారితో సంబంధాలు ధృడ పడతాయి. శ్రావణ మాసంలో చేసే పూజలు, వ్రతాలు, వాయనాలు భక్తి శ్రద్ధలతో, నియమనిష్టలతో చేయడం వల్ల శుభ ఫలితాలు వస్తాయని పెద్దలు చెబుతారు. అయితే శాస్త్రంలో సూచించిన ఈ నియమాలను పాటించడం ద్వారా మాత్రమే శుభ ఫలితాలు పొందవచ్చు. అమ్మవారి కృపకు పాత్రులు కావచ్చు. మనం కూడా ఈ శ్రావణంలో భక్తిశ్రద్ధలతో నోములు వ్రతాలలో భాగస్వాములమవుదాం. శుభ ఫలితాలు పొందుదాం.

## ఈ వారం శ్రీవారం పాఠకులకు, చందాదారులకు విన్నపం

ప్రియ పాఠకులారా!

- 'ఈవారం శ్రీవారం' పత్రిక కవరుపైన చిరునామాకి కుడి భాగంలో మీ చందా గడువు నెల పొందుపరచబడి ఉంది. సకాలంలో సొమ్ము చెల్లించి, చందా పొడిగించుకొని, 'ఈవారం శ్రీవారం' ఆధ్యాత్మిక వెలుగులు మీ ఇంట నిరంతరాయంగా ప్రసరించేలా సహకరించండి.
- మీ ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటిలో తప్పనిసరిగా చందా నెంబరు పేర్కొనాల్సిందిగా మనవి.
- మీ చిరునామా మారితే వెంటనే మాకు తెలియపరచి, సహకరించ మనవి.

ఈ వారం శ్రీవారం ద్వారా అవిచ్ఛిన్నంగా సేవలు అందించాలన్నదే మా ఆకాంక్ష. అందుకు మీ సహకారం కోరుతూ...

మేనేజర్



## కనక వర్షం కురవాలంటే?
## శ్రావణ శుక్రవారంనాడు
## పఠించవలసిన స్తోత్రమ్?

కనకధారా స్తోత్రం అనేది ఆది శంకరాచార్యులు శ్రీ మహాలక్ష్మిని కీర్తిస్తూ రచించిన అత్యంత శక్తివంతమైన స్తోత్రం. దీన్ని నిష్టగా పఠించడం వల్ల దారిద్ర్యం తొలగిపోయి అష్టైశ్వర్యాలు, సిరిసంపదలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. శంకరాచార్యులు ఒక పేద ఇల్లాలికి బిక్షం కోసం వెళ్ళినప్పుడు, ఆమె ఇంట్లో ఏమీ లేక కేవలం ఒక్క ఉసిరికాయను సమర్పిస్తుంది. అప్పుడు ఆమె దీనస్థితిని చూసి శంకరులు లక్ష్మీదేవిని ప్రార్థిస్తూ ఈ స్తోత్రాన్ని పఠించగా, ఆ ఇంట లక్ష్మీదేవి బంగారు ఉసిరికాయల వర్షం కురిపించిందని పురాణ కథనం.

**వందే వందారు మందారమిందిరానందకందలమ్ ।**
**అమందానందసందోహ బంధురం సింధురాననమ్ ॥**

**అంగం హరేః పులకభూషణమాశ్రయంతీ**
**భృంగాంగనేవ ముకుళాభరణం తమాలమ్ ।**
**అంగీకృతాఖిలవిభూతిరపాంగలీలా**
**మాంగళ్యదాస్తు మమ మంగళదేవతాయాః ॥ 1 ॥**

**ముగ్ధా ముహుర్విదధతీ వదనే మురారేః**
**ప్రేమత్రపాప్రణిహితాని గతాగతాని ।**
**మాలా దృశోర్మధుకరీవ మహోత్పలే యా**
**సా మే శ్రియం దిశతు సాగరసంభవాయాః ॥ 2 ॥**

**ఆమీలితాక్షమధిగమ్య ముదా ముకుందం-**
**ఆనందకందమనిమేషమనంగతంత్రమ్ ।**
**ఆకేకరస్థితకనీనికపక్ష్మనేత్రం**
**భూత్యై భవేన్మమ భుజంగశయాంగనాయాః ॥ 3 ॥**

**బాహ్వాంతరే మధుజితః శ్రితకౌస్తుభే యా**
**హారావళీవ హరినీలమయీ విభాతి ।**
**కామప్రదా భగవతో పి కటాక్షమాలా**
**కల్యాణమావహతు మే కమలాలయాయాః ॥ 4 ॥**

**కాలాంబుదాళిలలితోరసి కైటభారేః**
**ధారాధరే స్ఫురతి యా తటిదంగనేవ ।**
**మాతుస్సమస్తజగతాం మహనీయమూర్తిః**
**భద్రాణి మే దిశతు భార్గవనందనాయాః ॥ 5 ॥**

**ప్రాప్తం పదం ప్రథమతః ఖలు యత్ప్రభావాత్**
**మాంగళ్యభాజి మధుమాథిని మన్మథేన ।**
**మయ్యాపతేత్తదిహ మంథరమీక్షణార్థం**
**మందాలసం చ మకరాలయకన్యకాయాః ॥ 6 ॥**

**విశ్వామరేంద్రపదవిభ్రమదానదక్షం**
**ఆనందహేతురధికం మురవిద్విషో పి ।**
**ఈషన్నిషీదతు మయి క్షణమీక్షణార్థం ఆక్షణమీక్షణార్థంరి**
**ఇందీవరోదరసహోదరమిందిరాయాః ॥ 7 ॥**

**ఇష్టా విశిష్టమతయో పి యయా దయార్ద్ర**
**దృష్ట్యా త్రివిష్టపపదం సులభం లభంతే ।**
**దృష్టిః ప్రహృష్టకమలోదరదీప్తి-రిష్టాం**
**పుష్టిం కృషీష్ట మమ పుష్కరవిష్టరాయాః ॥ 8 ॥**

**దద్యాద్దయానుపవనో ద్రవిణాంబుధారా-**

మస్మి-న్నకించన విహంగశిశౌ విషణ్ణే।
దుష్కర్మఘర్మమపనీయ చిరాయ దూరం
నారాయణప్రణయినీనయనాంబువాహః ॥ 9 ॥

గీర్దేవతేతి గరుడధ్వజసుందరీతి
శాకంభరీతి శశిశేఖరవల్లభేతి।
సృష్టిస్థితిప్రళయకేలిషు సంస్థితాయై
తస్యై నమస్త్రిభువనైకగురోస్తరుణ్యై ॥ 10 ॥

శ్రుత్యై నమో స్తు శుభకర్మఫలప్రసూత్యై
రత్యై నమో స్తు రమణీయగుణార్ణవాయై।
శక్త్యై నమో స్తు శతపత్రనికేతనాయై
పుష్ట్యై నమో స్తు పురుషోత్తమవల్లభాయై ॥ 11 ॥

నమో స్తు నాళీకనిభాననాయై
నమో స్తు దుగ్ధోదధిజన్మభూమ్యై।
నమో స్తు సోమామృతసోదరాయై
నమో స్తు నారాయణవల్లభాయై ॥ 12 ॥

నమో స్తు హేమాంబుజపీఠికాయై
నమో స్తు భూమండలనాయికాయై।
నమో స్తు దేవాదిదయాపరాయై
నమో స్తు శారంగాయుధవల్లభాయై ॥ 13 ॥

నమో స్తు దేవ్యై భృగునందనాయై
నమో స్తు విష్ణోరురసిస్థితాయై।
నమో స్తు లక్ష్మ్యై కమలాలయాయై
నమో స్తు దామోదరవల్లభాయై ॥ 14 ॥

నమో స్తు కాంత్యై కమలేక్షణాయై
నమో స్తు భూత్యై భువనప్రసూత్యై।
నమో స్తు దేవాదిభిరర్చితాయై
నమో స్తు నందాత్మజవల్లభాయై ॥ 15 ॥

సంపత్కరాణి సకలేంద్రియనందనాని
సామ్రాజ్యదానవిభవాని సరోరుహాక్షి।
త్వద్వందనాని దురితోద్ధరణోద్యతాని
మామేవ మాతరనిశం కలయంతు మాన్యే ॥ 16 ॥

యత్కటాక్షసముపాసనావిధిః
సేవకస్య సకలార్థసంపదః।
సంతనోతి వచనాంగమానసైః
త్వాం మురారిహృదయేశ్వరీం భజే॥ 17 ॥

సరసిజనిలయే సరోజహస్తే ఆసరసిజనయనేరి
ధవళతమాంశుకగంధమాల్యశోభే।
భగవతి హరివల్లభే మనోజ్ఞే
త్రిభువనభూతికరి ప్రసీద మహ్యమ్ ॥ 18 ॥

దిగ్ఘస్తిభిః కనకకుంభముఖావసృష్ట
స్వర్వాహినీవిమలచారుజలప్లుతాంగీమ్ ।
ప్రాతర్నమామి జగతాం జననీమశేష
లోకాధినాథ-గృహిణీం-అమృతాబ్ధిపుత్రీమ్ ॥ 19 ॥

కమలే కమలాక్షవల్లభే త్వం
కరుణాపూరతరంగితైరపాంగైః।
అవలోకయ మామకించనానాం
ప్రథమం పాత్రమకృత్రిమం దయాయాః ॥ 20 ॥

స్తువంతి యే స్తుతిభిరమూభిరన్వహం
త్రయీమయీం త్రిభువనమాతరం రమామ్।
గుణాధికా గురుతర-భాగ్య-భాగినో ఆభాగినఃరి
భవంతి తే భువి బుధభావితాశయాః ॥ 21 ॥

సువర్ణధారాస్తోత్రం యచ్ఛంకరాచార్య నిర్మితమ్।
త్రిసంధ్యం యః పఠేన్నిత్యం స కుబేరసమో భవేత్॥

ఇతి శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్యస్య శ్రీ గోవిందభగవత్పూజ్యపాదశిష్యస్య శ్రీ మచ్ఛంకరభగవతః కృతౌ కనకధారా స్తోత్రం సంపూర్ణమ్ ।

### భక్తి ప్రధాన రకాలు (నవవిధ భక్తి మార్గాలు)

**శ్రవణ భక్తి :** దైవ నామములను, పురాణాలను వినడం.
**కీర్తన భక్తి :** భగవంతుని లీలలను, గుణాలను కీర్తించి పాడుట.
**స్మరణ భక్తి :** ఎప్పుడూ దైవాన్ని మనసులో స్మరించుకోవడం.

### భక్తి ముఖ్య లక్షణాలు

**నిస్వార్థ ప్రేమ :** ఎలాంటి కోరికలు లేకుండా దేవుని ప్రేమించడం.
**దృఢ విశ్వాసం :** ఏ కష్టంలోనైనా దైవంపై నమ్మకం కోల్పోకపోవడం.
**సహనం :** అందరియట్ల శాంతిని, దయను కలిగి ఉండుట.

ప్రెగ్నెన్సీ గైడ్

# ట్యూబులో ప్రెగ్నెన్సీ ఎలా వస్తుంది? ఎందుకు వస్తుంది? కారణాలు - చికిత్స



ఫలదీకరణం చేయబడిన గుడ్డు(అండం) గర్భాశయం వెలుపల, సాధారణంగా ఫెలోపియన్ ట్యూబ్‌లో అమర్చినప్పుడు ఎక్టోపిక్ గర్భం సంభవిస్తుంది. ఇది సాధారణం కానప్పటికీ, ఇది ప్రమాదకరమైన వైద్య పరిస్థితి కావచ్చు మరియు వైద్య సంరక్షణ అవసరం. ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ అంటే ఏమిటి, దాని సంకేతాలు మరియు లక్షణాలు, చికిత్స ఎంపికలు మరియు దానిని ఎలా నివారించవచ్చో ఈ కథనం ద్వారా మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీని ఎలా ఎదుర్కోవాలో కూడా ఇక్కడ చర్చించాము, అలాగే ఈ రకమైన గర్భస్రావం స్త్రీలపై కలిగించే భావోద్వేగ ప్రభావాలను కూడా తెలుసుకోండి.

## ఎక్టోపిక్ గర్భం అంటే ఏమిటి?

ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ అనేది గర్భాశయం వెలుపల జరిగే గర్భం. ఇది ఫెలోపియన్ నాళాలు, అండాశయాలు లేదా ఉదర కుహరంలో కూడా జరగవచ్చు. ఫలదీకరణం చేయబడిన గుడ్డు(అండం) ఈ ప్రదేశాలలో ఒకదానిలో ఇంప్లాంట్ చేస్తే, అది సరిగ్గా అభివృద్ధి చెందదు మరియు చివరికి పగిలిపోతుంది, దీని వలన తీవ్రమైన రక్తస్రావం అవుతుంది. ఇది తల్లి మరియు బిడ్డ ఇద్దరికీ ప్రాణహాని కలిగించవచ్చు. ఎక్టోపిక్ గర్భాలు సాపేక్షంగా చాలా అరుదు, అన్ని గర్భాలలో దాదాపు 1% మందిలో ఇది సంభవిస్తుంది.

## ఎక్టోపిక్ గర్భం యొక్క లక్షణాలు

### ఎక్టోపిక్ గర్భం యొక్క అత్యంత సాధారణ లక్షణాలు:

**యోని రక్తస్రావం:** యోని రక్తస్రావం అనేది ఎక్టోపిక్ గర్భం యొక్క అత్యంత సాధారణ లక్షణాలలో ఒకటి. ఇది తేలికపాటి చుక్కలు లేదా భారీ ప్రవాహం కావచ్చు మరియు చివరి ఋతు కాలం తర్వాత ఇంప్లాంటేషన్ నుండి 20 వారాల వరకు ఎప్పుడైనా సంభవించవచ్చు.

**పొత్తి కడుపు నొప్పి:** ఎక్టోపిక్ గర్భం యొక్క అత్యంత సాధారణ లక్షణాలలో కడుపు నొప్పి ఒకటి. ఇది తేలికపాటి నుండి తీవ్రమైన వరకు ఉంటుంది మరియు స్థిరంగా లేదా అడపాదడపా ఉండవచ్చు. చాలా మంది మహిళలు నొప్పి పదునైన మరియు కత్తిపోటు అని నివేదిస్తారు, మరియు తరచుగా ఉదరం యొక్క ఒక వైపున సంభవిస్తుంది. మీరు గర్భధారణ సమయంలో పొత్తికడుపు నొప్పిని ఎదుర్కొంటుంటే, వెంటనే వైద్య సంరక్షణను పొందడం చాలా ముఖ్యం. కడుపు నొప్పి గర్భం యొక్క సాధారణ భాగం అయినప్పటికీ, ఇది ఎక్టోపిక్ గర్భం వంటి మరింత తీవ్రమైనదానికి సంకేతం.

**మైకము:** ఎక్టోపిక్ గర్భం యొక్క సాధారణ లక్షణం మైకము. పెల్విస్‌లోని రక్తనాళాలపై ఒత్తిడి పెంచే పిండం వల్ల ఇది సంభవిస్తుంది మరియు హార్మోన్ స్థాయిలలో మార్పుల వల్ల కూడా ఇది సమ్మేళనం కావచ్చు. గర్భధారణ సమయంలో ఎప్పుడైనా మైకము సంభవించవచ్చు కానీ మొదటి త్రైమాసికంలో సర్వసాధారణం. మీకు మైకము ఉంటే, పడుకుని, వీలైనప్పుడు మీ పాదాలను పైకి లేపండి. చాలా ద్రవాలు త్రాగాలి మరియు

ఎక్కువసేపు నిలబడకుండా ఉండండి. మీకు తీవ్రమైన లేదా నిరంతర మైకము ఉంటే, మీ ఆరోగ్య సంరక్షణ ప్రదాతని సంప్రదించండి.
**భుజం నొప్పి:** ఎక్టోపిక్ గర్భం అనేది చాలా తీవ్రమైన పరిస్థితి, ఇది తీవ్రమైన భుజం నొప్పిని కలిగిస్తుంది. మీరు గర్భవతి అని భావిస్తే, వెంటనే వైద్యుడిని చూడటం చాలా ముఖ్యం. ఫలదీకరణం చేయబడిన గుడ్డు గర్భాశయం వెలుపల, సాధారణంగా ఫెలోపియన్ ట్యూబ్‌లో అమర్చినప్పుడు ఎక్టోపిక్ గర్భం సంభవిస్తుంది.

## ఎక్టోపిక్ గర్భం ఎలా నిర్ధారణ అవుతుంది?

మీరు ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీని కలిగి ఉండవచ్చని మీరు అనుకుంటే, మీ వైద్యుడిని చూడటం లేదా వెంటనే అత్యవసర గదికి వెళ్లడం ముఖ్యం. ఎక్టోపిక్ గర్భం సాధారణ గర్భంలా కొనసాగదు–ఇది తల్లికి లేదా బిడ్డకు సురక్షితం కాదు. మీకు ఎక్టోపిక్ గర్భం ఉందో లేదో తెలుసుకోవడానికి, మీ డాక్టర్ మీ లక్షణాల గురించి అడుగుతారు మరియు శారీరక పరీక్ష చేస్తారు. వారు కింది పరీక్షలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పరీక్షలను కూడా ఆర్డర్ చేయవచ్చు:
**రక్త పరీక్ష:** ఇది మీరు గర్భవతిగా ఉన్నప్పుడు మాత్రమే ఉండే హార్మోన్ కోసం తనిఖీ చేయడంలో సహాయపడుతుంది. మీ స్థాయిలు ఎక్కువగా ఉంటే, అది ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీకి సంకేతం కావచ్చు.
**పెల్విక్ పరీక్ష:** ఏదైనా సున్నితత్వం లేదా నొప్పిని తనిఖీ చేయడానికి మీ డాక్టర్ మీ ఉదరం అనుభూతి చెందుతారు. వారు మీ గర్భాశయంలో అసాధారణ కణాలను తనిఖీ చేయడానికి పాప్ స్మెర్ కూడా చేయవచ్చు, ఇది సంక్రమణకు సంకేతం.
**అల్ట్రాసౌండ్:** ఈ ఇమేజింగ్ పరీక్ష మీ గర్భాశయం మరియు ఫెలోపియన్ ట్యూబ్‌ల చిత్రాన్ని రూపొందించడానికి ధ్వని తరంగాలను ఉపయోగిస్తుంది. పిండం గర్భాశయంలో లేదా ఫెలోపియన్ ట్యూబ్‌లలో ఒకదానిలో అమర్చబడిందా అని చూపించడానికి ఇది సహాయపడుతుంది.

## ఎక్టోపిక్ గర్భం కోసం చికిత్సలు

ఎక్టోపిక్ గర్భం చికిత్సకు సంబంధించి కొన్ని విభిన్న ఎంపికలు ఉన్నాయి. మొదటిది శస్త్రచికిత్స, ఇది లాపరోస్కోపిక్ లేదా పొత్తికడుపులో పెద్ద కోత ద్వారా చేయవచ్చు. ఇది సాధారణంగా గర్భం చాలా త్వరగా మరియు ఫెలోపియన్ ట్యూబ్‌కు ఎక్కువ నష్టం కలిగించకపోతే మాత్రమే జరుగుతుంది. గర్భం మరింత పొడవుగా ఉంటే లేదా ఎక్కువ నష్టం కలిగించినట్లయితే, ఫెలోపియన్ ట్యూబ్‌ను పూర్తిగా తొలగించడానికి రెండవ శస్త్రచికిత్స అవసరమవుతుంది. మరొక ఎంపిక ఔషధం, ఇది గర్భం యొక్క పెరుగుదలను ఆపడానికి మరియు సహజంగా పాస్ చేయడానికి అనుమతిస్తుంది. గర్భం చాలా త్వరగా మరియు ఫెలోపియన్ ట్యూబ్‌కు ఎక్కువ నష్టం కలిగించకపోతే ఈ ఎంపిక సాధారణంగా సిఫార్సు చేయబడింది. ఈ ఐచ్ఛికం ఎల్లప్పుడూ పని చేయదని మరియు ఇది విజయవంతం కావడానికి ముందు అనేకసార్లు పునరావృతం చేయవలసి ఉంటుందని గమనించడం ముఖ్యం. చివరి ఎంపిక శ్రద్ధగల నిరీక్షణ, ఇది గర్భం ఫెలోపియన్ ట్యూబ్‌కు ఎటువంటి హాని కలిగించకపోతే మరియు సంక్లిష్టత యొక్క సంకేతాలు లేనట్లయితే మాత్రమే ఒక ఎంపిక. ఈ ఎంపికతో, మీరు మీ వైద్యునిచే నిశితంగా పర్యవేక్షిస్తారు కానీ సమస్యలు తలెత్తితే తప్ప ఎటువంటి చికిత్స అందదు.

## ఎక్టోపిక్ గర్భం యొక్క నివారణ

ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీని నిరోధించడానికి కొన్ని విషయాలు ఉన్నాయి, కానీ అవి అందరికీ సాధ్యం కాకపోవచ్చు లేదా ప్రభావవంతంగా ఉండకపోవచ్చు. ఎక్టోపిక్ గర్భాన్ని నివారించడానికి ఒక మార్గం ప్రతిరోజూ ఫోలిక్ యాసిడ్ తీసుకోవడం. ఇది ఫెలోపియన్ ట్యూబ్‌లలో పిండం ఇంప్లాంట్ అయ్యే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఎక్టోపిక్ గర్భధారణను నివారించడానికి మరొక మార్గం ధూమపానం మరియు మాదకద్రవ్యాలను ఉపయోగించడం. ఈ పదార్థాలు ఫెలోపియన్ ట్యూబ్‌ల లైనింగ్‌ను దెబ్బతీస్తాయి మరియు పిండం అక్కడ ఇంప్లాంట్ అయ్యే అవకాశం ఉంది. చివరగా, గర్భనిరోధకాన్ని ఉపయోగించడం అనేది ప్రణాళిక లేని గర్భధారణను నివారించడంలో సహాయపడుతుంది, ఇది ఎక్టోపిక్ గర్భధారణకు దారితీస్తుంది.

## ఎక్టోపిక్ గర్భంతో సంబంధం ఉన్న ప్రమాదాలు

ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ అనేది ప్రాణాంతక పరిస్థితి, ఇది గర్భాశయం వెలుపల ఫలదీకరణ గుడ్డు ఇంప్లాంట్ చేసినప్పుడు సంభవించవచ్చు. ఎక్టోపిక్ గర్భం పొత్తికడుపులోని ఏ ప్రదేశంలోనైనా సంభవించవచ్చు, ఇది సాధారణంగా ఫెలోపియన్ ట్యూబ్‌లో సంభవిస్తుంది. ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీని లక్షణాలు మరియు శారీరక పరీక్షల కలయిక ద్వారా ముందుగానే గుర్తించవచ్చు, ఫెలోపియన్ ట్యూబ్ పగిలిపోయే ప్రమాదం ఉన్నప్పుడు చాలా మంది మహిళలు పరిస్థితి యొక్క తరువాతి దశల వరకు వైద్య సహాయం తీసుకోరు. ఇది తీవ్రమైన రక్తస్రావం మరియు మరణానికి కూడా దారి తీస్తుంది.

## ఎక్టోపిక్ గర్భాన్ని అభివృద్ధి చేసే మీ ప్రమాదాన్ని పెంచే అనేక అంశాలు ఉన్నాయి, వాటిలో :

సంతానోత్పత్తి మందులు లేదా ఇతర సహాయక పునరుత్పత్తి సాంకేతికతల ఉపయోగం జనన నియంత్రణ కోసం గర్భాశయ పరికరం ఉపయోగించడం ఫెలోపియన్ ట్యూబ్స్ ఇన్ఫెక్షన్ (పెల్విక్ ఇన్ఫ్లమేటరీ డిసీజ్) కటి శస్త్రచికిత్స చరిత్ర

# పిల్లల ఆరోగ్యం




అందుకని ఇంట్లో వాళ్ల కోసం ప్లేగ్రౌండ్‌ని తయారు చేయండి. చిన్న వస్తువులను వదిలి, దానిపైకి దూకండి లేదా చుట్టూ తిరగమని అడగండి. 5-6 సంవత్సరాల పిల్లలకుఈ వయస్సు పిల్లలు కొత్త విషయాల పట్ల ఎక్కువ మొగ్గు చూపుతారు. వారు ఎప్పుడూ కొత్తదనాన్ని తెలుసుకోవాలని కోరుకుంటారు. కాబట్టి మీరు 5-6 సంవత్సరాల పిల్లలను ఈ రకమైన ఆటలో నిమగ్నమై ఉంచవచ్చు.

1) వంట పిల్లలు అమ్మతో వంటగదిలో ఉండడానికి ఇష్టపడతారు. వారు వంటగది వస్తువులతో ఆడుకోవడానికి కూర్చున్నారు. కాబట్టి మీరు వంట చేయడానికి వెళ్లినప్పుడు, వారిని బిజీగా ఉంచండి. అగ్ని నుండి దూరంగా ఉండేలా చూసుకోండి, చిన్న పిల్లల చేతిలో కత్తిని పెట్టవద్దు. కూరగాయలు వడ్డించడం, వంట పాత్రలు లేదా మసాలా దినుసులు వంటి కొన్ని ఇతర వస్తువులను కూడా ఇవ్వమని అతను వారిని కోరాడు. పిల్లవాడు చిన్నచిన్న పనులు చేయడంలో ఆనందిస్తున్నందున, అది సహకార వైఖరిని కూడా సృష్టిస్తుంది. పిల్లలను పండ్లు మరియు కూరగాయలను కడగమని లేదా పొడి వస్తువులను ఎక్కడో వేయమని కూడా అడగండి.

2) స్కావెంజర్ హంట్ స్కావెంజర్ వేటలు ఈ వయస్సు పిల్లలకు ఆనందాన్ని కలిగిస్తాయి. వారికి జాబితా ఇవ్వండి. వస్తువుల కోసం ఇంటి చుట్టూ తిరుగుతారు. ఇది కొంచెం కఠినమైన ఆటలా అనిపిస్తే మీరు వారికి క్లూ ఇవ్వవచ్చు.

3) ఏదైనా తయారు చేయమని వారిని అడగండి శిశువుకు ఖాళీ షూ లేదా టిష్యూ బాక్స్, కాగితం, జిగురు, స్క్రాప్ కలప, పైపు - వీటిలో కొన్నింటిని బుట్టలో ఇవ్వండి. అప్పుడు ఇల్లు, చెట్టు, చిన్న పట్టణం లేదా వారికి నచ్చిన ఏదైనా నిర్మించమని వారిని అడగండి. అతను చాలా కాలం పాటు బిజీగా ఉంటాడు.

4) హోంవర్క్ పెద్దలు చేసే పనిని పిల్లలు ఎప్పుడూ ఇష్టపడతారు. కాబట్టి అతన్ని ఇంటి పనుల్లో బిజీగా ఉంచు. చిన్న బట్టలను చక్కబెట్టుకోమని, సబ్బు అయిపోయినప్పుడు సబ్బును ఉంచమని, ఇంటిని శుభ్రం చేయమని, మీ మంచాన్ని సరిచేయమని మీ బిడ్డను అడగండి.

5) చురుకుగా ఉండండి మనం ఇంట్లో కూర్చొని కేలరీలు తీసుకోవడం లేదు. పిల్లల విషయంలోనూ అదే నిజం. కాబట్టి మధ్యాహ్నం అతన్ని పైకప్పుకు పరిగెత్తేలా చేయండి. స్కిప్పింగ్ లేదా సైక్లింగ్ నేర్పించవచ్చు.

6) పిల్లవాడికి ఇష్టమైన కార్టూన్ పాత్రను చేయమని అడగండి పిల్లలందరికీ ఇష్టమైన కార్టూన్ పాత్ర ఉంటుంది. ఒక రోజు ఆమెకు ఇష్టమైన పాత్రలో దుస్తులు ధరించమని ఆమెను అడగండి. మరింత చదవండి: పిల్లలకు ప్రమాదకరమైన కొన్ని ఉత్పత్తులు, ప్రతి తల్లిదండ్రులు దూరంగా ఉండాలి.

ॐ




పురాణ పాత్రలు

సృష్టికారుడైన ఆ బ్రహ్మను తలచుకోగానే నాలుగు తలల రూపమే గుర్తుకు వస్తుంది. ఈ నాలుగు తలలూ నాలుగు వేదాలకి ప్రతిరూపం అని కొందరంటే, నాలుగు దిక్కులకీ ఆధారం అని కొందరు భావిస్తుంటారు. కానీ ఈ నాలుగు తలలకీ సంబంధించి ఒక ఆసక్తికరమైన కథనం ప్రచారంలో ఉంది. అదేమిటంటే..

## శతరూప

పూర్వం బ్రహ్మ, శతరూప అనే ఒక స్త్రీమూర్తిని సృష్టించాడు. వంద రకాలైన రూపాలను ధరించగల ఆ శతరూపని చూడగానే సాక్షాత్తూ ఆ బ్రహ్మదేవునికే మతి చలించింది. తన కూతురితో సమానురాలు అన్న విషయాన్ని కూడా గ్రహించకుండా బ్రహ్మ చూపు ఆమె మీదే నిలిచింది. ఆమె నాలుగు దిక్కులా సంచరిస్తుంటే ఆమెనే గమనించేందుకు బ్రహ్మకు నాలుగు తలలు ఉద్భవించాయి. వీటికి తోడుగా శతరూప ఊర్ధ్వముఖంగా పయనించేటపుడు, ఆమెనే చూస్తూ ఉండేందుకు ఐదో తల కూడా ఏర్పడింది. ఈ దృశ్యాన్ని చూసిన పరమేశ్వరుడు, బ్రహ్మ చపలచిత్తానికి తగిన దండన విధించాలని అనుకున్నాడట. ఫలితం! శివుడు తన త్రిశూలంతో బ్రహ్మదేవుని ఐదో శిరసుని ఖండించివేశాడు. అలా ఖండించబడిన బ్రహ్మకపాలం బదరీనాథ్ క్షేత్రం దగ్గర పడిందని అక్కడి ప్రజలు నమ్ముతారు. ఆ స్థలంలో కనుక పూర్వీకులకు పిండప్రదానాలు చేస్తే అధిక ఫలితం వస్తుందని భావిస్తారు.

## మరో కథ!

శతరూపకి సంబంధించిన కథ విస్తృత ప్రచారంలో ఉన్నప్పటికీ, బ్రహ్మ ఐదో తల గురించి మరో కథ కూడా చెబుతారు. ఒకనాడు బ్రహ్మవిష్ణువులలో ఎవరు గొప్ప అన్న వాదన బయలుదేరింది. ఆ వాదానికి విరుగుడుగా, శివుడు ఒక పరీక్షను పెట్టాడట. తాను ఒక లింగ రూపంలో ఉంటాననీ, ఎవరైతే ఆ లింగపు అంచుని చేరుకోగలుగుతారో వారు గొప్పవారన్నదే ఆ పరీక్ష సారాంశము. ఆ పరీక్షకు బ్రహ్మ, విష్ణువులు ఇద్దరూ కూడా సరేనన్నారు.

పరమేశ్వరుడు చెప్పినట్లుగానే ఆద్యంతరహితమైన ఒక లింగరూపంలో వెలిశాడు. అంతట బ్రహ్మదేవుడు హంస రూపంలో ఆ లింగాకారపు పైభాగాన్ని గుర్తించేందుకు ఎగిరిపోగా, విష్ణుమూర్తి వరాహ రూపంలో నేలని తవ్వుకుంటూ లింగపు అడుగుభాగాన్ని చేరుకునేందుకు సిద్ధపడ్డాడు.

# మన ఆచారాలు

## హిందు సాంప్రదాయ వివాహాలలో ఏడు అడుగుల అర్థం ఇదే ....!!!



వివాహ సమయంలో దంపతుల చేత ఏడు అడుగులు వేయిస్తారు. హోమం చుట్టూ వేసే ఆ ఏడు అడుగులనే సప్తపది అంటారు. సప్తపదిలో వేసే ప్రతి అడుగుకు ఒక అర్థముంది. తొలి అడుగు తమ జీవితాలకు అవసరమైన ఆర్థిక శక్తి సాధనకు, రెండవ అడుగు ఆరోగ్యకర ఆధ్యాత్మిక చింతనకు, మూడవ అడుగు ధర్మబద్ధ ఆర్థిక సంపాదన కొరకు, నాల్గవ అడుగు విజ్ఞాన సముపార్జనకు, ఆనంద, ప్రేమ, గౌరవాలకు, ఐదవ అడుగు సంతానం పొంది వారి బాధ్యత తీసుకుంటామని, ఆరవ అడుగు తమ చర్యలపై నియంత్రణ సాధనకు, ఏడవ అడుగు ఒకరికోసం మరొకరిగా కలకాలం బతుకుతామనే వేయిస్తారు. మొత్తం జీవితానికి అవసరమయిన అంశాలన్నింటిని ఈ ఏడు అడుగుల్లోకి ఇమిడ్చి ప్రామాణికంగా రూపొందించడాన్నే సప్తపది అని అంటారు.

## ఎవరు ఎవరికి గురువులు.. ఎవరు ఎవరికి ఏం చెప్పారు?

ఈ సృష్టికి మూల విరాట్టుగా భావించే బ్రహ్మ తన కుమారుడైన నారదునికి శ్రీమద్రామాయణ కథ మొత్తాన్ని చెప్పాడు. కొడుకు అయిన కపిలుడు తన తల్లి అయిన దేవహుతికి సాంఖ్య యోగాన్ని వివరించాడు. భర్త అయిన శంకరుడు తన భార్య అయిన పార్వతీదేవికి వేదాంత రహస్యం చెప్పాడు. బావ అయిన శ్రీకృష్ణ పరమాత్ముడు తన బావమరిది అయిన అర్జునునికి గీత సారాంశం మొత్తం చెప్పాడు. మరణానికి భయపడని శుకుడు మరణభయంతో ఉన్నటువంటి పరీక్షిత్తునికి ఆధ్యాత్మ విద్యను వివరించాడు.

అలాగే, జగద్గురువైన నారాయణుడు తన శిష్యులైన సన్యాసులందరికీ మోక్షవిద్యను చెప్పాడు. తనకొక్కనికే చెప్పిన మంత్రాన్ని రామానుజుల వారు వినబడేంత దూరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వినిపించేలా ఆ మంత్రాన్ని చెప్పాడు. ఇక్కడ వీరు వారు అనే తేడాలేకుండా తమకు తెలిసిన విద్యను శిష్యులుగా భావించిన వారికి తెలియజెప్పారు.

## శివునికి మాత్రమే అభిషేకం చేస్తారు...మిగతా దేవుళ్ళకు చేయరు ఎందుకని?

అభిషేక మంటే శివునికి అమావాస్య పూర్వకంగా నమక, చమక, పురుషసూక్త మంత్రాలతో చేసేది. శివుడు అభిషేక ప్రియుడు. ఆయనకు ఏకాదశ (పదకొండు సార్లు నమకం చెబుతూ) రుద్రాభిషేకం చేస్తారు. పద కొండుసార్లు కుదరకపోతే ఏకవారం చేయవచ్చు. శివునికి చేసేదే అభిషేకం. మిగిలిన దేవీదేవతలకు మంత్రపూతంగా స్నానం చేయించడం జరుగుతుంది. ఆయా దేవతలకు చేసే పదహారు రకాల ఉపచారాలలో స్నానం కూడా ఒకటి.

జానకీ శోక నాశనుడు ఆంజనేయుడు. ఆయనకు మొల్ల,




పొన్న పువ్వు, మొగలి, పొగడ, నంది వర్ధనము, మందారము, కడిమి, గజనిమ్మ, పద్మము, నల్లకలువ, ఎర్ర గన్నేరు, సన్నజాజి, మల్లె, గులాబి, మోదుగ, సంపంగి, కనకాంబర, ములుగోరింట, మెట్ట తామర, పొద్దు తిరుగుడు పువ్వులంటే చాలా ఇష్టం

అలాగే మంకెన, బండికెరి వెంద, అడవిమల్లె, కొండగోగు దింటెన, జిల్లేడు, సురపున్నాగ, కుంకుమ పువ్వు, మద్ది, సువర్ణ పుష్పం, గౌరీ మనోహారం వంటి పుష్పాలతో పూజించే వారికి సకల సంపదలు చేకూరుతాయని విశ్వాసం.

ఇంకా పసుపు, అక్షింతలు, తిరుమారేడు, నేరేడు, రుద్ర జడ, తులసి, మాచిపత్రి, ఎర్రకలువ, గోరింట, ఉత్తరేణి, తమలపాకులంటే ఆంజనేయ స్వామికి ఇష్టమని పండితులు అంటున్నారు. ఈ పుష్పాలతో స్వామిని పూజించే వారికి అనుకున్న కార్యాలు సిద్ధిస్తాయని వారు చెబుతున్నారు.

ॐ

# వాస్తు శాస్త్రం

# సంతోషకరమైన జీవితానికి వాస్తు..!




( గత మాసం తరువాయి )

## ఫెంగ్షూయ్.. అందమైన జీవితం

ప్రాథమికంగా చేయవలసిన పనులు కొన్ని ఉన్నాయి. ఇంట్లోకి ప్రవేశించే మార్గంలో చెత్త లేకుండా, కిక్కిరిసినట్టు సామాన్లు లేకుండా చూసుకోవాలి. ఎందు కంటే ఈ మార్గం ద్వారానే ప్రాణ శక్తి ఇంట్లోకి ప్రవేశిస్తుంది. కనుక అక్కడ బాగా విశాలంగా, వెలుతురు వచ్చేలా చూసుకోవాలి. అలాగే ప్రధాన ద్వారం ఎదుట అద్దాన్ని పెట్టవద్దు. ఎందుకంటే ఇది ప్రాణశక్తిని బయటకు పంపేలా చేస్తుంది.

ఇక డ్రాయింగ్ రూంకు వేసే రంగులు లేతవిగా, ఆహ్లాదం కలిగించేవిగా ఉండాలి. పేసల్ కలర్స్ అద్భుతంగా ఉంటాయి. అలాగే డ్రాయింగ్ రూంలో తివాచీ పరిచేటప్పుడు కూడా దిక్కులను గమనించాలి. మీరు ఉండే ఇల్లు ఏ ముఖంగా ఉన్నదో దానిని బట్టి రంగును ఎంపిక చేసుకోవడం మంచిది. ఫెంగ్షూయ్ నిపుణులను సంప్రదిస్తే వారు సరిపోయే రంగులను సూచిస్తారు.

ఫెంగ్షూయ్ని నమ్మి నా నమ్మకపోయినా ఆరోగ్యవంతంగా జీవించాలంటే గదులను పరిశుభ్రంగా ఉంచుకోవడం అవసరం. అలాగే గదులలో సామాను కిక్కిరిసినట్టు లేకుండా అందంగా సర్దుకోవడం వల్ల మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. ఆరాటంగా ఉండాలన్న ఆసక్తితో పెద్ద పెద్ద ఫర్నిచర్ను తెచ్చి మనం ఎటూ కదిలే వెసులుబాటు లేకుండా సర్దుకోవడం వల్ల వచ్చేది చికాకు తప్ప మరింకేమీ కాదు. అక్కడక్కడ అద్దాలను పెట్టుకోవడం, చక్కటి చిట్టిపొట్టి చేపలను పెంచుకోవడం వంటివి చేయడం వల్ల ఇళ్ళు కళాత్మకంగా కనిపిస్తుందే తప్ప వాటిల్లే నష్టం ఏమీ ఉండదు. ఇక విండ్చైమ్స్ అంటారా? అది నమ్మకం లేనప్పుడు లేకపోయినా పర్లేదు. కానీ ఇంట్లోకి గాలి వెలుతురు బాగా ప్రసరించేలా సామాను అడ్డం పడకుండా, మూలల్లో చెత్తలేకుండా చూసుకోవడం మంచిది.

హేతుబద్ధంగా చూసుకున్నా మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండాలి. అయితే వ్యక్తులు తమ జీవితాలను సుఖమయం చేసుకోవాలనే ఉద్దేశంతోనే పెద్దలు వాటిని సంప్రదాయాలుగా మలిచారు. ఇంటి ముందు ఊడ్చుకొని ముగ్గేసుకోవాలన్న దాని దగ్గర నుంచి ఇంట్లో చెత్త లేకుండా, సామాన్లు కిక్కిరిసి లేకుండా చూసుకోవాలనే మాట వరకూ అన్నింటి వెనుకా ఉన్నవి శాస్త్రీయ కారణాలే. ఆ మాత్రం మనం గ్రహిస్తే మనకే మేలు.

(సశేషం)




# శ్రావణ మాసం ద్వాదశ రాశుల గోచార ఫల విశేషములు

**13-08-2026 నుండి 11-09-2026 వరకు**

## మేష రాశి

ఈ మాసంలో గృహ అవసరాలకు, వివిధ శుభ కార్యములకు సంబంధించిన శారీరక శ్రమ అధికం అవుతుంది. మీపై బాధ్యతలు పెరుగును. గృహంలో నూతన సౌకర్యాలు ఏర్పాటు చేయుదురు. ధనాదాయం సామాన్యంగా ఉంటుంది. ఈ మాసంలో మేషరాశి కి చెందిన విద్యార్థులు విదేశీ జీవన సంబంధిత విషయాలలో అనుకూలమైన ఫలితాలు పొందుతారు. అన్ని రకముల వ్యాపారాదులు సామాన్యంగా కొనసాగును. ఈ మాసంలో తృతీయ వారం భాత్రు వర్గం వారికి అంత మంచిది కాదు. ప్రభుత్వ ఉద్యోగ రంగములోని వారికి ఒక శుభవార్త లభిస్తుంది. ఈ మాసం చివరి వారంలో నిరుద్యోగుల ఉద్యోగ అన్వేషణ ముగియును. ఆరోగ్య విషయాలు తృప్తికరంగా ఉండును. ఈ మాసంలో 7, 10, 14, 25 తేదీలలో తేలికగా మనోవ్యాకులత పొందే సంఘటనలు ఎదుర్కొందురు. ఉద్యోగ జీవనంలో ఆందోళనకర పరిస్తితులు ఎదురగు సూచనలు ఉన్నవి. ఈ రోజులలో ఆలోచనా బలం తగ్గుతుంది.

## వృషభ రాశి

ఈ మాసంలో వ్యాపారాదులు బాగానే ఉండును. అన్ని వర్గముల వారికి ఈ మాసంలో ధనాదాయం ఆశించినంత లభించును. సోదర వర్గం వారికి మీ సహాయ సహకారములు అవసరమగును. నూతన స్నేహాలు , పరిచయాలు ఏర్పడును. ఆకస్మిక ప్రయాణాలు చేయవలసి వస్తుంది. గృహంలో మీ అభిరుచికి తగిన విధంగా మార్పులు చేసుకొందురు. బ్యాంకు ఋణాలు తీర్చివేస్తారు. కోర్టుకేసులందు మీకు అనుకూలమైన తీర్పులను పొందుతారు. ఉద్యోగ జీవనంలో ఉన్నతాధికారులతో సమావేశాలు కలసివచ్చును. గత మాసాలలో ఉద్యోగాలు కోల్పోయిన వారు ఈ మాసంలో అంది వచ్చే ఎంతటి చిన్న అవకాశాన్ని అయినా అందిపుచ్చుకోవడం మంచిది. మొండి పట్టుదలను విడిచి పెట్టుట మంచిది. మీ కుటుంబంలో పోగొట్టుకున్న గౌరవ మర్యాదలు తిరిగి లభించును. కొన్ని స్వ విషయాలు ఇతరులకు తెలియకుండా రహస్యంగా ఉంచుట మంచిది. ఈ మాసంలో 7 వ తేదీ నుండి 16 వ తేదీ మధ్య చేయు ఉద్యోగ ప్రయత్నాలు ఫలించును.

## మిథునరాశి

ఈ మాసంలో ధనాదాయం బాగుంటుంది. అన్ని విధములైన కోర్టు సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉండును. మహిళలను శిరోవేదనకు సంబందించిన సమస్యలు తరచుగా బాధించును. ఉద్యోగ జీవనంలో ప్రమోషన్లు ఆశించవచ్చు . పని చేయు కార్యాలయంలో మీ తోటి ఉద్యోగుల నుండి చక్కటి సహాయ సహకారాలు లభిస్తాయి. నూతన విషయాల పట్ల అవగాహన పెంచుకొనగలుగుతారు. సమయాన్ని లాభాపూరితంగా గడిపెదరు. నిర్దేశించుకున్న ఆర్థిక లక్ష్యాలను చేరుకోనగలరు. వ్యక్తిగత జీవనంలో చక్కటి సంతోషాలు పొందుతారు . మాసాంతానికి వెన్నుపూస సంబంధ ఆరోగ్య సమస్య కుదుటపడుతుంది. ఈ మాసంలో 10 వ తేదీ నుండి 18 వ తేదీ మధ్య చేయు ప్రయాణాలు లాభిస్తాయి. చివరి వారంలో వ్యాపార వర్గం వారికి అధిక ధనాదాయం లభిస్తుంది. ఈ మాసంలో 23, 24 మరియు 25 తేదీలలో పిత్రు వర్గం వారికి ఆరోగ్య పరంగా మంచిది కాదు.

## కర్కాటక రాశి

ఈ మాసంలో కుటుంబ సభ్యులు మీ వ్యక్తిత్వాన్ని ప్రశ్నించే పరిస్థితులు ఎదురవుతాయి. కుటుంబంలో నూతన వ్యక్తుల చేరిక అహంభావానికి సంబందించిన ఇబ్బందులకు దారితీస్తుంది. పరిస్థితులకు అనుగుణంగా మీ మనోభావాలను మార్చుకోవడం నేర్చుకుంటారు. ఉద్యోగ కార్యాలయంలో మీ పట్ల వ్యతిరేక భావన కలిగిన వ్యక్తులతో జాగ్రత్త అవసరం. అతిగా దయాదాక్షిణ్యాలు ప్రదర్శించి ఇబ్బందులు కోరి తెచ్చుకుంటారు. ఈ మాసంలో ధనాదాయం సామాన్యం. వ్యాపార వర్గం వారికి ధనాదాయం తగ్గుతుంది. ఆశించిన స్థాయిలో వ్యాపారం ఉండదు. మాస

ద్వితీయ భాగంలో (16 వ తేదీ తదుపరి) ప్రయత్నించు వివాహ ప్రయత్నాలు విజయవంతం అవుతాయి. ఈ మాసంలో జల ప్రయాణాలు చేయువారు జాగ్రత్తగా ఉ ండాలి. సాధ్యమైనంత వరకు జల సంబంధ ప్రయాణాలు లేదా జల సంబంధ సాహసోపేతమైన కార్యములను వాయిదా వేయుట మంచిది.

## సింహరాశి

ఈ మాసంలో వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోనుటకు అవసరమైన వాతావరణం ఏర్పడుతుంది. ఉద్యోగ జీవనంలో మార్పు కొరకు చేయు ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ముఖ్యంగా విదేశీ ఉద్యోగ ప్రయత్నాలు చేయువారికి చిరకాల వాంఛ తీరును. గృహంలో శుభకార్య సంబంధ కోలాహలం నెలకొంటుంది. వ్యవసాయదారులకు పశుదాన్య వృద్ధి, వ్యవసాయ ఆధారిత ధన సంపదలు. పుబ్బా నక్షత్ర జాతకులకు ద్వితీయ తృతీయ వారాలలో శారీరక అనారోగ్యం, ఫలితం లేని శ్రమ, కార్యములందు ఆటంకములు, ఒత్తిడితో కూడిన జీవనం ఎదురగును. ముఖ్యంగా స్త్రీలకు కుటుంబ విలువలు నిలపెట్టుకోవడానికి ఒంటరి పోరాటం చేయవలసిన పరిస్టితులు ఉన్నవి. మీ ఉన్నతమైన విలువలే మీ అభివృద్ధికి అడ్డురావచ్చును. చివరి వారంలో నిర్దేశించుకున్న మొత్తం కన్నా అధిక ఖర్చులు ఎదురగుట మానసిక చికాకును కలిగించును. వైవాహిక సంబంధ విషయాలు నిరాశ కలిగించును. వ్యాపార వ్యవహారాలు సామాన్యంగా కొనసాగును.

## కన్య రాశి

ఈ మాసంలో వ్యక్తిగత జీవిత విషయాలలో అశాంతి, అసంతృప్తి కలిగించు సంఘటనలు ఎదురగును. సొంత మనుష్యలతో చికాకులు ఎదురగుట మానసిక ఆవేదనను ఏర్పరచును. జీవిత భాగస్వామి ఆరోగ్య విషయాలు ఆందోళన కలిగించును. ఈ మాసంలో ధనాదాయం సామాన్యంగా ఉంటుంది. భూమి లేదా గృహం వంటి స్థిరాస్థి కొనుగోలు విషయాలకు ఈ మాసం మంచిది కాదు. ఇంద్రియ నిగ్రహం కొరకు ఆధ్యాత్మిక మార్గం అవసరం అవుతుంది. కుటుంబ సంబంధ వసతుల కల్పనకు వ్యయం చేయుదురు. నూతన ఆలోచనలను కార్యరూపంలో పెట్టుటకు కూడా ఇది మంచి సమయం కాదు. ఈ మాసంలో కన్యారాశి వారు ముఖ్యమైన నిర్ణయాలను వాయిదా వేయుట మంచిది. కుటుంబ పెద్దలతో మాటలందు జాగ్రత్త అవసరం. ఈ మాసంలో 14, 15, 18 తేదీలు అనుకూలమైనవి కావు.

## తులా రాశి

ఈ మాసంలో కూడా కెరీర్ పరంగా పని భారం అధికమగును. ఆరోగ్య విషయాలలో మరియు ఆహారపు అలవాట్ల పట్ల జాగ్రత్త అవసరం. అహంకార తత్వమును విడిచిపెట్టాలి. చేతికి అందివచ్చిన సంతానం వలన మీ ఆర్థిక ఋణ భారం తగ్గుతుంది. జీవిత భాగస్వామి తరపు బంధువలతో పంతానికి పోకుండా ఉండుట మంచిది. ఈ మాసంలో ధనాదాయం కొంచెం తగ్గును. ఫలితం లేని ప్రయాణాలు చేయవలసి వస్తుంది. ఈ మాసంలో 26 వ తేదీ నుండి 30 వ తేదీ వరకూ ఆశించిన శుభ ఫలితాలు ఏర్పడును. అన్ని రకముల శుభకార్య సంబంధ ప్రయత్నాలకు ఇది మంచి కాలం.

## వృశ్చిక రాశి

ఈ మాసంలో నూతన అవకాశములు లభించును. వీసా సంబంధిత విషయాలలో ఆటంకాలు తొలగిపోవును. ఉద్యోగ వ్యాపారాలలో సామాన్య ఫలితాలు పొందుతారు. గృహంలో నిర్మాణ సంబంధ మార్పులకు ధన వ్యయం అగును. ద్వితీయ వారంలో వ్యాపార వర్గం వారికి ఆకస్మిక లాభములు ఏర్పడును. నూతన ఆలోచనలు కలసి వచ్చును. తృతీయ వారంలో సంపాదన మరియు ఖర్చు రెండూ చాలా పెద్ద సంఖ్యలో ఉండును. చివరి వారంలో పాత రుణాలను వసూలు చేసుకోగలుగుతారు. ఈ మాసంలో 8, 9, 10, తేదీలు సకల ప్రయత్నాలలో మంచి అనుకూల ఫలితాలను కలిగించును.

## గాయత్రి మంత్రం

**మంత్రం:** ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

**ఉపయోగం:** బుద్ధిని తేజోమయం చేయడానికి, మనసుకి మంచి ఆలోచనలు కలగడానికి ప్రతిరోజూ ఉదయం దీన్ని పఠిస్తారు.

## ధనుస్సురాశి

ఈ మాసంలో పెద్ద వయస్సు వారికీ రక్త సంబంధ ఆరోగ్య సమస్యలు అధికం అగును. వైవాహిక జీవన సౌఖ్యం ఉండదు. అన్యస్త్రీ సంభోగముల వలన ఆరోగ్య మరియు ఆర్ధిక ఇబ్బందులు ఎదుర్కోను సూచనలున్నాయి. ధనాదాయం సామాన్యంగా ఉంటుంది. ఉత్తరాషాడ నక్షత్ర జాతకులు గృహంలో అలంకరణ సంబంధ మార్పులు చేయగలుగుతారు. మహిళల మనోధ్యైర్యం పెరుగును. తమ ఇష్టా ఆయిష్టాలను నిర్భయంగా తెలియచేయగలుగుతారు. యువకులకు పోగొట్టుకున్న పేరు ప్రతిష్టలు తిరిగి పొందుటకు అవకాశములు లభించును. మాట చాతుర్యంతో పనులను పూర్తీ చేసుకోగలరు. కోర్టు వ్యవహారాలు సానుకూలంగా ముగియును. వ్యాపార వర్గం వారికి మాత్రం ఈ మాసం చివరి రెండు వారములు లాభదాయకంగా ఉంటుంది మరియు అనుకోని విధంగా అదృష్టం కలిగి భారీ వ్యాపార అవకాశములు పొందగలుగుతారు. ఈ మాసంలో 8, 12, 15, 20, 28 వ తేదీలలో నిర్వహించు ఆర్ధిక లావాదేవీలలో జాగ్రత్తగా ఉండవలెను.

## మకర రాశి

ఈ మాసంలో సామాన్య ఫలితాలు ఏర్పడును. ఆరోగ్య పరంగా జీర్ణకోశం సరిగా పనిచేయకపోవుట, చర్మ వ్యాధులు వంటి సమస్యలు ఏర్పడును. ఉత్తరాషాడ నక్షత్ర జాతకులు జల సంబంధ ప్రయాణాలు చేయవలసి వచ్చిన జాగ్రత్త వహించవలెను. అదేవిధంగా మత్స్యకారులకు కూడా ఈ మాసం అనుకూలమైనది కాదు. ద్వితీయ తృతీయ వారాలలో ఆర్ధిక లావాదేవీలు ఆశించిన లాభాలను కలుగచేయవు. మాసాంతానికి కుటుంబ విషయాలలో ఆశిస్తున్న వర్తమానాలు అందుకుంటారు. ఈ మాసంలో మీ మానసిక ప్రవృత్తి గంటకొక రీతిగా మారుటకు సూచనలు ఉన్నవి. కావునా ముఖ్య నిర్ణయాలు తీసుకోనుటలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొనుట ఉత్తమం. శీఘ్ర కోపము తెచ్చుకొను స్వభావమును కూడా విడనాడాలి. ఈ మాసంలో శ్రీ కనక దుర్గా దేవి అమ్మవారి శతనామావళి నిత్యం పటించుట మంచిది. సమస్యల నుండి ఆ జగన్మాత అనుగ్రహం వలన బయటపడుదురు.

## కుంభ రాశి

ఈ మాసంలో బాధ్యతలు పెరిగినప్పటికీ ఆర్ధికంగా సమస్యలు ఎదురైనా ఎటువంటి విఘాతం లేకుండా భాద్యతలు పూర్తీ చేయగలరు. శతభిషా నక్షత్ర జాతకులకు ఆధ్యాత్మిక వేత్తల పరిచయ భాగ్యం ఏర్పడును. ఈ మాసంలో ధనాదాయం సామాన్యంగా ఉంటుంది. మాతృ వర్గీయులతో చిన్న సమస్య ఏర్పడవచ్చును. ఈ మాసంలో ప్రధమ , ద్వితీయ వారాలలో ఏదో ఒక కొత్త సమస్యలు ఏర్పరచుకొందురు. తృతీయ వారం నుండి దీర్ఘకాలిక కోరికలను నేరవేర్చుకోగలరు. పిల్లలకు కావలసిన సౌకర్యాలను ఏర్పరుస్తారు. మాసాంతంలో సంతృప్తికర ఆహారం భుజిస్తారు. ఈ మాసంలో 2 వ తేదీ నుండి 8 వ తేదీ మధ్య కాలం సొంత భూ లేదా గృహ సంబంధ ప్రయత్నాలకు అనుకూలమైనది.

## మీన రాశి

ఈ మాసం కూడా మిశ్రమ ఫలితాలను కలిగించును. చెడు ఆలోచనలు ఏర్పడుతూ ఉండుట వలన మనసు నిలకడగా ఉండదు. మానసిక ఆందోళన తగ్గించుకొనుట కొరకు వైద్య సహాయం అవసరమగును. ఈ మాసంలో ధనాదాయం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలలో ఉద్రిక్తతలు ఎదుర్కొంటారు. తలపెట్టిన ప్రయత్నాలలో విఘ్నములు ఎదురగుతూ ఉంటాయి. మీకు ఉన్న పని నైపుణ్యానికి తగిన గుర్తింపు లభించదు. చివరి వారం నుండి పరిస్థితులలో అనుకూల మార్పు వస్తుంది. ఈ మాసంలో 7 నుండి 11 వ తేదీల మధ్య తలపెట్టు వివాహ ప్రయత్నాలు విజయవంతం అవుతాయి. ఇతరుల అభిప్రాయాలు సావధానంగా స్వీకరించడం వలన లాభపడతారు.

### హనుమాన్ చాలీసా..

మీ జీవితంలో ఏవైనా మార్పులను చూడాలనుకుంటే లేదా జీవితంలో అన్ని రకాల ఆందోళనల నుంచి విముక్తి పొందాలంటే సంపూర్ణమైన హనుమాన్ చాలీసాను ఆరు నెలల పాటు ప్రతిరోజూ 11 సార్లు చదవాలి. ఇలా చేయడం వల్ల మీ జీవితంలో ఎదురయ్యే ప్రతికూలతలన్నీ తొలగిపోతాయి.



## శ్రావణ మాసంలో గ్రహాల మహా మార్పు – అదృష్టం చూడబోతున్న 6 రాశులు, వివరాలు

**ఈ** శ్రావణ మాసంలో సూర్యుడు, బుధుడు, శుక్రుడు, కుజుడు సహా పలు గ్రహాల సంచారం మారనుంది. ఈ గ్రహాల కలయిక వల్ల 6 రాశుల వారికి అపారమైన ధనలాభం, ఉద్యోగాల్లో పురోగతి కలగనుంది. హిందూ సంప్రదాయంలో శ్రావణ మాసానికి అత్యంత పవిత్రమైన స్థానం ఉంది. పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన ఈ మాసం కేవలం ఆధ్యాత్మికంగానే కాకుండా, జ్యోతిష్య శాస్త్రం పరంగా కూడా ఈసారి ఎంతో ప్రత్యేకతను సంతరించుకోనుంది. ఈ పవిత్ర మాసంలో అనేక గ్రహాలు తమ గమనాన్ని మరియు రాశులను మార్చబోతున్నాయి. బుధుడి తాత్కాలిక సంచారం, శుక్ర, అంగారక (కుజ) గ్రహాల రాశి పరివర్తనం, నెల మధ్యలో సూర్యుడు సింహ రాశిలోకి ప్రవేశించడం వంటి కీలక మార్పులు చోటుచేసుకుంటాయి. అదే సమయంలో శని గ్రహం శ్రావణ మాసమంతా తిరోగమనంలోనే పయనిస్తుంది.

ఈ అరుదైన గ్రహాల కదలికలు మొత్తం 12 రాశులపై తమ ప్రభావాన్ని చూపుతాయి. అయితే.... ఈ శ్రావణ మాసంలో చోటుచేసుకునే గ్రహాల మార్పుతో ప్రధానంగా 6 రాశుల వారికి అత్యంత శుభఫలాలు అందుతాయని ప్రముఖ జ్యోతిష్య పండితులు నరేంద్ర ఉపాధ్యాయ్ వెల్లడించారు. మేషం, కర్కాటకం, సింహం, తుల, వృశ్చికం, ధనుస్సు రాశుల వారికి ఈ సమయం ఎంతో అనుకూలంగా ఉండబోతోంది.

**మేష రాశి :** ఈ రాశి వారికి శ్రావణ మాసం అద్భుతమైన ప్రయోజనాలను ఇస్తుంది. ఉద్యోగస్తులకు ఆఫీసులో కొత్త బాధ్యతలు దక్కుతాయి. వ్యాపారస్తులకు నూతన అవకాశాలు కలిసి వస్తాయి. లీగల్‌గా లేదా ఇతర రూపాల్లో నిలిచిపోయిన పాత బాకీలు, డబ్బులు తిరిగి చేతికి అందుతాయి.

**కర్కాటక రాశి :** ఈ రాశి వారికి ఈ మాసం తీవ్ర ఉపశమనాన్ని కలిగిస్తుంది. కుటుంబంలో సుఖ సంతోషాలు నెలకొంటాయి. ఉద్యోగంలో మీరు పడే కష్టానికి తగిన ప్రతి ఫలం దక్కుతుంది. ఆర్థిక పరిస్థితి మునుపటి కంటే గణనీయంగా మెరుగుపడుతుంది.

**సింహ రాశి :** ఈ రాశి వారిలో ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుంది. కెరీర్‌లో ఊహించని పురోగతిని సాధిస్తారు. ఉన్నతాధికారుల నుంచి పూర్తి మద్దతు లభిస్తుంది. కొత్త ప్రాజెక్టులు, ప్రణాళికలు ప్రారంభించడానికి ఇది అత్యంత అనుకూలమైన సమయం.

**తులా రాశి :** ఆర్థికపరంగా, కెరీర్ పరంగా తులా రాశి వారికి అనేక శుభవార్తలు అందుతాయి. సుదీర్ఘకాలంగా నిలిచిపోయిన పనులు పూర్తవుతాయి. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**వృశ్చిక రాశి :** ఈ రాశి వారు శ్రమకు తగిన ఫలితాన్ని పొందుతారు. ఉద్యోగం మారాలని ఆలోచిస్తున్న వారికి అద్భుతమైన అవకాశాలు వస్తాయి. వ్యాపారంలో లాభాలు పుంజుకుంటాయి. పాత వివాదాలు, కోర్టు సమస్యలు సమసిపోతాయి.

**ధనుస్సు రాశి :** ఈ రాశి వారికి అదృష్టం తలుపు తడుతుంది. కొత్త ఉద్యోగం, సుదూర ప్రయాణాలు లేదా నూతన వ్యాపారాలు ప్రారంభించడానికి యోగం ఉంది. ఆర్థిక విషయాల్లో ఆశించిన ఫలితాలు లభిస్తాయి.

శ్రావణ మాసంలో పరమశివుడిని నిష్ఠతో ఆరాధించడం, రోజూ శివలింగానికి జలాభిషేకం చేయడం, మహామృత్యుంజయ మంత్రాన్ని జపించడం వల్ల గ్రహదోషాలు తొలగిపోతాయి. శివానుగ్రహంతో సకల శుభాలు కలుగుతాయి. ॐ




# యోగాభ్యాసం

## ఆహారం

ప్రాచీనకాలంలో మనిషి జీవనం ప్రకృతి మీద ఆధారపడి వుండేది. శరీర స్థితి. శరీరస్థితిని బట్టి క్రియల్ని మలిచి మునులు, ఋషులు, యోగులు, యతీంద్రులు పలుయోగాసనాలు కనిపెట్టి, వాటిని తాము ఆచరణలో పెట్టి, తరువాత ప్రపంచానికి అందించారు. ప్రాచీన కాలంలో 84 లక్షల ఆసనాలు వేసేవారని ప్రతీతి. తరువాత అవి 84 వేలకు తగ్గిపోయాయి. యిప్పుడు మరీ తగ్గిపోయాయి. ఆరోగ్యానికి ఏ ఏ ఆసనాలు అవసరమో తెలుసుకొని, నిపుణుల సలహాగైకొని ఆ ఆసనాలు ప్రతి రోజూ వేయడం మంచిది. ఆసనాలతో బాటు సూర్య సమస్కార ఆసనాలు కూడా ప్రతి రోజూ వేయడం అలవాటు చేసుకుంటే ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. యోగాసనాలు వేసే సాధకులు, యోగాసనాలకు సంబంధించిన నియమాలు తెలుసుకొని వాటిని ఆచరణలో పెట్టడం మంచిది.

## పాటించవలసిన నియమాలు

1) ప్రాతఃకాలం త్వరగా లేచి చెంబెడు మంచినీళ్ల త్రాగాలి. మలమూత్ర విసర్జన చేసి, ముఖం కడుక్కొని, చన్నీటితో స్నానం చేసి, తరువాత యోగాసనాలు ప్రారంభించాలి. ఆరోగ్యం సరిగా లేనప్పుడు, చలి ఎక్కువగా వున్నప్పుడు గోరు వెచ్చని నీటితో స్నానం చేయవచ్చు. ఉదయంపూట కుదరకపోతే మధ్యాహ్నం గాని లేక సాయంత్రం గాని ఆసనాలు వేయవచ్చు.

2) స్నానం చేయకుండా కూడా ఆసనాలు వేయవచ్చు. కాని ఆసనాలు వేసిన తరువాత కొద్దిసేపు ఆగి స్నానం చేయాలి.

3) యోగాసనాలు పరగడుపున పేయాలి. ఒక వేళ ఆహారం తీసుకుంటే 4 గంటలసేపు ఆగి ఆసనాలు పేయాలి. తేలికగా టిఫిన్ తీసుకుంటే 2 గంటల సేపు ఆగి తరువాత ఆసనాలు వేయవచ్చు.

4) తెరపగాలిలో, సమతలంగా వున్నచోట, వెలుగు వచ్చేచోట ఆసనాలు వేయాలి. పెనుగాలిలో వేయకూడదు.

5) శరీరం మీద దుస్తులు కొద్దిగాను, వదులుగాను ధరించాలి. స్త్రీలు కూడా తక్కువ దుస్తులు ధరించాలి. కురాపైజామా ధరిస్తే మంచిది.

6) ఆసనం వేస్తున్నప్పుడు మాట్లాడ కూడదు. ముక్కుతో గాలి పీల్చాలి. వదలాలి. నోరుమూసి వుంచడం మంచిది.

7) ఒట్టినేల మీద లేక గచ్చు మీద ఆసనాలు పేయకూడదు. తివాచీ, దుప్పటి, మంచి వస్త్రం, కంబళీ వీటిలో ఏదైనా నేలమీద పరిచి దానిమీద ఆసనాలు పేయాలి.

8) గర్భిణీ స్త్రీలు మూడో నెల వరకు ఆసనాలు పేయకూడదు. తరువాత 7వ నెల వరకు సమర్థులైన యోగ నిపుణుల సలహా ప్రకారం తేలిక ఆసనాలు పేయవచ్చు. బహిషులేక రజస్వల అయిన స్త్రీలు యోగసనాలు వేయకూడదు. ఆపరేషన్ చేయించుకున్న లేక గుండె జబ్బుల వంటి పెద్ద వ్యాధులు వున్న స్త్రీలు పురుషులు నిపుణుల సలహా తీసుకొని ఆసనాలు వేయాలి.

9) యోగాసనాలు వేస్తున్నప్పుడు తొందర పడకూడదు. శరీర అవయవాలకు ఎక్కువ శ్రమగాని, వత్తిడిగాని కలుగకూడదు.

10) ఆసనాలు వేసే ముందు, వేసిన తరువాత రెండు అరచేతులతో ముఖం, శరీరం ఒక్క సారి పూర్తిగా నిమరడం అవసరం. ఆసనాలు వేసిన తరువాత కొద్ది సేపు శవాసనం వేసి విశ్రాంతి తీసుకుంటే మంచిది.

11) ప్రతి రోజూ నియమ ప్రకారం ఆసనాలు వేయడం అవసరం. మధ్య మధ్యన మానడం మంచిది కాదు.

12) ఆసనాలు పేస్తున్నప్పుడు మనస్సును పూర్తిగా దాని మీదనే కేంద్రీకరించాలి. ఆసనాలు చేసేటప్పుడు మస్తిష్కాన్ని నియంత్రణలో వుంచడం అవసరం.

13) ప్రశాంతమైన మనస్సుతో ఆసనాలు వేయాలి. నిరాశ, నిస్సత్తువ, భయం, విచారం, ఆవేదనలతో మనస్సు నిండివున్నప్పుడు ఆసనాలు వేయకూడదు. ఆ సమయంలో శవాసనం వేసి విశ్రాంతి తీసుకోవడం మంచిది.

14) ప్రారంభంలో ఏ ఆసనమైనా యథాశక్తి కొద్ది సెకండ్ల పైనే వేయాలి. అలవాటు అయిన తరువాత సమయాన్ని పెంచవచ్చు.

15) ఆసనాలు వేసి విశ్రాంతి తీసుకున్న తరువాత ఆహారం తీసుకోవచ్చు.

16) స్కూళ్లలో చిన్నపిల్లల చేత బలవంతంగా ఆసనాలు వేయించకూడదు. స్కూలుకు రాగానే పిల్లల చేత వెంటనే ఆసనాలు వేయించకూడదు. స్కూలుకువెళ్లే ముందు పిల్లలు ఆహారం తీసుకొనివుంటారు. కనుక స్కూలు తెరిచిన రెండు గంటల తరువాత పిల్లల చేత ఆసనాలు వేయించాలి.

17) 60 లేక 70 సంవత్సరాల వయస్సు గల పెద్దలు తేలిక ఆసనాలు వేయడం మంచిది.

18) వాహ్యాళికి వెళ్లి వచ్చిన వారు విశ్రాంతి తీసుకొని తరువాత ఆసనాలు వేయాలి. ఆసనాలు వేసిన తరువాత శవాసనం వేసి విశ్రాంతి తీసుకొని వాహ్యాళికి వెళ్లవచ్చు.

19) ఆసనాలు వేసే ముందు సూర్య నమస్కార ఆసనాలు వేయాలి. సూర్య నమస్కార ఆసనాలు వేసిన తరువాత కొద్దిసేపు విశ్రాంతి తీసుకొని మిగతా ఆసనాలు వేయవచ్చు.

20) ఆసనాలు వేసేటప్పుడు ఆయాసం వచ్చినా, శ్వాసవేగంగా కొట్టుకున్నా గుండె దడ పెరిగినా ఆసనాలు వేయడం ఆపి శవాసనం వేసి విశ్రాంతి తీసుకోవాలి.

21) ఆసనాలు వేసి ప్రాణాయామం చేసిన తరువాత శవాసనం తప్పక వేయాలి.

22) ఆసనాలు వేసిన తరువాత మూత్రం తప్పక విసర్జించాలి. ఆసనాలు వేస్తున్నప్పుడు అవసరమైతే మధ్యలో మలమూత్ర విసర్జన చేయాలి. బలవంతాన ఆపుకోకూడదు.

23) దాహంవేస్తే మంచినీళ్లు కొద్దిగా తాగవచ్చు.

24) మల బద్ధకం వున్నవాళ్లు రెండు మూడు గ్లాసుల గోరు వెచ్చటి నీరు త్రాగి శంఖ ప్రవేళన ఆసనాలు రెండు మూడు సార్లు వేయాలి. మలబద్ధకం తగ్గుతుంది.

25) ఆసనం వేసినప్పుడు పొట్టకు, ఛాతీకి వత్తిడి కలిగినప్పుడు శ్వాసను బయటికి వదలాలి. వత్తిడి తగ్గినప్పుడు శ్వాసనులోనికి పీల్చాలి. ఇది శ్వాస ప్రశ్వాసలకు సంబంధించిన సామాన్య విధానం.

26) యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం యొక్క అభ్యాసానికి ఈ క్రమం సరియైనది. అయితే సాధకులు తమ ఇష్టం మరియు సదుపాయం ప్రకారం ఈ క్రమంలో మార్పు చేసుకోవచ్చును.

పైన తెలిపిన యోగాభ్యాస నియనాలు, సూచనలతో బాటు ఎన్నో ఉపయోగకరమైన విషయాలు తెలుసుకొని ప్రతి వ్యక్తి తన జీవితంలో క్రమశిక్షణను అలవరుచుకోవాలి.

"వపకృశత్వం, వదనే ప్రసన్నతా, నాదస్ఫుటత్వం, నయనే సునిర్మలే, ఆరోగతా, బిందు జయం, అగ్ని దీపనం, నాడీ విశుద్ధి హఠ సిద్ధి లక్షణం "

యోగాభ్యాసం వల్ల వృద్ధత్వ నివారణ, ముఖంపైన ఆనందం, శబ్ద స్పష్టత, కంటి నిర్మలత్వం, ఆరోగ్యం, ఇంద్రియ నిగ్రహం, జఠరాగ్ని సమతుల్యం నాడీశుద్ధి మొదలగు లాభాలు పొందవచ్చును.

# యోగషట్కర్మలు లేక యోగశుద్ధి క్రియలు

శరీరానికి బాహ్య రూపం ఎంతవున్నదో, అంతర్ స్వరూపం అంతకంటె ఎక్కువగా వున్నది. అంతేగాక అంతర్ స్వరూపం సమస్యల వలయం. శరీర బాహ్య స్వరూపానికి శుద్ధి ఎంత అవసరమో, అంత కంటే అంతర్ స్వరూపానికి శుద్ధి ఎక్కువ అవసరం. అందువల్లనే యోగులు, మునులు శరీరం లోపలి అవయవాల శుద్ధి కోసం యోగ షట్కర్మలు లేక యోగశుద్ధి క్రియలు ప్రతిపాదించారు. వీటివల్ల శరీరంలోపలి మలిన వ్యర్థపదార్థాలు బయటికి వెళ్లిపోతాయి. ఈ క్రియల్ని పరగడుపున, ప్రాత:కాలం యోగసనాలు వేసే ముందు గాని లేక తరువాత గాని లేక విడిగా గాని చేయవచ్చు.

## యోగశుద్ధి క్రియలు

**ఇవి 6 రకాలుగా విభజించ బడ్డాయి.**

**1. జల, కీర, తైల, ఘృత, సూత్ర, స్వమూత్ర, గోమూత్ర నేతి క్రియలు.**

**2. జల, వమన, వస్త్ర, దండ, ధౌతిక్రియలు**

**3. వస్తే (ఎనిమా) క్రియ మరియు శంఖ ప్రక్షాళనం**

**4. అగ్నిసార, ఉడ్డియాన మరియు నౌలి క్రియలు**

**5. కపాలభాతి, భక్రిక క్రియలు**

**6. త్రాటక క్రియలు**

( మిగతా వచ్చే సంచికలో )

# సూక్ష్మంలో మోక్షం

**సకల గాయిత్రీ మంత్రావళిని పఠించిన ఉద్యోగ, విద్యా, ఆరోగ్య, వైవాహిక రీత్యా అనేక సత్ఫలితములు పొందవచ్చును**



**"కలౌస్మరణాన్ ముక్తిహి"**

**అనగా కలియుగంలో దేవుడి నామాన్ని స్మరించినంతమాత్రమునే దానియొక్క ఫలితమును పొందవచ్చునని పై వాక్యము యొక్క అర్థము.**

## శ్రీ హయగ్రీవ

ఓం వాగీశ్వరాయ విద్మహే
హయగ్రీవాయ ధీమహి
తన్నో హంసః ప్రచోదయాత్

**ఈ శ్లోకాన్ని నిరంతరం అభ్యాసము చేయుటవలన పుణ్యం పుట్టి, పాపక్షయం జరిగి, దుఃఖ నివృత్తి కలిగి, సుఖ ప్రాప్తి అధికముగా కలుగుట ఆరంభించును. ఈ సుఖప్రాప్తి కొరకే ముఖ్యముగా దేవతామంత్రానుష్టానము నియమించబడినది.**

**ఈ శ్లోకం యొక్క ఫలితం :** విద్య, జ్ఞానము పొందడానికి ఈ శ్లోకమును పఠించవలెను



## శుక్రవారం రోజున తామర పూలతో మాలను అమ్మవారికి?

వర్షాకాలంలో వచ్చే ఈ నెలలో ప్రతి రోజూ ఆధ్యాత్మికంగా విశేషమైన ప్రాముఖ్యతని కలిగి ఉంది. ఈ నెలలో వచ్చే పండుగల కోసం ముత్తైదువులు అంతా సిద్ధం చేస్తారు. శ్రావణ సోమవారాలు, మంగళవారాలు, శుక్రవారాలు, శనివారాలకు ప్రత్యేకత వుంది.

ఈ నేపథ్యంలో శ్రావణమాసం శుక్రవారం పూట ఈ నెల 25 పుట్టింది. ఈ సంవత్సరం శ్రావణమాసం జూలై 25వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఆగష్టు 23వ తేదీతో శ్రావణ మాసం పూర్తయిపోతుంది. శ్రావణ శుక్రవారం రోజున లక్ష్మీదేవికి పూజ చేయాలి. పాలు, పాయసం రవ్వతో చేసిన వంటకాలను నైవేద్యంగా సమర్పించవచ్చు.

తెలుపు రంగు పువ్వులను సమర్పించవచ్చు. ముత్తైదువులకు తాంబూలం ఇవ్వొచ్చు. సాయంత్రం పూట ఇంటిల్లపాది దీపాలు వెలిగించాలి. తులసీ కోట ముందు దీపం వెలిగించాలి.
ప్రత్యేకించి శ్రావణ శుక్రవారం లక్ష్మీదేవిని పూజించే సమయంలో శ్రీసూక్తం పఠిస్తే అమ్మవారు చాలా త్వరగా అనుగ్రహిస్తారంట. అలాగే ఈ రోజు శ్రీ ఆదిశంకరాచార్యులు రచించిన కనకధారా స్తోత్రం పఠిస్తే పది తరాల వరకు దారిద్ర్య బాధలు ఉండవని శాస్త్రవచనం.

శ్రావణ శుక్రవారం లక్ష్మీదేవి ఆలయానికి వెళ్లి అమ్మవారికి తామర పూలతో చేసిన మాలను సమర్పిస్తే ఖర్చులు తగ్గి ఆదాయం రెట్టింపవుతుంది. అలాగే ఈ రోజు ముత్తైదులకు తాంబూల దానం చేయడం వల్ల ఐశ్వర్యం కోరుకునే వారికి ఐశ్వర్యం, సంతానం కోరుకునే వారికి సంతానం కలుగుతాయని అంటారు.

# మధుర కీర్తనలు

## శ్రీ రామదాసు కీర్తనలు

**ధన్యాసి - చాపు రాగం      ఆది తాళం**

**పల్లవి :**

అబ్బబ్బా రామనామం అత్యద్భుతము
గొబ్బున నే భాగ్యశాలికబ్బునో రామనామమది అ..॥ అబ్బబ్బా ॥

**చరణము(లు) :**

సారములేని సంసారసాగరమీదే రామనామం
పారదోలు మున్నూటరువది భవరోగములన్నీ అ..॥ అబ్బబ్బా ॥

చ2: చ2: చేరి పంచేంద్రియములన్ని చేరనియ్యదు
రామనామం
ఘోరమైన యమదూతలకొట్టెడిది రామనామం అ..॥ అబ్బబ్బా ॥

చ3: దినదినము జిహ్వాకింపై దీయగనుండు రామనామం
ధనకనక వస్తువులు దయచేయు రామనామం అ..॥ అబ్బబ్బా ॥

చ4: ముక్కంటిసతికి శాశ్వతకీర్తినిచ్చే రామనామం
ఎక్కువై వాల్మీకిబుషికి యెప్పుడనుష్ఠానామం అ..॥ అబ్బబ్బా ॥

చ5: కామక్రోధలోభ మోహగర్వంబణచు రామనామం
స్వామి భద్రగిరీశుని సద్గతి శ్రీరామనామం అ..॥ అబ్బబ్బా ॥

చ6: నీమముతో బిలిచినను నిత్యమోక్ష పదవినామం
రామదాసునేలిన శ్రీరామచంద్రునినామం అ..॥ అబ్బబ్బా ॥

**సావేరి రాగం   త్రిపుట తాళం**



**పల్లవి:** అమ్మ నను బ్రోవవే రఘురాముని
కొమ్మ నను గావవే మా ॥ అమ్మ ॥

**చరణము(లు) :**

చ1: అమ్మ నను బ్రోవవే సమ్మది తోడ మా
యమ్మ వనుచు నిన్ను నెమ్మది గొలిచెద ॥ అమ్మ ॥

చ 2: కన్నతల్లి నీవు కనుగొని నా పాటు
విన్నప మొనరించి వేగమే విభునితో ॥ అమ్మ ॥

చ 3: యుల్లములోన మీయుభయుల నెరనమ్మి
యెల్లవేళల వేడి వేసారితి నిపుడు ॥ అమ్మ ॥

చ 4: చలముమాని భద్రశైల రామదాసు
నలసటబెట్టక యాదరణ జేసి ॥ అమ్మ ॥

## దాశరథీ శతకము

**శ్రీ రఘువంశ తోయధికి శీతమయూఖుడవైన నీ పవి
త్రోరుపదాబ్జముల్ వికసితోత్పల చంపక వృత్తమాధురీ
పూరితవాక్ప్రసూనముల బూజలొనర్చెద జిత్తగింపుమీ
తారకనామ భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ**

**తా ॥** ఓ రఘువంశ సుధాంబుధి చంద్రా! శ్రీ రామా! సంసార బంధములనుండి తొలగించి జనులను తరింపజేయు నామము కలిగిన దాశరథీ! నీ పద పద్మములను ఉత్పల చంపకమాలిక లనెడి పద్యపు పూవుల పూజ జేయనిమ్ము.

తిరుపతిలోని శ్రీవారి దర్శనం అనంతరం దగ్గరలోగల ఆలయాల సందర్శన కొరకు ప్యాకేజీ టూర్ కలదు. సంప్రదించండి: కేంద్రీయ విచారణ కార్యాలయం, ఫోన్ : 0877-2264503

అవినీతి, అక్రమాల గురించి ఈ టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేయండి. ఫోన్ : 18004254141

### భక్తులకు అవసరమ్యే టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కార్య నిర్వహణాధికారి | - | 0877-2264160 |
| కార్యనిర్వహణాధికారి క్యాంప్ కార్యాలయం | - | 0877-2263456 |
| చీఫ్ సెక్యూరిటీ అధికారి | - | 0877-2264702 |
| నిఘా, భద్రతాధికారి | - | 0877-2263250 |
| ప్రజా సంబంధాల అధికారి | - | 0877-2264561 |
| అశ్విని ఆసుపత్రి | - | 0877-2263601 |
| రైల్వే స్టేషన్ | - | 0877-2225810 |
| రైల్వే రిజర్వేషన్ సిస్టమ్ | - | 0877-2225850 |
| విమానాశ్రయం | - | 0877-2283992 |

తిరుపతిలో ఇంటర్నెట్ ద్వారా కాటేజ్‌లను ***www.ttdsevaonline.com*** బుకింగ్ చేసుకోవచ్చు, ఆర్జిత సేవల వివరాలను వెబ్‌సైట్‌ద్వారా పరిశీలించవచ్చు.

శ్రీవారి ఆర్జిత సేవలు, కాటేజీ రిజర్వేషన్, వివిధ పథకాల విరాళాలు ఇవ్వడానికి కాల్ సెంటర్ ఫోన్ నెంబర్ 0877-2233333, 2277777 లను సంప్రదించండి.

# మీకు తెలుసా...?

**మీరు చూస్తున్న ఈ దేవాలయం
ఏ ప్రాంతానికి చెందినది?**



**గత సంచికలోని జవాబు :**
తుంగ్‌నాథ్ ఆలయం, రుద్రప్రయాగ్, ఉత్తరాఖండ్ రాష్ట్రం.

**జవాబు పంపినవారు :**

**మల్లికార్జున్ చిలుపూరి, బోడుప్పల్.**

సరియైన సమాధానాలు పంపించిన వారిలో ఒకరిని లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసి బహుమతిగా ఒక సంవత్సరం పాటు వారికి ఉచితంగా పత్రిక అందజేయబడుతుంది.

**సమాధానాలు పంపవలసిన చిరునామా**

**ఈవారం-శ్రీవారం**

పోస్ట్ బ్యాగ్ నం-9,

జూబ్లీహిల్స్, హైదరాబాద్ – 500 096.

Edited, Printed and published and owned by **M. Srinivasa Rao,** Printed at Shree Gayatri Multi Colour Printers 16-11-511/E/23. Shalivahan Nagar, Dilsukhnagar Hyderabad 500036. Ranga Reddy Dist. Published at **Sri Aaradhya Publications,** Plot No: 158&159, Flat No.103, Sri Ram Nagar, Secratarit Colony, Pupalguda, Manikonda, Hyderabad-500 089, Ranga Reddy Dist.

## సామెతలు

**సామెత :** ఆ ఊరికి ఈ ఊరు ఎంత దూరమో, ఈ ఊరికి ఆ ఊరు అంతే దూరం

**వివరణ :** మన ప్రవర్తనను బెట్టే, ఎదుటి వారి ప్రవర్తన ఉంటుంది

**సామెత :** చేసిన పాపాలకు, పెట్టిన దీపాలకు సరి

**వివరణ :** చెడును పోగొట్టుకోవడానికి చేసే మంచి పనులు ఎక్కువ ఫలితాన్ని ఇవ్వవు

## మంచిమాట

పిరికితనం మనిషిని నిర్వీర్యుడ్ని చేస్తుంది, ఆత్మవిశ్వాసం మనిషిని విజయపథం వైపు నడిపిస్తుంది. కాబట్టి కష్టం వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవడం నేర్చుకోవాలి.




## హెచ్చరిక

శ్రీవారం మాసపత్రికలోని విషయములు మా అనుమతి లేకుండా కాపీ చేయడం కానీ, ఇతర భాషలలోనికి తర్జుమా చేయుటగాని శిక్షార్హము కాగలదని ఇందుమూలంగా తెలియజేయుచున్నాము.

www.srivaaram.net వెబ్‌సైట్‌లో శ్రీ వారంను దర్శించి మీ అమూల్యమైన సూచనలను, సలహాలను తెలియజేయగలరు.



## ఋణ విముక్తికి మార్గము

ప్రతి శనివారము శ్రీ వెంకటేశ్వర స్వామిని పూజించండి. పూజించే ముందుగా శ్రీ శనీశ్వరునికి తైలాభిషేకం చేయించి, శివుని అర్చించి, శ్రీ వెంకటేశ్వర స్వామిని పూజించండి. "ఆదిత్యహృదయం, శ్రీ విష్ణుసహస్రనామ పారాయణ చేయండి. కుజగ్రహశాంతి చేయండి. జాతి పగడము ఎడమచేయి ఉంగరం వేలికి ధరించండి. ఋణబాధలు తగ్గుముఖం పడతాయి. ప్రతి మంగళవారం అంగారకస్తోత్ర పారాయణం చేయండి మేలు జరుగుతుంది.

# FORTUNE DELITE

**NEXT GACHIBOWLI**
**VIJAYAWADA HIGHWAY**

FD
**PREMIUM**
**VILLA PLOTS**

## Independent villa 42 lakhs onwards

### PROJECT HIGHLIGHTS

- DTCP Premium villa plots
- Electricity, Drainage, Plantation
- Near Regional Ring Road Upcoming Industrial corridor project



### LOCATION HIGHLIGHTS

- Very near to Vijayawada National Highway
- Near by Medical College 2 ways to approaching Venture from Highway Rachakonda Filmcity upcoming project
- 6 line road from LB nagar to Choutuppal
- 90% Bank Loan



**LP NO 17/2024**

DTCP APPROVED LAYOUT

**ORR EXIT 11 @ CHOUTUPPAL**

TS RERA
TELANGANA STATE REAL ESTATE REGULATORY AUTHORITY

P01800009543

AARADHYA
INFRA HOUSING PROJECTS

**AARADHYA INFRA HOUSING PROJECTS**
Hyderabad-33 www.aaradhya9999.com

**Contact : 8143186999, 8143281999**

APTEL/2008/24108

AARADHYA PUBLICATIONS

# BOOK POST
TO

# SUNRISE FARM VALLEY

SUNRISE Farm Valley
*Returns Naturally*

## PROJECT HIGHLIGHTS

- 60% BANK LOAN FACILITY
- LAYOUT TYPE: DTCP HILLTOP PREMIUM PLOTS
- LAND EXTENT: 23 ACRES (GATED COMMUNITY)
- PLOTS SIZES: 200, 250, 1000 SQ. YARDS
- CLEAR TITLE & SPOTIFY REGISTRATION
- 100% VASTU AND OXYGEN ZONE WITH GREEN ENVIRONMENT
- 40KM FROM LB NAGAR
- 30 MINUTES DRIVE FROM TCS ADIBATLA
- PRIME AND EXTRAORDINARY LOCATION
- GLASS HOUSE ON DEMAND
- NICE VIEW & LOCATION TO SPEND THE WEEKEND
- CC TV LIVE ON DEMAND SERVICES




We can see **Ooty** and **Aaraku** at

## Hyderabad

at our **Sun Rise Farm valley** Hill Top Site

AARADHYA
INFRA HOUSING PROJECTS

**AARADHYA INFRA HOUSING PROJECTS**

aaradhya12349@gmail.com
www.aaradhya9999.com
**8143186999, 8143281999**

FROM

OFFICE ADDRESS:-
**SRI AARADHYA PUBLICATIONS**
#362, ROAD NO.80, JUBILEE HILLS,
HYDERABAD-33 PH:7989365679

AARADHYA PUBLICATIONS